
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

16-2-79
75 పైసలు



వసంత కాలపు మీ విశ్రాంతి కేవలం కొద్ది గంటల దూరంలోనే ఉంది.

భారత దేశంలోని ప్రతీ ప్రాంతం కూడా వేయి వసంతాల శోభతో మీకు ఆనందం కలుగజేస్తుంది కొద్ది గంటలలోనే అక్కడకు చేరుకోవచ్చు—విమానం ద్వారా



ఉత్తరం

కాశ్మీర్ పూలతో కప్పబడిన భూతల స్వర్గం చేపలు పట్టడం, సుదూర ప్రాంతాలకు నడక, పడవలపై షికార్లు, పర్వతారోహణ ఎన్నెన్నో అహ్లాదాలు, విమానాశ్రయం—శ్రీనగర్

మధుర శ్రీకృష్ణ భగవానుని పుట్టిల్లు ఇక్కడ హోలి వేడుకలలో మైమరిచి ఆనందించండి సమీప విమానాశ్రయం—ఢిల్లీ

అమృత్‌సర్ పంటలు చేతికందినప్పుడు, వైశాఖి పండుగకి ఉద్రేకపూరితమైన 'భాంగ్డా' నృత్యం ఇక్కడి విమానాశ్రయం నుంచి భారత దేశంలో ఎక్కడికైనా వెళ్ళవచ్చు

దక్షిణం

కొడైకెనాల్ కొండలలో, తివాచీగా పరిచిన అడవి పూలతో మకరంద సువాసనలతో నిండిన విశ్రాంతి కేంద్రం సమీప విమానాశ్రయం—మధురై

తిరుచురాపల్లి 800 మీటర్ల ఎత్తున, రాతి దేవాలయానికి సుప్రసిద్ధం కావేరీ తీరంలోని శ్రీరంగం దేవాలయం ప్రక్కనే ఉంది విమానాశ్రయం

బృందావన్ గార్డెన్స్ వెదజల్లే ఫౌంటెన్‌లూ, రంగు రంగుల దీపాలతో రాత్రి పగలుగా కనిపించే సుందర వనం సమీప విమానాశ్రయం—బెంగుళూరు

తూర్పు

డార్జిలింగ్ మంచుతో కప్పబడిన కాంచన జంగ శిఖరాన్ని చూస్తూ మైమరచిపోవచ్చు ప్రపంచంలో అత్యున్నతంలోని రేస్‌కోర్స్ ఇక్కడే ఉంది సమీప విమానాశ్రయం—బాగ్‌డోగ్రా

పాట్నా మగధ సామ్రాజ్యపు ప్రాచీన రాజధాని ఈనాడు త్వరితగతిని అభివృద్ధి చెందుతున్న ఆధునిక నగరం ఇక్కడి నుంచి విమానంలో భారతదేశంలోని అన్ని ప్రాంతాలకు వెళ్ళవచ్చు

కాజీరంగ • ఇక్కడ వన్యమృగ సంరక్షణ కేంద్రంలో, ఏనుగుపై కూర్చొని ఖడ్గమృగాల ఫోటోలు తీసుకోవచ్చు

మానస్ మానవుడు అదుపులో పెట్టని సువిశాలమైన అడవులు ఇక్కడి వన్యమృగ సంరక్షణ కేంద్రంలో అనేక అడవి జంతువులు కనబడతాయి సమీప విమానాశ్రయం—గౌహతి

పశ్చిమం

కాన్‌హా పెద్దపులి, లేళ్ళు, సాంబార్, అడవి దున్నలకు జాతీయ పార్క్ సమీప విమానాశ్రయం—రాయ్‌పూర్

కార్నాలా విహంగ సంరక్షణ కేంద్రం పక్షులను చూసి ఆనందించే వారికి చక్కటి అవకాశం సమీప విమానాశ్రయం—బొంబాయి

ద్వారక కృష్ణ భగవానుని చరణ ధూళితో పవిత్రమైన ప్రాచీన నగరం ఈనాడు ఒక ముఖ్యమైన పుణ్యక్షేత్రం సమీప విమానాశ్రయం—జామ్‌నగర్


ఎక్కడనుంచి అయినా కొద్దిసేపు విమాన ప్రయాణమే

ఇండియన్ ఎయిర్‌లైన్స్, అతి వేగంగా వెళ్ళే, అధునాతన విమానాలతో, దేశమంతటా వున్న సర్వీసులతో మిమ్మల్ని ప్రతి చోటుకు తీసుకువెడుతుంది

మీ ట్రావెల్ ఏజెంట్ అన్ని ఏర్పాట్లతో మీకు సహాయపడతారు

పలు ప్రదేశాలకు
IA ద్వారా
ప్రయాణం చేయండి

ఇండియన్ ఎయిర్‌లైన్స్


అసంఖ్యాక మహిళల కోరిక మేరకు మరొక
మహిళా గ్రూప్ నెం.2
7 నెలల పొదుపు! 70 నెలల గెలుపు!!
మొత్తం బహుమతులు:
8 లక్షల, 6 వేలు.
మొదటి బహుమతి:
రూ. 1,50,000.
మొత్తం 34,659 బహుమతులు!
ఎన్ని బహుమతులు పొందినా.. పొదుపు మొత్తం గ్యారంటీగా తిరిగి వస్తుంది. బ్యాంకుచే భద్రత కూడా! మీ పొదుపు మీద ఉచితంగా రూ. 40% అదనపు బోనస్ కూడా!
త్వరపడండి!!
GSS
గోదావరి
సేవింగ్ సిండికేట్
H.O. రాజమండ్రి
ప్రధాన శాఖలు:
• సుల్తాన్ బజార్, హైదరాబాద్
• ఎల్లమ్మగుట్ట, నిజామాబాద్
• గాంధీనగర్, విజయవాడ
• నెహ్రూరోడ్, కర్నూలు. • మహాత్మాగాంధీరోడ్, విజయనగరం. • మెయిన్‌రోడ్, గుంటూరు3. • మెయిన్‌రోడ్, గుడివాడ • దుర్గామహల్ ఎదుట, మచిలీపట్నం • పవర్‌పేట, ఏలూరు • టిబిరోడ్, ఆళ్ళగడ్డ. • స్టేషన్‌రోడ్, కొత్తగూడెం • కస్బాబజార్, ఖమ్మం. • కొత్తపట్నంరోడ్, ఒంగోలు. • నంద్యాల
DIMPLE DESIGNERS

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం: 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938—1972]
శుక్రవారం: 16-2-'79
కాళయుక్తినామ సం. మాఘ బ. చవితి
సంపుటము 72 : సంచిక 23
సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ


*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక


Nestle
NESCAFE
instant coffee
నవరక్తిని, నవశక్తిని కలిగించే
నెస్‌కాఫే®
ప్రపంచంలోకల్లా
అత్యధికంగా
అమ్ముడుపోయే
ఇన్‌స్టెంట్ కాఫీ
నూటికి నూరుపాళ్లు స్వచ్ఛమైన కాఫీతో
తయారయ్యే ఒకే ఒక ఇన్‌స్టెంట్ కాఫీ

లోకం పోకడ ✻ డోమెన





క్రికెట్

26—1—79 వ తేదీతో వెలువడిన "మిరపకాయ బజ్జీ"లో ముఖచిత్రం "లత" రియల్లీ సూపర్బ్ "బొమ్మల మహాభారతం" కవరు పేజీలో వేసినందువల్ల, మరింత ఆకర్షణగా ఉంది 37 వ పేజీలోని 'క్రికెట్ కింగ్'' [ఇండియా కెప్టెన్] "సునీల్‌గవాస్కర్" గురించి వివరాలు బాగావే ఉన్నాయికానీ, ప్రపంచ క్రికెట్ చరిత్రలో ఎక్కువ సెంచరీలు చేసిన వాళ్లలో "గవాస్కర్" ఐదవ వాడు కాదు. ఎనిమిదవవాడు. [1] డాన్ బ్రాడ్‌మన్, 29 సెంచరీలు, [2] గారీసోబర్సు, 26 సెంచరీలు [3] వాలీహేమండ్ 22 సెంచరీలు [4] కాలిన్ కౌడ్రె 22 సెంచరీలు [5] హార్వే,21 సెంచరీలు [6] బారింగ్‌టన్, 20 సెంచరీలు [7] హట్టన్ 19 సెంచరీలు [8] గవాస్కర్ 18సెంచరీలు సాధించారు. అంతేగాక న్యూజిలాండ్, పాకిస్తాన్, భారత దేశాలలోకెల్లా ఇంతవరకూ, ఏ బాట్స్‌మెన్ కూడా 4000 పరుగులు గమ్యం దాటలేదు. ప్రస్తుతం "గవాస్కర్" ఆ 'రికర్డు' సృష్టించి భారత్‌కి ఖ్యాతి తెచ్చాడు.

పెన్మెత్స సూరిబాబు. [హైదరాబాదు]

కార్టూన్లు

26—1—79 సచిత్ర వారపత్రిక ముఖచిత్రం బాగుంది ముఖ్యంగా 6 మరియు 16 పేజీలలోని కార్టూనులు మరీ హాస్యాన్ని ఎక్కువగా అందించాయి. మహిషాసుర మర్దనిలాగ దొంగనుకదను త్రొక్కుతున్న ఆ గృహిణి పోలీసుస్టేషనుకు ఫోన్ ఎందువలన చేసినట్లు?

అన్నంరాజు పూర్ణచంద్రరావు [విశాఖ]

సీరియల్

అతి చిలిపి చేష్టలతో ముఖచిత్రంగా వెలువడిన 26—1—79 నాటి ఆంధ్రసచిత్రవారపత్రికలోని యర్రగుంట్ల వరలక్ష్మీదేవిగారికి "జీవిత మాధుర్యం" సీరియల్ ప్రారంభంలోనే అమితంగా ఆకట్టుకున్నది. సైన్సులో వరదాలు శీర్షిక ద్వారా ఎన్నో విజ్ఞాన విషయాలను తెలుసుకుంటున్నాం.

వి. సి పుల్లారెడ్డి [గుత్తి]

* * *

మీ కథలు బాగున్నాయి. "జీవిత మాధుర్యం" సీరియల్ మొదలు పెట్టడంలోనే చాలా బాగుంది

శ్రీనివాసరావు [ఏలూరు] ●

పువ్వు-పరిణయం !

మంచూరియాలో ఏ యువకుడైనా ఒక యువతి తలలో ఒక పువ్వు పెడితే తానామెను వివాహం చేసుకోవాలని కోరుకుంటున్నట్టు లెక్కట. ఆ పువ్వును యువతి అంగీకరిస్తే, ఆమె కూడా అంగీకరిస్తున్నట్టట. అనక వారిద్దరూ పెళ్లాడెయ్యొచ్చుట. తలలో పువ్వులో ఎంతర్థం !

బరువు పెరిగితే ఉద్యోగానికి ముప్పు !

121 పౌనుల బరువుకన్నా ఎక్కువ బరువున్న "ఎయిర్ హోస్టెస్"లను గల్ఫ్ ఎయిర్ సంస్థ ఉద్యోగం నుంచి తొలగించిందట. అమ్మాయిగా మీరెంత బరువుకు మించి వుంటే మాకేమీ అభ్యంతరం లేదు గానీ, మా వుద్యోగ నిబంధనలకే అభ్యంతరం సుమా అన్నారట ఆ సంస్థ అధికారులు.

వింత కాలెండరు వెల 90 డాలర్లు !

లారీ విక్కరింగ్ అనే ఆస్ట్రేలియా దేశ విఖ్యాత కార్టూనిస్టు 1979వ సంవత్సరపు క్యాలండరు ఒకటి డిజైన్ చేశారట. అందులో ఆ దేశానికి చెందిన ప్రముఖుల ఫోటోలు ప్రపంచంలోని ప్రముఖులలో కొందరి ఫోటోలు [స్త్రీపురుషులవి] దిగంబరంగానే చిత్రించారట. అచ్చయిన యీ క్యాలండరు వెల తొమ్మిది డాలర్లయితే అది తొంభయి డాలర్ల కమ్ముడు పోయిందట ఒక్కో క్యాలండరూ. హబ్బ!! ఆనకేమయ్యింది !

విదేశాలు వెళ్తే ఏడాదికోసారి తిరిగివచ్చి విద్యాబోధన

పాకిస్తాన్‌లోని డాక్టర్లు, విజ్ఞానులు తామువిదేశాలకు వెళితే అక్కడ తాము నేర్చుకున్న విద్య ఏడాదికోసారి పాకిస్తాన్‌కు తిరిగి వచ్చి, అక్కడి వారికి బోధించాలట. ఒప్పందం చేసిన వారినే విదేశాలకు పై చదువులకూ దేశం పంపుతోందట.

స్మశానం నుంచి కాలేజీకి వచ్చిన శవం !

బొంబాయిలోని మెడికల్ కాలేజీలో ఓ ప్రొఫెసరు గారు శవపరీక్ష విషయాలను గూర్చి కూలంకషంగా విద్యార్థులకు తెలియజెప్పి, ప్రాక్టికల్స్ చూపడానికి ఓ శవాన్ని తెప్పించారట. శవం వచ్చాక, ఓ విద్యార్థిని చూసి "అబ్బాయ్. నువ్వా శవం ముసుగు తీసి ఆరంభించు" అన్నారట. దాంతో విధేయుడైన ఆ విద్యార్థి శవం ముసుగు తీసి "య్యావో" అని ఎగిరి గంతేశాడట. ఆ శవం అతని మావయ్యగారిదట. ఆ క్రితం రోజే చని పోతే ఖననం చేశారటాయన్ని. ఆ శవాన్ని ఎవరో దొంగతనంగా త్రవ్వి తీసి కాలేజీకి అమ్మారట.

— నో కామెంట్స్



సూర్యకాంతితో వంట !

అమెరికాలో ఇండియానాకు చెందిన ఒక గ్రామ వాసులు తమ యిళ్లలోని స్టౌలు, దీపాలు అన్నీ సూర్యకాంతి శక్తిద్వారానే పని చేయించుకుంటున్నారట. అనగా, సూర్యకాంతి ద్వారా స్టౌలు వెలిగి వంటలు అవడం అదే కాంతి ద్వారా దీపాలు వెలిగి చూకోవడం చేసుకుంటున్నారట.

డాక్టర్ల ప్రకటనలు

సామాన్యంగా డాక్టర్లు తమను గురించి తామే పత్రికలలో ప్రచురించుకోరాదని అమెరికాలో ఒక పట్టువున్నదట. కానీ యిటీవల ఒక న్యాయాధిపతి డాక్టర్లు తమ ప్రత్యేకతనుగూర్చి పత్రికా ప్రకటన చేసుకోడంలో తప్పేమీ లేదు. దానివల్ల రోగులు సరియైన డాక్టరు విలాసాలను తెలుసుకునే అవకాశం కూడా వున్నది. అని తీర్పిచ్చారట.

బ్యాంకుకే లాభించిన మోసం !

లాస్ ఏంజలిస్ నగరంలోని ఒక బ్యాంకును, ఓ మేధావి మోసగించి, పది మిలియను డాలర్లు గుంజకుని వుడాయించాడట. ఆ డబ్బులో ఎనిమిది మిలియను డాలర్లకు వజ్రాలు కొన్నాడట. అనక అతనిని పోలీసు పట్టుకుని, ఆ వజ్రాలూ, మిగిలిన డబ్బూ గుంజాయించుకుని బ్యాంకుకు వప్పగిస్తే యిపుడా బ్యాంకు వజ్రాలను అమ్మి డబ్బు చేసుకోనారంభించిందట. దీనివల్ల ఆ బ్యాంకుకు ఐదు మిలియను డాలర్ల లాభమట.

ప్రాణం తీసిన ప్రేమాయణం


మధుర త్యాగరాజర్ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుకుంటున్న 21 ఏళ్ళ రంగరాజన్ పొంగల్ [సంక్రాంతి] పండుగకు తన సొంతవూరు కట్టియం పట్టి గ్రామానికి వెళ్ళాడట. అవూళ్లో దేవి అనే అమ్మాయికి యితనికి రహస్య ప్రేమాయణం వుందట. పొంగల్ రాత్రి వారిద్దరూ వినాయకుని గుడిలో ప్రేమకలాపాలలో వుండగా దేవి అన్నగారు చటాలున వచ్చి కత్తితో రంగరాజన్ను పొడిచి చంపేశాడట.

పెకింగ్ యువతకు లైంగిక స్వేచ్ఛ !


లైంగిక విషయాలలో కొన్ని మార్పులు కావాలి కావాలోచ్చి అని పీకింగ్‌లోని యువతీ యువకులు విజృంభించి పోస్టర్లు అంటించారట పూరంతా. తమకు లైంగిక స్వేచ్ఛ కావాలని, ఎవరితోనైనా యిష్టమున్న వారితో హాయిగా లైంగిక స్వేచ్ఛను లైంగిక వాంఛను తీర్చుకునే సౌతంత్ర్యం వుండాలని వారు పేర్కొన్నారట. వివాహము పేరి పెద్దలు కనిపెట్టిన బూటకమనీ, భార్యాభర్తల కలయికకు పెద్ద పవిత్ర తంటుకట్టడం అనవ రమనీ సెక్సు విషయంలో 'గివ్ అండ్ టేక్' [ఇవ్వు—పుచ్చుకో] పద్ధతుండాలని వారు ఆందోళన వెళ్లబుచ్చారట.

దంత వైద్యుల సంఘం వినతి !

ఇండియాలో వున్న పళ్ల డాక్టర్లు [పళ్ళు కట్టు డాక్టర్లని భావం] ఆ విషయానికి సంబంధించిన పుస్తకాలు అమెరికన్ లైబ్రరీలలో తీసుకుని, తిరిగి యివ్వని కారణంగా అసలు యీ పుస్తకాలు యింటికి యివ్వరాదని అమెరికా ప్రభుత్వం ఆదేశించిందట. ఆ రకమైన ఆదేశం వద్దనీ పుస్తకాలు తిరిగి యివ్వని డాక్టర్ల మీద చర్య తీసుకోడమూ, మంచి డాక్టర్లకు పుస్తకాలు యివ్వడం న్యాయమనీ హిందూ దేశ పళ్ల డాక్టర్ల సంఘం అన్నదట.



డైరీ



భాగవతుల సుబ్రహ్మణ్యం

నేను ఆ వరండాలో, ఆ వాలుకుర్చీలో, ఆలోచనా ధోరణిలో పడి కొట్టుమిట్టాడుతోంటే ఎప్పుడొచ్చాడో ఆనందరావు అక్కడే ఉన్న మరో కుర్చీలో కూర్చొని నావైపే చూడసాగాడు. నేను ఎంత అబ్‌సెంట్ మైండెడ్‌గా ఉన్నానంటే ఎదురుగా కూర్చున్న మరో వ్యక్తిని కూడా గమనించనంతగా అనవచ్చు. దాన్ని ఏకాగ్రత అంటారో, అలౌకికస్థితి అంటారో నాకు తెలియదు గాని, అటువంటి స్థితిలో అచేతనంగా, నిర్నిమేషంగా ఆలోచిస్తున్నాను. వచ్చినవాడు నా ఆలోచనలకి అంతరాయం కల్గించకూడదనుకున్నాడో యేమో, నిశ్శబ్దంగా కూర్చున్నాడు— ఎప్పటికైనా ఈ లోకంలోకి ఊడిపడతానేమోనని. ఇదంతా నా ధ్యాస ఆ నవాలిచించడంలేదు. ఈ విధంగా భావిస్తున్నది ఆనందరావు.

...కాని నిజానికి ఆనందరావు రావడమూ, కూర్చోవడమూ, తదేకంగా నావైపు చూడడమూ అన్నీ నాకు తెలుసు. తెలిసి కూడా తెలియనట్టు, ఏదో దీర్ఘాలోచనలో పడిపోయినట్లు నటించసాగాను. అంతకుముందు ఏదో యథాలాపంగా ఆలోచిస్తున్న మాట వాస్తవమే. కాని ఆనందరావు వచ్చాక మాత్రం నా ఆలోచనల్లో నటన ప్రారంభించాను. దీన్నిబట్టి మీకీపాటికి అర్థమయ్యే ఉంటుంది- ఆనందరావుతో నాకు సంభాషించడం ఇష్టంలేదని.

నాకున్న బహు కొద్దిమంది స్నేహితుల్లో ఆనంద్ అగ్రగణ్యుడే నిన్నటివరకూ. అయితే నిన్న ఆ నగ్నసత్యం తెలిశాక ఆనంద్ మీద నాకో దురభిప్రాయం ఏర్పడిపోయింది. అది నిజమా? కాదా? అనే విచక్షణ కూడా లేకుండా ఆనంద్ మీద ఏహ్యభావం కలిగిపోయింది. కాని అందులో ఆలోచించడానికేం లేదు. ఎవరెన్ని దాచాలనుకున్నా ఆత్మీయుల దగ్గరా, స్నేహితుల దగ్గరా దాచలేరు. దాచాలనుకొన్నా దాగదు. ఆనంద్ సంగతి నిన్నటితో అర్థం అయిపోయింది. ఆ విషయాలన్నీ నాకు తెలీవనుకున్నాడో యేమో! నంగనాచిలా వచ్చి కూర్చున్నాడు. నేను ఏ వ్యక్తినైనా ఎంతగా మనసిచ్చి మాట్లాడతానో, మనసు విరిగిపోతే అంతగానే ఆ వ్యక్తిని ద్వేషిస్తాను. ఆనంద్‌ను గురించిన ఆ విషయాలు అతడు నాకేనాడూ చెప్పి ఉండలేదు.

అయితే నిన్న కాకతాళీయంగా ఆనంద్ నా దగ్గర దాచాలనుకున్న రహస్యాలన్నీ బయటపడిపోయాయి. అతడి నిజస్వరూపం తెల్సిపోయింది నాకు మనసు విరిగిపోయింది. అంతే! నేను ఆనంద్‌తో మాట్లాడదల్చుకోలేదు. అతడితో స్నేహానికి స్వస్తిచెప్పేద్దామని తీర్మానించుకున్నాను.

ఎప్పటికీ నేను ఆలోచనా స్రవంతిలోంచి బయటకు రాకపోవడం వలన విసుగెత్తిన ఆనందరావు రెండు మూడుసార్లు "భాస్కర్ భాస్కర్!" అని పిల్చాడు. నేను విన్నాను. విని కూడా విననట్టు ఊరుకొన్నాను.

వాడు వచ్చి పావుగంట అయివుంటుంది మరి బోర్ భరించలేక నా కుర్చీ దగ్గరగా వచ్చాడు. ఒక్క ఉదుటున చెయ్యి

పట్టుకొని కుర్చీలోంచి లేపి నిలబెట్టాడు. అంతకు ముందే స్నేహితుడిగా ఆనంద్ అతి చనువుగా మెలగడం వలన ఆ చర్యకు నేను కోపం వహించలేక పోయాను. ఆనంద్ ముఖంలోకి తీక్షణంగా చూసి చరచరా లోపలికి వెళ్ళిపోయాను. తెల మొహం వేసి ఆనంద్ నిలబడి పోయాడు ఈ రోజు నా ప్రవర్తన వింతగా ఉందేమిటి ?—అని అనుకొని ఉంటాడు. లోపలికి వద్దామా ? వద్దా ? అని క్షణం సేపు తటపటాయించాడు. మళ్ళీ ఏమను కున్నాడో ఏమోగాని గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు. కోపంగా స్కూటర్ స్టార్ట్ చేసి రెండు నిముషాల్లో మలుపు తిరిగి వెళ్ళిపోయాడు.

నాకు తెలిసినంతవరకూ ఆనందరావుకు ఆస్తిపాస్తులు అసలే్లవు. ఉద్యోగమా ? అదీలేదు. మరేం చేస్తుంటాడని?— అని అడక్కండి—ఎందుకంటే నాకూ తెలీదు. ఏదో బిజినెస్ అంటాడు. అదేమిటో చెప్పడు. "నామీద నీకే మాత్రం నమ్మకమున్నా, సదభిప్రాయమున్నా నా స్వంతవిషయాలడక్కు భాయ్!" అంటాడు మనిషి మహా స్టైలిష్‌గా ఉంటాడు. ఎప్పుడూ రెడ్‌ఫోర్ట్ లాంటి ఖరీదైన సిగరెట్లు కాలుస్తాడు. స్కూటర్ మీద ఝామ్మని తిరుగుతూ ఉంటాడు. చాలా పొలైట్‌గా మాట్లాడతాడు. అన్నిటిని మించి ఆ పెదాలమీద ఎప్పుడూ చెరగని చిర్నవ్వుతో చాలా కళగా కనిపిస్తాడు. ముఖ్యంగా సంభాషణా చతురుడు. అతనిలో ఆ గుణమేనేమో నన్నన్నిటికంటే బాగా ఆకర్షించింది. అదే మామధ్య స్నేహానికి కారణమై ఉండవచ్చు. ఈ స్నేహం ఈ మధ్యదేంకాదు. అప్పుడే మూడు నాలుగు సంవత్సరాలు దాటి ఉంటుంది.

ఒక్కొక్కప్పుడు కొన్ని కొన్నివిషయాలు చాలా చిన్నవిగానే కన్పిస్తాయి. అవేన్నో తీవ్రపరిణామాలకు దారి తీస్తుంటాయి. మొదట నేనూ ఆ విషయాన్ని చిన్నదిగానే ఊహించాను. కాని అది ఇప్పుడు ఊహించ లేనంతగా ఎదిగిపోయింది.

నిన్న నేను ఆనంద్ ఇంటికి వెళ్ళాను. అప్పుడువాడు ఇంట్లో లేడు. ఎక్కడ ఏం రాజ కార్యాలు వెలగ బెడుతున్నాడో ఏమో! వాడి మిసెస్ లోపలెక్కడో ఉన్నట్లుంది. మాగజైన్స్ ఉంటే తిరగేద్దామని చుట్టూ చూశాను. ఏమీ కన్పించలేదు. నాకు వాడి దగ్గర ఉన్న స్వతంత్ర్యం మూలాన ఆ యింట్లో ప్రతివస్తువుమీదా నాకుహక్కుంది.

ఆనంద్ బుక్ షెల్ఫ్ దగ్గరకెళ్ళాను. ఏవేవో పుస్తకాలు చిందరవందరగా ఉన్నాయి. వాడెప్పుడూ యింతే! పుస్తకాల్ని నే నెంత ప్రాణంగా జాగ్రత్తగా ఉంచుతానో, వాడంత కేర్‌లెస్‌గా పారేస్తాడు. జాగ్రత్తగా అన్నీ సర్దేసి నాక్కావలసిన పుస్తకాన్నొక దాన్ని తీసుకోవాలనుకున్నాను. ఐదు నిముషాల్లో అన్నీ నీట్‌గా సర్దేశాను. నాక్కావలసిన పుస్తకంకోసం చూశాను. ఎర్రటి రెక్సిన్ కవర్డ్ బుక్ వన్నెంతో ఆకట్టుకొంది. తీసిచూద్దునుగదా! అది ఆనంద్ డైరీ...

నాకు ఒకరి వ్యక్తిగత విషయాలు కుతూహలంగా తెల్సుకోవాలనే దురలవాటు ఒకటుంది. అది నాలో వయసుతో పాటు పెరుగుతూవచ్చింది. ఒక్కొక్కప్పుడు "అది చెడ్డ అలవాటు! ఆదురలవాటుమానుకో!" అని మనసు తెగపోరుతూ ఉంటుంది. "నువ్వు నోర్మూయ్యవోయ్! నాయిష్టం! అయినా తెల్సుకుంటే తప్పేమిటి? పైగా వ్యక్తిగతంగా మనిషి నైజం బయట పడుతుంది. దాంతో స్నేహ వృక్షం మరింత పటిష్ఠంగా తయారౌతుంది!" అని నేను దాని నోరు నొక్కేస్తుంటాను. ఇప్పుడూ అదే సంఘర్షణ నాలో మొదలైంది. చివరికి నాలో బలహీనతే జయించింది. డైరీ!... అందులోనూ ముఖ్యంగా పర్సనల్ డైరీ ఆ వ్యక్తి అనుమతి లేనిదే అస్సలు చదవ కూడదు. కాని నేను ముందే చెప్పానుగా! చదవకుండా ఉండలేనని. డైరీ తెస్కొని సోఫాలో కూర్చొని పేజీలు తిరగెయ్య సాగాను. ఆనంద్‌లో రచనాపటిమకు ఆశ్చర్యపడ్డాను. చాలా ఇంట్రస్టింగ్‌గా రాశాడు. నిజాన్ని నిర్భయంగా రాసుకోగల ఆత్మ స్థైర్యం ఆనందరావుకు ఉన్నందుకు నేను తెగ అసూయపడిన మాట వాస్తవం.

ఫిబ్రవరి 4 : ఆమె రూపం నా హృదయంలో పదేపదే మెదులుతోంది. అనుక్షణం ఆమె తలపులే జ్ఞప్తికి వస్తున్నాయి. రక్త సింధూరం లాంటి ఎర్రటి ఎరుపు చీరతో, అదే రంగు మ్యాచింగ్ బ్లౌజుతో మెరిసి పోతూ, దివినుంచి భువికి దిగివచ్చిన దేవ కన్యలా... అలా... అలా... నా మనో ఫలకంపైకి వచ్చి శాశ్వతంగా స్థానం సంపాదించుకొంది. ఆ అనుభూతులు తల్చుకొంటే ఓహ్! ఏదో వెర్రి ఆనందం.

ఫిబ్రవరి 7 : రోజూ నా దినచర్యలో ఆమెని దర్శించడం ఒక భాగమై పోయింది. ఏవేవో భావాలు అల్లిబిల్లిగా అల్లుకొని మనసంతా చిందరవందర చేసేస్తున్నాయి. ఈ బాధ నేమంటారో నాకు తెలీదు. నేను భరించలేకుండా వున్నాను.

ఫిబ్రవరి 11 : మూడు రోజులైంది. సడన్‌గా ఆమె ఎక్కడా కన్పించడం మానేసింది... నాకు పరిచయమైన ఆమె తిరిగే ప్రాంతాలన్నీ వెదికాను... ఏమో! ఎక్కడికెళ్ళిందో! ఎక్కడికెళ్ళి వుంటుంది? ఓహో! నా హృదయంలోకే వచ్చేసిందికదూ! మరి బయట ఎలా కన్పిస్తుంది? నా పిచ్చిగాని.

ఫిబ్రవరి 16 : చాలా కాలమైనట్టుంది... ఇన్నాళ్ళూ ఎలా గడిపానా అన్పిస్తోంది! భావనామయ ప్రపంచంలో ఆమెతో విహారాలూ, డ్యూయెట్లూ... ఇంకా ఆపైన ఏవో తెలియని సుదూర ప్రాంతాలకు... ఆ తర్వాత... ఏమో! ఏమేమో!...

ఫిబ్రవరి 25 : సృష్టి వైచిత్ర్యం. ఈ రోజు పెళ్ళి చూపుల్లో ఆ అమ్మాయె నా క్కాబోయే భార్యగా వస్తుందని అనుకోలేదు. నాకు అసలు పెళ్ళిచూపు లంటేనే యిష్టంలేదు పైగా నేనెప్పుడో అమ్మాయిని ఆరాధిస్తున్నాను కనుక అసలు ఇష్టంలేదు. కాని నేను పిరికివాణ్ణి. నాన్న మాటకు ఎదురు చెప్పేంత ధైర్యం లేదు. అలాగని నా అభిప్రాయానికి విరుద్ధంగా నడుచుకోలేను. అయిష్టంగా ముళ్ళమీద కూర్చున్నట్టు కూర్చొన్నాను.. మొదటిరోజు ఆమె నే విధంగా చూశానో అదే బట్టల్లో అంతకంటె వెయ్యి రెట్లు అందంగా ... క్షణం క్రితం నాలో ఉన్న అసహనం, కోపం అన్నీ మాయమయిపోయి నాకే తెలియని ఆనందం... వింత అనుభూతి... ఆశ్చర్యం... కాలం ఆగిపోతే బాగుండును. ఇక్కడే... ఇలాగే... ఎంతసేపైనా ఉండి పోవాలన్పిస్తోంది...

ఫిబ్రవరి 28 : ఎదురు చూసిన సుముహూర్తం దగ్గరపడుతోంది! మరో

వారం రోజుల్లోనే ఆమె నా అర్ధాంగి కాబోతోంది. అంటే నా సొంతం కాబోతోందన్నమాట ఆ రోజుతో ఆమె మీద నాకు సర్వాధికారాలూ వచ్చేస్తాయన్నమాట! బావే వుంది! కాలం త్వరగా గడిచిపోతే! భగవంతుడా!... కాలం ఏమిటింత ఆలస్యంగా నడుస్తోంది?...

మార్చి 6: ఏమని వ్రాసుకోను ఈ రోజు గురించి లైఫ్‌లో వైఫ్ వచ్చిన రోజు మర్చిపోలేని రోజు. జీవితం మలుపు తిరిగిన రోజు. ఇంతవరకు గడిచిన అనుభవాలు వేరు. రేపట్నుంచి జరగబోయేవి వేరు. పాత వాటికి గుడ్‌బై చెప్పేస్తూ... కొత్త వాటికి స్వాగతం పలుకుతూ!...

మార్చి 16: సుశీల! అబ్బ ఎంత చక్కని పేరు? పెళ్ళై అప్పుడే పది రోజులు గడిచిపోయాయా? ఇన్నాళ్లూ ఆగిపోయినట్టున్న కాలంపోటీ పడి నేడు పరుగులు తీస్తోందా?... అలా సుశీ సన్నిధిలో... సర్వం మర్చిపోయి... లైఫ్ అంటే ఇదే!...

మార్చి 22: ఎప్పటిలాగే ఈ రోజు కూడా బయటకు వెళ్ళాలనిపించలేదు. మరి ఇంట్లోనే కూర్చుంటే అందరూ "భార్య కొంగునకట్టేసి కొని ఉంటుంది! ఆమె కదలనిస్తేగా! వీడు కదిలితేగా!" అనుకుంటారు—అని బయటకు బయల్దేరాను... కాని యింటి కొచ్చే సరికి అవాంఛనీయ సంఘటనలు ఎదురౌతాయని, అవి నా జీవితంలో తుఫాన్లు రేపుతాయని మాత్రం అనుకోలేదు. బహుశా ఈ సంఘటన ఈ రోజు జరగలేదని, జరిగినా అది మర్చిపోదామని ప్రయత్నించసాగాను.

మార్చి 26: ఈగల్లా ముసురుకుంటున్నాయి ఆలోచనలు. ఆమె ప్రవర్తన ఎంతవింతగా ఉంది? ఎందుకలానటిస్తోంది? నాకు తెలియదనుకున్నదో ఏమో! నాకు తెలిసిందన్న సంగతి ఆమెకి తెలిస్తే... ఎలాఫీల్ అవుతుందో?... అయినా ఆమెలో ఆ ఆకర్షణఏమిటి? నేను ఆమెకి తాళి గట్టిన భర్తనని లోకానికి తెలుసు ఈ మంగళ సూత్రం లైసెన్స్ మాటున పెళ్లి అనే తెరమాటున ఆమె డబుల్ గేమ్ ఆడుతున్నాదని నాకు తెల్సిపోయింది. కాని అది ప్రూఫ్ కావాలి. రెడ్ హాండెడ్‌గా యిద్దరూ పట్టుబడాలి. సుశీల! హుం!

డైరీ

పేరంత అందంగ ఉంది?...గుణం కూడా అలాగే ఉంటుందని భ్రమ పడ్డాను. నో! నో! నేను భ్రమ పడుతున్నానా? అబాధలో ఇలా ఆలోచిస్తున్నానా?... ఎందుకు బాధ పడ్డం? ఎవరికి ఎవరు?

ఏప్రిల్ 2: ఎంత ప్రయత్నించినా ఎందుకో మళ్ళీ చుట్టూ తిరిగి ఆమె గురించే ఆలోచిస్తోంది ఈ మనస్సు ఇంట్లో ఉండలేక పోతున్నా! అలాగని బయట కూడా తిరగలేక పోతున్నా! తిరిగాను! తిరిగాను! రాత్రి అవుతోందనీ చీకటి రాబోతోందనీ హెచ్చరిస్తోంది సాయంత్రం. ఇంటికి వెళ్ళాను తలుపులన్నీ బిగించి ఉన్నాయ్ బెడ్‌రూం లోంచి గుసగుసలు... ... ఎవడువాడు? ... ఎంత సాహసం?... పెళ్ళయిన స్త్రీతో అందమైన సాయంకాలాలు సద్వినియోగం చేసుకోవాల్సింది నేనైతే ... వాడు ... ఎంత ధైర్యం?...

అస్పష్టంగా విన్పిస్తున్న మాటలు: "ఆయన ఇంత తొందరగా రారు! నీ పని కానీయ్! అబ్బ! ఏమిటా ఆలస్యం?..."

తలుపులు దబదబ బాదాను. పావుగంట తర్వాత తలుపులు తీసింది. ఇంతసేపూ ఏం చేస్తున్నావని అడిగాను. ఏమీ చెప్పలేదు. చెంప ఛెళ్ళుమనిపించాను. కళ్లల్లో నీళ్ళు తిరుగుతూఉండగా మాట్లాడకుండా వంటింట్లోకి వెళ్ళిపోయింది. మౌనంగానే అన్ని పనులూ జరుగుతున్నాయి. ఒకటి రెండు సార్లు నేను మాట్లాడ్డానికి ప్రయత్నించినా ఆమె మాట్లాడలేదు. నాకు ఒళ్ళు మండి పోతోంది. కానీ, ఎన్నాళ్ళిలా ఉంటుందో చూద్దాం!

ఏప్రిల్ 6: మళ్ళీ కథ పైనక్కి నడిచింది. నాల్రోజుల క్రిందట ఏటువంటి సంఘటన చూశానో ఈ రోజూ అదే జరిగింది. కోపం పట్టలేక పోయాను. ఆ ఆవేశంలో ఎంత గట్టిగా కొట్టానో, దేంతో కొట్టానో నాకే తెలియదు. బయటకు వెళ్లి పోయాను.

* * *

సుశీల స్నానం చేసి వచ్చింది "ఓహో! మీరా! చాలా రోజులైనట్టుంది! మిమ్మల్ని చూసి! మళ్ళీ ఎన్నాళ్ళ తర్వాత

వచ్చారు. కూర్చోండి కాఫీ తెస్తాను!" వచ్చింది వచ్చినట్టే వెళ్ళిపోయింది.

ఇదేమిటి? చిత్రంగా ఉంది! ఎంత నాటకీయంగా ఉంది! ఈమెనన్ని చిత్రహింసలు పెడతాడా రాస్కెల్! ఈమెను చూస్తే అమాయకురాలిలా కూడా కన్పిస్తోంది

నాకు మొత్తం అయోమయంగా ఉంది మళ్ళీ డైరీలో తలదూర్చాను.

ఏప్రిల్ 14: మరో కొత్త అమ్మాయి కోసం అన్వేషిస్తున్నాను ఈ మధ్య బరువైన జేబులేవీ తగలడం లేదు. గర్ల్ ఫ్రెండ్ కూడా దొరకపోవడంచేత బోర్‌గా ఉంది...

.. ఈ మాటలు చదువుతూ హఠాత్తుగా నేను ఆగిపోయాను మళ్ళీ మళ్ళీ చదివాను అయితే ఆనంద్ పిక్‌పాకెట్టా? పైగా త్రాగుడ లాంటి వ్యసనపరుడా? నాకు నమ్మబుద్ధి కాలేదు కానీ ఏ మనిషీ నాకు తెల్సినంతవరకు డైరీలో ఆత్మకథ లాంటి అధ్యంలో అబద్ధాలు రాసుకొని ఆత్మవంచన చేసుకోలేడు. అయినా వ్యక్తిగత స్వవిషయాలు రాసుకొనేవాడు అబద్ధం ఎందుకు రాస్తాడు? నిజమే అయి వుంటుంది! తరువాత ..

.. నిన్న మార్కెట్ సెంటర్‌లో తగిలిన జిడ్డు మొహం జేబులో వంద రూపాయలే ఉన్నాయి తెల్లారేసరికి వందా గోవిందా!

ఏప్రిల్ 19: కరువుతీరేలా దొరికింది ఇన్నాళ్ళకు. నేను ఒకే రోజు నా జీవితంలో ఇంత డబ్బు కళ్ళ జూళ్ళేదు. పర్స్ కూడా ఖరీదైనదే! పాపం పూర్ ఫెలో.

ఆ సందులోకి కొత్త పిట్టలు వచ్చాయని జయంతి చెప్పింది ఉత్సాహంగా వెళ్ళిన నాకు మోసమే జరిగింది. ఆ ... ఈ మోసగాడినే మోసగించింది. మోసం! దగా! ఒకర్నొకరు అన్యాయంచేస్తే వారిని వెన్నెట్లో ముంచే వాళ్ళొకరు ఆ ప్రక్కనే ఉంటారు. ప్రతివాడూ ఎప్పుడో ఒకప్పుడు మోసపోతాడు. తాడిదన్నే వాడుంటే వాడి తల దన్నేవాడు తప్పకుండా ఉంటాడు.

... తరువాత ఇలా ఎన్నోపేజీలు ఆనందరావు రాసలీలలు వర్ణించుకుంటూపోయాడు. కథ పెరుగుతున్న దృష్ట్యా వాటిని ఇక్కడ పేర్కొనడం సముచితమూ, సమంజసమూ కాదు. పైగా అవి పబ్లిగ్గా వెల్లడి చేయదగినంత సభ్యతగానూ లేవు. క్యారెక్టర్ అర్థం అవడానికి ఆ మాత్రం చాలదూ! ...

సుశీల కాఫీ తీసుకొని వచ్చి ఎదురుగా కూర్చొంది నాకు చదవడానికి వీలుపడలేదు. పుస్తకాన్ని షెల్ఫ్‌లో పెట్టేసి "వస్తాను!" అని చెప్పేసి బయటకు వచ్చేశాను. నిన్నరాత్రంతా ఆనందరావును గురించే ఆలోచనలు ఆనందరావు ఇలాటివాడా? అని బాధ పడ్డాను.

* * *

నెలరోజులు గడిచిపోయాయి ఆనందరావు నేను యింట్లో లేనప్పుడు రెండు మూడు సార్లు వచ్చాడని తెల్సింది కానినేను ఆనంద్ గురించి ఇంట్లో ఏమీ చెప్పలేదు.

ఆవారం 'ప్రజాసుధ' వారపత్రికలో 'సుశీల చచ్చిపోయింది' కథ ప్రచురించబడింది. ఆ కథ చదివి నేను ఒక్కసారిగా ఆశ్చర్యపోయాను ఎందుకంటే ఆనంద్

నువ్వు

విస్మయంగా పుట్టిన పాపానికి
ఇచ్ఛాశక్తులతో
న్యూనతల్ని అధిగమించటమే
నీకు భద్రత, ఆధిక్యత
నీ సృజనాత్మక జీవన శైలి
ఒక నిరంతర నిష్కృతి.

పి. వి. కృష్ణారావు.

డైరీలో రాసిన ప్రతిమాటా పొల్లుపోకుండా అందులో, ఆ కథలో తేదీలతో సహా రాయబడి ఉంది. కథారచయిత పేరుకోసం కథ క్రింద చూశాను. "మేఘమాల" అని ఏదో కలంపేరులా ఉంది.

వెంటనే ఆ పత్రిక పుచ్చుకొని ఆనంద్ దగ్గరకు పరుగెత్తాను. అంతవరకూ ఆనంద్‌తో విరోధభావం పెంచుకున్నానన్న సంగతి కూడా ఆ క్షణంలో నేను మర్చిపోయాను.

నేను వెళ్ళేసరికి ఆనంద్ ప్రింటయిన కథను డైరీతో పోల్చి చూసుకుంటున్నాడు—ఏమైనా మార్పులూ చేర్పులూ జరిగాయేమోనని—"రండి సార్ రండి! బహుకాల దర్శనం. రెండు మూడు సార్లు మిమ్మల్ని కలుద్దామని వచ్చాను. మీరు లేరు! ఏమిటి విశేషం?" అంటూ ఆనందరావే పలకరించాడు.

నేను స్తబ్దుడనై పోయాను. ఆనంద్ కూడా నాలాగే స్నేహం వదిలేసి ఉంటాడని అనుకున్నాను. ఆనంద్‌ని అపార్థం చేసుకున్నందుకు నేనెంతో బాధ పడ్డాను ఇలా రాసుకోవడం నాకు సిగ్గుగానే ఉంది. మూడేళ్ళ స్నేహాన్ని ముప్పై పేజీల మేటర్‌తో చదివి విరమించుకున్న నేను — 'బాధపడ్డాను' అనేమాట ఎంత తేలిగ్గా అనేశాను

విషయమంతా విన్న ఆనంద్ ఒక్కసారి పెద్ద పెట్టున నవ్వాడు "మాస్టారూ! మీరూ పప్పులో కాలేశారన్నమాట! అయినా చూశారా మాష్టారూ! ఇన్నాళ్ళ మన స్నేహజీవితంలో మీరు నన్ను అర్థం చేసుకున్నది యింతేనా! డైరీచదివారేగాని, అది పాతదో కొత్తదో కూడా చూడలేదన్నమాట.

ఇదుగో చూడండి! ఇది 1966 నాటి డైరీ థ్రిల్లింగ్‌గా ఉంటుందని, పైగా తేదీలు సరిగ్గా కథకు సరిపోవాలని డైరీలో నేను వ్రాసిన కథను "నా క్యారెక్టర్"గా మీరు భావించారన్నమాట. కాకతాళీయంగా కథానాయిక పేరు కూడా సుశీల కావడంతో మీ అనుమానం మరింత బలపడి ఉంటుంది!" అన్నాడు ఆనంద్.

ఈ కథలో నేను నాపాత్రని ఎంతోగొప్పగా చిత్రించాలనీ, చిత్రించాననీ అనుకున్నా! కాని నేను ఎన్నోరెట్లు ఎన్నో మెట్లు ఆనంద్ కంటె దిగువన ఉన్నానన్న సంగతి ఈసంఘటనతో స్పష్టమైంది. మాట్లాడలేక మౌనంగా ఊరుకున్నాను.

"చూడండి మాష్టారూ! నాకేం ఉద్యోగమూ లేదు. నేను చదువుకున్న చదువు, నా డిగ్రీ నాకేమీ ఉపకారం చెయ్యలేకపోయింది. బియ్యే బిట్! బట్ జాబ్ నిల్! ఆంగ్ల సాహిత్యం కాచి వడబోశాను. కాని ఏం లాభం! చివరికి బిజినెస్సులో, సాహిత్య వ్యాపారం చేస్తున్నాను మాష్టారూ! ఇలాటి పని చెయ్యడం నాకూ బాధగానే ఉంది! కాని ఏం చెయ్యను మాష్టారూ! పుట్టిన పాపానికి బ్రతికి బట్ట కట్టాలికదా! నా పరిజ్ఞానం చివరికీ విధంగా పనికొచ్చింది!" అని పచ్చి నిజం చెప్పేస్తున్న ఆనంద్ అందనంత ఎత్తుకు ఎదిగిపోతూ ఉంటే అధః పాతాళంలోకి దిగిపోతున్న నామెడ స్ట్రెయిట్‌గా నిలబడలేక క్రిందికి వాలిపోయింది!

వారఫలం

16-2-1979 శుక్రవారం మొదలు 22-2-1979 గురువారం వరకు

మేషం:— రావలసిన డబ్బు అందుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వస్తుంది, ఆందోళన కలుగుతుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధువులతో వివాదాలు యేర్పడతాయి.

వృషభం:— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. వృత్తిలో పోటీ వారిపోటీ పెరుగుతుంది అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది.

మిథునం:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి మిత్రుల సహాయం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఎవరితోనూ వాద ప్రతివాదాలు తగవు. ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు— దైవ కార్యాలు నెరవేరతాయి. విలాస వస్తువులు కొంటారు.

కర్కాటకం:— ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. మీ కార్యక్రమాలు అడావుడిగా ఉంటాయి. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

సింహం:— వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. మీగా సంబంధితమైన విరోధం ఇబ్బందిని కలిగిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. దైవ కార్యాలు నెరవేరు తాయి.

కన్య:— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. స్త్రీలకు ఆరోగ్యం బాగుంటుంది. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

తుల:— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం:— వ్యతిరేకమైన వార్తలను వింటారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. అధికవ్యయం జరుగుతుంది వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కలుసుకొంటారు.

ధనుస్సు:— వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది వారం ఆఖరులో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సంతానానికి ఔద్యోగంలో మార్పులు లభిస్తాయి.

మకరం:— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. వస్త్ర సౌఖ్యం లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి స్త్రీలకు—దైవ కార్యాలు నెరవేరుతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం:— విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన సమాచారం అందుతుంది.

మీనం:— వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. ఆందోళన కలుగుతుంది మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

—మహేష

గేయాలు పంపేవారు వాటితో తప్పాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.




అగ్రహారం యింకా పూర్తిగా కళ్లు తెరవలేదు ఉండుండి కొంప మునిగినట్టు కోడిపుంజు గట్టిగా కూస్తూంది.

తూరుపు వెల వెల బారుతోంది. కోడిపుంజు అరుపుకి కాస్త తెలివి వచ్చిన సూరమ్మగారు, "అప్పుడే తెల్లారిందీ," అనుకుంటూ అర చేతిలో శ్రీరామ శ్రీరామ రాసి కళ్లు తుడ్చుకుంటూ మంచం మీదే లేచి కూర్చున్నారు

బాగా నిద్రలో ఉన్న భర్తనీ, ఆ ప్రక్కనే యింకో పక్క మంచం మీద ఆదమరచి నిద్రపోతున్న ముద్దులకూతురు మహాలక్ష్మినీ ఓసారి చూసి "పిచ్చి సన్నాసి! ఏళ్ళు వొస్తాయన్న మాటేగానీ, ఒంటిమీద గుడ్డ వుందా లేదా కూడా తెలియదు" అనుకుని తొలగిపోయిన పరికిణీని సరిచేసి, దుప్పటి కప్పి, చప్పుడు చేయకుండా గది బైటికి నడిచారు—"పిళ్లపొయ్యి రాజేసిచావాలికనా!" అనుకుంటూ . .


తూరుపు యింకాస్త వెలవెల బోయింది. పక్షులు తెగ కూస్తున్నాయి. అమ్మలక్కలు ఒక్కొక్కళ్లే, "ఇంకా లేవకుండా" అనుకుంటూ ఎవరికివారే చెరువుకి వెళ్లే హడావిడిలో ఉన్నారు బాగా పొద్దెక్కిందంటే మగవాళ్లు స్నానాలకి చక్కావస్తారు. అందుకే అగ్రహారపు ఆడవాళ్ళు చీకటి పూర్తిగా తొలగిపోకుండానే చెరువుకి హడావిడిగా పరుగెడతారు కాస్త పెందరాడే వెడితే కాస్త ఒకళ్ళ కొకళ్లు సహాయం చేసుకోవచ్చు కుంకుడుకాయలు కొట్టి పట్టుకెడితే, ఎవరేనా పులుసు పోస్తారు యింకాస్త టైముంటే కబుర్లెన్నో వుంటాయి చెప్పుకొందుకు. పట్నం వాళ్ల భాషలో చెప్పాలంటే— యీ తెల్లారు జాము స్నానాల తతంగం— 'ఎర్లీ మార్నింగ్ హెన్స్ గెట్ టుగెదర్' అనాలి!

ఓం ప్రథమంగా నిద్రకళ్లతో లేస్తూనే కిరసనాయిలు సీసా కాస్తా తన్నేశారు సూరమ్మగారు "వెధవ చచ్చినముండ! కాస్త పక్కకి అఘోరించి తగలడకూడదూ! గాడు కానీ! దూడ గడ్డికోసం వచ్చి అదేనా యీ పని చేసిదేనా?" అనుకుని ఆ చీకట్లో



కొత్తిగాడు

కె. రామలక్ష్మి



తడ ముట్టాడి, దొర్లిపోయిన సీసా వెతికి పెట్టారు. నీళ్ళకాగు కింద పొయ్యిలో నాలుగు కర్రలు దోపి, యింత కిరసనాయిలు గుమ్మరించి, అగ్గిపుల్ల గీశారు — "శ్రీకృష్ణా! యదుభూషణా! రామా! పరాత్పరా! శ్రీనివాసా! పాహిమాం, పాహిమాం" అంటూ భగవధ్యానం కూడా ఒకే సారి ప్రారంభించారు. "మళ్ళీ పనిలోపడితే ఒక్క క్షణం తెరిపా- పాడా! ఏమిటో యీ సంసారంజంఝాటంలోపడితే నారదులవారూ తైలపాత్రా కథలాగా దైవధ్యాన్నానికితెరి పెక్కడ? .."

కిరసనాయి లున్నంతమేర మంటలు కరుచుకున్నాయి. కర్రలు అంటుకోమా, మానమా అన్నట్టు కొంచెం రాజుకుని పూరుకుంటున్నాయి. పొగ మటుక్కూ దట్టంగా లేవడం చూసి "వీడి మొహం లాగాడ్నా? కాసిన్ని ఎండిన కర్రలు పడేసి పోకూడదూ! పాలికాపు వెధవన్ని కూడా గదమాయించలేని వీరి కరిణీకాన్ని అనాలి... లేవనీచెప్తాను" మండిపడిపోతూ సూరమ్మ గారు పొగ్గొట్టం తీసి ఊదడం ప్రారంభించారు.

చీకటి వెల్గుల కలయికలో, ఇనుప గొట్టంలో పూత్తున్న ఆ గాలి చప్పుడు పాము బుసలాగా వినిపిస్తోంది... అగుతూ, రామ కృష్ణ అంటూ పూదుతున్న


కోటిగాడు

సూరమ్మగారి పాము చెవుకి ఎక్కడో కుక్క పిల్ల అరుపు వినబడుతూంది. "ఛ ఛ... ఏం వూరు! ఇదే ఇదివరకటి అగ్రహారం అయితేనా... ఆ కుక్క అరిచేదా? అరిచినా యిలా వినిపించేదా? దేవుడి పేరేనా గట్టిగా అనుకుందుకు లేదు —, వెధవ గోల! కుక్క అరుపులూ! కోటిగాడికి కుక్కొటే తరువాయి కాబోలు... చెప్తా నుండు- తెల్లారనీ, వెంకన్నగాడికి చెప్తే, దాన్నికాస్తా నోరు మూయిస్తాడు.. ప్రశాంతంగా తెల్లారుజామున సంకీర్తనలు పాడుకునేప్పుడు ఈ కుక్కగోల ఏమిటి?" అవిడ విసుగులో గట్టిగా అదేపనిగా వూదడంతో, కర్రలు భగ్గున అంటుకున్నాయి. ఆ మంట వెలుతురులో సూరమ్మగారికెంపుల దుద్దులూ ముక్కుపుడకలూ నిప్పు కణాల్లాగా మెరిశాయి

ఆవిడగారి చెవులపడిన కుక్కపిల్ల కోటిగాడిది పన్నెండేళ్ళు దాటిపోతున్న కుర్ర కుంక పూరవతల పూరకుక్క కని పారేసిన పిల్లల్లో ఒక్కదాన్ని ఎత్తుకు చక్కావచ్చి, అతి ప్రేమగా పెంచుకుంటున్న వాడిని, అదీ అంతకంటే ఎక్కువగానే ప్రేమించడం మొదలుపెట్టింది ... దాని కళ్ళకి వాడే రాజా! వాడే సర్వాధికారి.

అందుకే వాడు కదిలితే చాలు, ఆనందంగా అరుస్తూ వాడికంటే ముందు పరుగు తీస్తుంది. "పారాహుషార్" చెప్పే సైనికుడి లాగానో... రాక చెప్పే వంది మాగదుల లాగానో ... అందరూ దూరంగా ఉంచే కోటీశు దానికో మహారాజు

కోటిగాడంత తెల్లవారకుండా ఏం రాచ కార్యాలు మునిగి పోతున్నాయని పరుగెడుతున్నాడు? అడక్కండి .. హరిజన వాడలో పుట్టినా అంతఃపురంలో పుట్టినా పిల్లల తత్వాలు ఒకలాగే ఉంటాయి కద! ఎవరూ లేవకముందే కోటిగాడా పరుగులు తీసేది చెరువు గట్టుకి! అక్కడ వాడికో చెట్టుంది. అదో నిద్ర గన్నేరు చెట్టు! చీకట్లో జీమూతంలాగా వుంటూ గాలేసినప్పుడల్లా తలాడిస్తూ వుంటుంది కుక్కపిల్లతోసహా కోటిగాడాచెట్టెక్కి కూర్చుంటాడు వాడికది ఓ పెద్ద ఎడ్వెంచర్. ఒళ్ళో కుక్క పిల్లను పెట్టుకుని తను చూస్తున్న వింత లన్నీ దానికే చెప్తూ వుంటాడు దాన్ని అరవద్దని కొట్టుకుంటూ వుంటాడు. వాడికి నవ్వొచ్చినప్పుడు, అదీ అరిచేస్తూ ఉంటుంది ఆనందం పట్టలేక అందుకే నవ్వొచ్చినా పైకి నవ్వడు కోటి! రోజూ వాడీ సమయంకోసం వేచి చూస్తూండడం అలవాటైపోయింది అమ్మలక్కలు సరాగాలాడుకుంటూ ఒకరిపీపు ఒకరు తోముకుంటూ జలకాలాడుతూంటే, చూడ్డం వాడికి గమ్మత్తుగా వుంటుంది వచ్చీరాని వాడి మనస్సులో వాడికేం వికారాల్లేవు. ఏదో అర్థంకాని అనుభూతి మినహా. మునసబుగారి భార్యనో, ఆ వూరి కామందు కోడలినో నీళ్ళోసుకుంటున్నప్పుడు చూసి "మా అమ్మ కూడా యిక్కడ స్నానం చేస్తేనా! ఎంత బాగుంటుంది" అనుకుంటాడు. అందంగా లేనివాళ్ళ శరీరాలతో, వాళ్ళమ్మ తీరైన విగ్రహాన్ని పోల్చి చూసుకుని గర్వపడి పోతుంటాడు. ఎప్పుడీ వాడనుంచి యింటికి పరుగెత్తి వెళ్ళినా, కోటిగాడి కబుర్లు వినడానికి వెంకన్న వుండనే వుండడు ఎప్పుడు కునుకు వేస్తాడో, ఎప్పుడు లేస్తాడో మళ్ళా పనికి పరుగెడతాడు కోటిగాడి కది మహావిసుగు— "ఏంటి బాబా! ఎప్పుడూ పనేనా" అంటూ తల్లి దగ్గర విసుక్కుంటే "పోరా కుంకా! నువ్వు మటుకు యింకో నాలుగేళ్ళయితే



బాబుని కూర్చోబెట్టి నువ్వు చెయ్యాలా పని'' అని వాడి చద్ది సిద్ధం చేస్తుంది ఆ తల్లి.

వాడా చద్ది తింటూనే చెరువు దగ్గర విశేషాలన్నీ వల్లె వేస్తుంటే మాకాలు నవ్వు కుంటూ గబగబ వున్న నాలుగు కుండలూ కడిగి బోర్లించి తనూ పనికి పోడానికి సిద్ధ పడేది "అమ్మోమ్! కరణంగారు పట్నం వెళ్తారంట. మునసబుగారి కోడలుగారు చెప్తున్నారు... ఆ కోడలుగారేమో నీళ్ళోసుకున్నారంట... కరణంగారి బొమ్మ రిది .."

"ఏడిశావు గానీ, చద్దితిని బుద్ధిగా బయలుదేరు. లేకపోతే అనవసరంగా దెబ్బలు తింటావు'' జ్ఞాపకం చేసింది మాకాలు.

దెబ్బలంటే భయంలేదు కోటిగాడికి. అవి వాడికి అలవాటయిపోయాయి కానీ, ఆ కొట్టేప్పుడు కరణం బాబు కళ్ళల్లో మెదిలే గర్వం చూస్తేనే ఒళ్ళు మంట ఒక్కలాగు లాగి ఆయనగారి చేతిలోంచి పలుగుతాడు తీసి గిరాటేద్దాం అనిపిస్తుంది. కానీ .. అమ్మ వూరుకోదు... బాబసలే వూరుకోడు. వాడు తల్లిని చాలాసార్లడిగాడు మనం అక్కడెందుకు పని చేయాలని. కానీ, మాకాలు కేం తెలుసు– ఎందుకు 'పని చెయ్యాలో– "అదంతేలేరా! మీ బాబుబాబు, ఆ బాబుకి బాబు కూడా పనిచేసి బతికార్రా వెర్రి నాగన్నా! యిప్పుడు నువ్వు కాస్త గడి కడితే, నువ్వా అంతే బాబుకి కాస్త భారం తగ్గుతుంది'' అని చక్కగా చెప్పేది.

కోటిగాడు

"నేనలా పని చెయ్యను చదువు కుంటాను'' కోటిగాడి మాట పూర్తి కాకుండానే తల్లి నవ్వు ఆచిన్ని గుడిసెలో ప్రతి ధ్వనించేది.


"అబ్బోసి! చదువులే చదివేస్తే వేంటి బంగారూ! ముందు దూడల్ని తరువాత గొడ్లని కాయడం నేర్చుకోవాలా! తర్వాత బాబుగారి దయుంటే పొలం పన్లు నేర్చు కోవాలా? యివన్నీ ఏటి? చదులు కావా? ... పద... పద'' అంటూ పాక తలుపు జేరవేసి, పనికోసం ఆదరాబాదరాగా పరు గెత్తే తల్లిని చూస్తూ అలాగే నిలబడి పోయే కోటిగాడికి – తామెందుకిలాగే వుండాలో అర్థం చెప్పే వాళ్ళెవరేనా వుంటార్రా అనిపించేది .. వాడి చిన్ని బుర్రలో పెద్ద ఆలోచన్లు బయలుదేరి ఏటూ తెలీగక "ఛ'' అని తలొక్కసారి విదిలించి వూళ్ళో వున్న పాడు పడ్డ మంట పం కేసి పరుగెత్తేవాడు కోటి.

దరిదాపు వాడి దినచర్య రోజూ యింతే. కోనేటి గట్టున చూసిన దృశ్యాలు ఎవ్వరికీ చెప్పకపోయినా, విన్న కబుర్లు పంచుకుం దుకు — వాడికో అభిమాని వుంది అది కరణంగారి గారాలపట్టి మహాలక్ష్మి. కరణంగారింట మహాలక్ష్మి ఆడింది ఆట పాడింది పాట కాని మహాలక్ష్మికి కోటిగా డంటే మహాగొప్ప ఆరాధన అనే చెప్పాలి. "ఏరా కోటీ! నాకో బాదం కాయి కోసి పెట్టవూ?'' అని అడిగిందే తడవు బాదం చెట్టెక్కి పడ్డాడు "వెధవ బాదం కొమ్మ విరిగిందిరా'' అంటూ కిందపడ్డ కోటిగాణ్ణి దులిపి, రక్తం తుడిచేది, అక్కడి గొడ్లకు దాణా సిద్ధం చేస్తున్న మాకాలు, వాడి నుదుటి మీద అంగుళం మేర చిట్లినా, ఓపక్క నెప్పితో ఏడుపు ముంచుకొస్తున్నా, మాలక్ష్మి కోసం ఎక్కాను కదా అని చాలా గర్వంగా ఉండేది వాడికి! గాలిపటం ఎగరేయడంలో, వుండేలు బద్దతో మామిడి కాయలు రాలకొట్టడంలో, పిచ్చిబ్బాళ్ళు కట్టడంలో– కోటిగాడిని మించిన జగదేక వీరుడు లేడని మహాలక్ష్మి నమ్మకం కోటి గాడు ఓ గంట కనబడకపోతే, కోటీ, కోటీ అంటూ తిరిగి, వాళ్ళమ్మచేత చీవాట్లు తినడం మాలక్ష్మికి కొత్త కాదు ఎప్పుడైనా వాడి ఘనత పొగుడుతూంటే, అవిడగారికి చెవుల్లో సీసం కరిగించి పోసుకుందామా అన్నంత ఒళ్ళు మండిపోయేది "ఏవిటే వెధవ గోల? వాణ్ణి చుట్టుపక్కలకి రావద్దని చెప్పేస్తా''నని బెదిరించేవారు సూరమ్మగారు. అలా అమ్మ ఎక్కడ చేస్తుందోనన్న భయంతో– ఆనందాన్ని బిగబట్టి, మాలక్ష్మికూడా వూళ్ళోవున్న పాడుపడిన మంటపంకేసి పరుగులుతీసేది– అక్కడ ఆమె కబుర్లు వింటూ ఆనందించే అభిమాని వున్నాడు. అతనే కుంటిబాబా!

కుంటిబాబా గా అసలుపేరు పాపం అహ మ్మద్ యుద్ధంలో కాలు పోగొట్టుకున్న వీరుడు దేశమాత సేవకోసం పాటుపడిన యోధుడు అతనికి నా అన్నవాళ్ళు లేరు. ఆ వూళ్ళో అటు ఇటు తిరిగి కాలక్షేపం చేస్తూ రాత్రిపూట మంటపంలో తలదాచు కునే బాబాకి కోటిగాడూ మాలక్ష్మి కూడా పెద్ద అభిమాన సంఘం

బాబాకి కాస్త తాగడం, బోలెడు వాగడం సరదా. యుద్ధాలన్నీ తనే వెనక నిలబడి నడిపించినంత గర్వంగా, యుద్ధం కబుర్లు చెప్తుంటే, నోర్లు వెళ్ళబెట్టి విని ఆనం దించడం కోటికీ, మాలక్ష్మికీ సరదా. యుద్ధరంగంలో ఎలా జాతిమత కులభేదాలు లేకుండా భుజం భుజం కలిపి శత్రునాశనమే ధ్యేయంగా మనుషులంతా ఒక్కటై పదు స్తారో బాబా చెప్పుతుంటే, 'ఇంకాచెప్పు, యింకాచెప్పు అని వేధించే కోటిని చూసి

(36వ పేజీ చూడండి)



(గత సంచిక తరువాయి)


మహారాజా! మీ అక్షహృదయం దయతో నిచ్చారు. దానికి ప్రతిగా నా అశ్వహృదయం అనెడి విద్యను మీకు ఇచ్చెదను గ్రహింపుడు.
సంతోషము బాహుకా! నేను కోరినపుడు అది నీ యొద్దనే ఉండనిమ్ము.. రమ్ము రథము నొద్దకు బోవుదము
అక్షహృదయ ప్రభావమున కలి రక్తము గ్రక్కుచు నలునిలో నుండి బయల్వడి
నలమహారాజా! నేను కలిని నీ కష్టాలన్నిటికీ కారకుణ్ణి నేనే.
ఇంతవరకు నీలోవున్న కర్కోటక విషంతో నే దగ్ధుడను అయ్యాను. దానికి సాయం అక్షహృదయము చేరినది నిన్ను వల్లె నేను నాశనమయ్యాను నన్ను క్షమించు
కలీ! పాపిష్టివాడా! నిన్ను ఏం చేస్తానో చూడు..
నలమహారాజా! చచ్చిన వాణ్ణి చంపకు ఇప్పటికే నాశనమయ్యాను క్షమింపుము నిన్ను కీర్తించిన నరులు నావలన కీడు పొందరు. నాపై కృపజూపుము
బాహుకుడల్లు వికృత రూపము తప్ప మిగిలిన దుష్కృతంబుల వలన విముక్తుడై వచ్చి రథంబెక్కి ఋతుపర్ణ వార్ష్ణేయులతో విదర్భకు అతివేగముగ ప్రయాణము సాగించెను. . . .
సూర్యాస్తమయము గాకుండగనే రథము విదర్భేశ్వరుని పురము ప్రవేశించినది
ఆ! అదే! అదే రథఘోష... నిశ్చయముగ రథము నడుపుచున్నవారు వారే. నా పతి దర్శన భాగ్యము లభింపనున్నది
అయ్యో! ఏమిది? రథము నడుపు ఆకురూపి ఎవ్వరు? అందు ఒకరు ఋతుపర్ణ మహారాజు. ఇంకొకరు? ఓ! అతడు మా రథసారథి వార్ష్ణేయుడు.....
ఋతుపర్ణ మహారాజులకు స్వాగతము
ప్రణామములు భీమసేన మహారాజా!
విదర్భేశ్వరుడు ఋతుపర్ణుని పూజించి ఒక దివ్య భవనమున ఆయనను విడిదియించెను.....
బాహుకుడు రథమును రథశాలకు తీసికొనిపోయి గుఱ్ఱములకు నీరుపట్టి మరల తీసికొనివచ్చి రథమునకు బంధించి అచ్చటనే విశ్రమించెను ----------
[ఇంకా వుంది]

జీవిత



మాధుర్యం

సీరియల్

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

తిలోత్తమ చక్రవర్తిని అన్ని స్టూడియోలకు త్రిప్పింది ఒకరోజు సమావేశంలో మాధవన్ పాల్గొన్నాడు — "చూడండి చక్రవర్తిగారూ ఈ సినీమా వ్యాపారంకు సాటైన వ్యాపారం మరొకటిలేదు సగం డబ్బు మనం మదుపుపెడ్తే మిగతా సగం డిస్ట్రిబ్యూటర్లు సర్దుతారు మీరు మూడు లక్షలు మదుపు పెట్టండి, సినీమా తీద్దాం మీరే చూస్తారుగా సంవత్సరం తిరిగేలోపల మీ చేతులో ఆరు లక్షలు పడుతుంది తిలోత్తమకు మంచి అవకాశం దొరక్కగాని, ఆమెకున్న ఫీచర్సు, అందం ఎవరికున్నాయండి ఆమెకు సాటియైన నటీమణి, అతిశయోక్తి కాదుగాని, దక్షిణాదిలోనే లేదండీ"

"నాకు ఈ సినీమా వ్యాపారం సరిగా తెలీదే!"

"ఒక సినీమా తీస్తే అన్ని అనుభవాలూ ఇట్టే కలుగుతాయి. ఇంతకీ మీకు సలహా ఇవ్వడానికి నేనూ, మన మాధవన్‌గారు వున్నాము కదా మన పిక్చరుకు చీఫ్ కెమారామన్‌గా, దర్శకుడిగా మన మాధవన్‌గార్ని తీసుకుందాం అతనికి ఈ ఫీల్డులో మంచి అనుభవముంది అతను అన్నివిషయాలూ నమ్మకంగా చూసుకుంటారు డార్లింగ్ మీరెలాగైనా మూడు లక్షలు తేవాలి, మరో మూడులక్షలు డిస్ట్రిబ్యూటర్ల వద్ద తీసుకుని చక్కని పిక్చరు తీద్దాం."

తిలోత్తమ ప్రాధేయపడగా, ఆమె ప్రేమపూరితమైన చూపులకు మనస్సంతా మోహంతో నిండిపోతుంటే బుగ్గ గిల్లి 'అలాగే' అనేసేడు చక్రవర్తి మరో వారంరోజులు గడవగానే డబ్బు తెమ్మని వత్తిడిచేసి చక్రవర్తిని వాళ్ళ ఊరుకు పంపింది

5

రాజభూషణం తమ్ముడు వేరైపోయేక తన వ్యాపారాన్ని ఓ తీరుకు తేవడానికి యత్నించేడు ఆ బియ్యంమిల్లు యంత్రాలన్నిటినీ బాగుచేయించి, ఆ మిల్లుని ఓ కొత్త మేనేజరు నిర్వహణలో వుంచేడు. తన వంతుకు వచ్చిన లక్షరూపాయల నగదుతో నమ్మకమైన పాత గుమస్తాలను ముగ్గుర్నిమాత్రం వుంచి రాజా అండ్ కంపెనీ పేరను ఒక కొత్త సంస్థను ఏర్పరిచి టోకు వ్యాపారం చేయ నారంభించేడు నంద్యాల, పొందూరు నుంచి వేరుశనగనూనెను, గుంటూరు నుంచి మిరపకాయల్ను, కలకత్తా నుండి పప్పుదినుసులను తెప్పించి, మిల్లులో నుంచి వచ్చే బియ్యంతోబాటు టోకుగా అమ్మడం మొదలెట్టేడు కొన్నాళ్ళు వ్యాపారం బాగానే

(గత సంచిక తరువాయి)

సాగింది. వ్యాపారం అభివృద్ధి చెందుతున్నది లగాయతు ఊరిలోని పరపతి ఎక్కువైంది రాజభూషణం బహుయోగ్యుడు, వ్యసనాలు లేవు తన తండ్రిలా మంచి పేరు తెచ్చుకోవాలనే కాంక్ష వుంది అందుకే తన స్థితిగతులు అంత మెరుగ్గా లేకపోయినప్పటికీ ఎవరైన బీదవాళ్ళు వచ్చి తన సహాయాన్ని అర్ధిస్తే చదువులకు, పెండ్లిండ్లకు, ధర్మకార్యాలకు, ఉదరపోషణకు డబ్బును ఇస్తుండేవాడు

అప్పుడప్పుడు తమ్ముడు చక్రవర్తి లీలలు ఎవరెవరో మోసుకొచ్చి అతడి చెవిని వేస్తుండేవారు. రాజభూషణంకు బాధగా వుండేది పోనీ తను మద్రాసు వెళ్ళి తమ్ముడికి నచ్చచెబ్దామంటే, చక్రవర్తి తలతిక్క తనకు తెలియందికాదు పైగా తామిద్దరూ వేరుపడిననాడు చక్రవర్తి మామగారు పాండురంగారావు అల్లుడి మంచి చెడ్డలను తాను చూసుకుంటానని మాటిచ్చేడు అప్పటికీ మనస్సొప్పక చక్రవర్తి అడ్రసు తెల్సుకొని మద్రాసుకు హితబోధచేస్తూ ఉత్తరం వ్రాసేడు

ఒకనాడు విశాలాక్షి భర్తతో మరిది ప్రస్తావన తెచ్చింది

"ఏమండీ మరిది భార్యను వదిలేసి మద్రాసు చేరి అక్కడ ఓ సినీమాదాన్ని చేరదీసి డబ్బును తెగతగలేస్తున్నాడట మీరొకసారి వెళ్ళి తమ్ముడికి బుద్ధిచెప్పి తేరాదూ? చిన్నవాడు తెలియక చెడిపోతున్నాడు."

"నాకెందుకు విశాలా ఆ గొడవ ఆ పెద్దమనిషి పాండురంగారావు లేడూ, అతడు చూసుకుంటాడులే ఎంతైనా మామగారుకదా తన కూతురు ఏడుస్తుంటే ఊరుకోగలడా — అతడే అల్లుణ్ని అదుపులో పెట్టుకుంటాడులే. నా తమ్ముడు నా మాట విని చాలాకాలమైంది. వాడు ఏనాడో నా చెయ్యిజారిపోయేడు"

"నామొహం! అతడి కూతురు జయలక్ష్మి

జరిగిన కథ - 3 : బ్రతికి చెడ్డ భూషణం కుటుంబం చేసుకోబోయిన ఆత్మహత్యా ప్రయత్నం వినోదమూర్తి రాకవల్ల విఫలమవుతుంది. వాళ్లను ఆదుకొనటానికి తోటను కౌలుకు తీసుకొని కొన్నాళ్ళు అక్కడే వుండాలనుకుంటాడు వినోదమూర్తి లోగడ ఆస్తిలో తన వాటా తీసుకొని దుర్వ్యసనాలకు లోనై, సినీతార తిలోత్తమ వ్యామోహంలో పడతాడు భూషణం తమ్ముడు చక్రవర్తి.

ఏడుపేమిటండి! చెప్పకూడదుగాని రాజమండ్రిలో మా చుట్టాలమ్మాయి వుంది. ఆవిడ ద్వారా నాకు తెల్సిందేమంటే జయలక్ష్మి అంత మంచిపిల్ల కాదుట ఎవరెవరో ఆమె ఇంటికే వస్తారట."

"మరి ఆ తండ్రి ఇంట్లో ఉండడా?"

"అక్కడ ఆ ఇంటి వ్యవహారం తెలియక గోతిలో పడ్డాం. పాండురంగారావు రోజంతా బట్టలదుకాణంలో వుంటాడు అతడికీ ఎవర్తో వుందట దానింట్లో రాత్రంతా ఏడుస్తాడట. అల్లుడు మద్రాసులో వెలగబెడ్తుంటే, ఇంట్లోనే కూతురు కులుకుతూందట మీరు కలుగజేసుకోకపోతే గుట్టు రట్టయి పరువుప్రతిష్ఠలు వీధిని పడతాయి ముఖ్యంగా మరిదిని రక్షించి తీసుకుని రావాలి మీ చేతకాకపోతే ఓసారి ఆ పాండురంగారావుని కలసి అతణ్ని మద్రాసు పంపి మరిదిని రప్పించండి"

భార్య పోరు పడలేక రాజభూషణం రాజమండ్రి వెళ్ళి పాండురంగారావును కలిసేడు ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే రాజభూషణాన్ని చూడగానే పాండురంగారావు అగ్గైపోయేడు.

"బాగుందయ్యా — మీ వంశం ఇట్లాంటిదని తెలుస్తే నా పిల్లనివ్వకపోయుందును నా పిల్ల గొంతుక కోసేనుకదుటయ్యా మీ సంబంధం చేసి అది ఇంట్లో అలోలక్ష్మగా అని ఏడుస్తుంటే నీ ముద్దుల తమ్ముడు మద్రాసులో జల్సాగా గడుపుతున్నాడు డబ్బును తగలేస్తూ ఇంతమంది కుర్రాళ్ళను చూసేనుగాని ఇట్లాంటి భ్రష్టుణ్ని చూడలేదు సరైన క్రమశిక్షణలో పెరిగితే ఇట్లాంటి బుద్ధులు అబ్బకపోను. మీతో వియ్యమంది నేను సర్వనాశనమయ్యేను," అని నానాచీవాట్లుపెట్టి పంపించేడు పాండురంగారావు ఆ దెబ్బతో మరి నోరుమెదపక తిరిగి ఊరుకు వచ్చేసేడు

తమ్ముడు చక్రవర్తి స్వంత ఊరు వచ్చి మిల్లుని, సినీమాహాలుని అమ్మజూపుతుంటే ఎన్నోవిధాల చెప్పిచూచాడుగాని ప్రయోజనం లేకపోయింది

"అన్నయ్యా! నేను పెద్దవాణ్నయేను; నా మంచిచెడ్డలు నాకు తెల్సు నీకు తెల్సిందల్లా ఈ పప్పుల్ని బస్తా బస్తా అమ్ముకోడమే. ఇలాంటి వ్యాపారంలో ఎన్నాళ్ళకు ఓ లక్షరూపాయలు చేరుతాయి చెప్పు ఒక్క సినీమా తీసేనంటే సంవత్సరంలో సులువుగా ఓ మూడులక్షలు ఆర్జించవచ్చు. గిట్టనివాళ్ళు, ముఖ్యంగా నా మామగారు నామీద దుష్ప్రచారం చెయ్యొచ్చు,

కాని నేనంత చెడిపోలేదులే. ఇక నీ మరదలు జయలక్ష్మి సంగతంటావా దానికి నగలమీద, చీరలమీద వున్న మోజు భర్తమీద లేదు వాళ్ళ నాన్న దానికి కావల్సినప్పుడల్లా అవి కొనిస్తున్నాడు— అందుకే నాగురించి అదేమీ బెంగపెట్టుకోడంలేదు నువ్వు నాగురించి అంత బాధపడకు అన్నయ్యా!"

అంతే ఆనాటితో రాజభూషణంకు, చక్రవర్తికి బాంధవ్యం తెగిపోయినట్లే. చక్రవర్తి ఆ బియ్యంమిల్లుని, సినీమాహాలుని రెండులక్షల డెబ్బైవేలకు అమ్మేసి ఆ డబ్బును తీసుకుని సరాసరి మద్రాసుకు పోయేడు. ఆ సినీమాహాలుని రామలింగయ్య, మరొకతను కలిసి కొన్నారు మద్రాసు చేరింతరువాత తిలోత్తమ కథానాయికగా, మాధవన్ దర్శకుడుగా, చక్రవర్తి ప్రొడ్యూసర్‌గా 'కమ్మని ప్రేమ' అనే సినీమాని తీయడం ప్రారంభించేడు.

రెండు సంవత్సరాలు నానాతంటాలుపడగా ఆ పిక్చరు పూర్తయింది. సినీమా రిలీజుఅయి అన్ని కేంద్రాలలో ఇరవైరోజులే ఆడింది కలక్షన్సు అంత బాగాలేవు. వచ్చిన డబ్బు పెట్టి మరో పిక్చరుకు యత్నం మొదలెట్టేడు అందులోనూ తిలోత్తమ కథానాయిక ఈలోగా తిలోత్తమ మీద మోజు క్రమేపీ తగ్గజొచ్చింది సినీమా తీస్తున్న కాలంలో అందమైన ఎక్‌స్ట్రాలతో జల్సాగా గడిపి ఆరోగ్యాన్ని పాడుచేసుకున్నాడు. మరో రెండున్నర సంవత్సరాలకు ఆ రెండో పిక్చరు 'స్వర్గంలోని సౌఖ్యం' రిలీజయి సరిగ్గా ఒక వారమే ఆడింది. వచ్చిన కలక్షన్సు డిస్ట్రిబ్యూటర్లు తన్నుకుపోగా చక్రవర్తి చేతికి పైసా కూడా తిరిగిరాలేదు. వింతేమిటంటే ఈ రెండు పిక్చర్లవల్ల తిలోత్తమ పెద్ద స్టారు అయిపోయి, పెద్ద పెద్ద ప్రొడ్యూసర్ల దృష్టిలో పడి మరో మూడు పిక్చర్లలో కథానాయికగా బుక్ అయింది. చక్రవర్తిని నిర్లక్ష్యంచేయడం మొదలెట్టింది.

ఆఖరికి మరో మూడు సంవత్సరాల తరువాత పూర్తిగా డబ్బును, ఆరోగ్యాన్ని — త్రాగుడు, వ్యభిచారానికి వినియోగపరచి తిరిగి రాజమండ్రి వచ్చి మామగారి పంచ చేరేడు. చక్రవర్తికి సంతానం కలుగలేదు. జయలక్ష్మి భర్తను ప్రేమించడం మానుకుని చాలాకాలమైంది ఆమెకు తండ్రి గుణాలు, భర్త అలవాట్లు కొన్ని అబ్బేయి. చక్రవర్తి మద్రాసులో ఆనందిస్తుంటే జయలక్ష్మి తనకు కావల్సిన ఆనందాన్ని రహస్యంగా తన మేడమీదే పొందేది. తండ్రి చూసీచూడనట్లు ఊరుకునేవాడు ఒక్కొక్కప్పుడు జయలక్ష్మి డబ్బును, తనకు నచ్చిన ప్రియుడ్ని తీసుకుని బంధువుల ఇంటికని చెప్పి హైద్రాబాదేనా, బెంగళూరేనా చక్కా పోయేది. భర్త చక్రవర్తి అనారోగ్యంతో ఇంటికి చేరింతరువాత ఆమె అతడ్ని ఏమీ గౌరవించలేదు, లక్ష్యపెట్టలేదు. అతడి ప్రక్కను దిగువ భాగంలోనే ఓ గదిలో వుంచింది తన మేడమీదకు భర్తను రానిచ్చేదికాదు.

మరో మూడు సంవత్సరాలు అనారోగ్యంతో బాధపడి అవతల మామగారిచేత మాటలని పించుకుని, భార్యను అదుపులో పెట్టుకోలేక దేహస్థితితోబాటు మానసిక వ్యధకు గురై ఆఖరికి ముప్పై మూడేళ్ళ వయస్సుకే కన్నుమూసేడు శాశ్వతంగా. భార్య ఇన్నాళ్ళకు ఆ భర్త నుండి విముక్తి కల్గినందుకు ఓవిధంగా సంతోషించింది పాండురంగారావు వ్యాపారంలో విజయాన్ని సాధించి డబ్బును బాగా సంపాదించేడు. అల్లుడు పోయేక అతడు ఏవిధమైన శోకాన్నీ పొందలేదు

రాజభూషణం మాత్రం చాలా దుఃఖించేడు ఉన్న ఒక్క తమ్ముడు ముప్పైమూడు సంవత్సరాలకే చనిపోయేడు తమ్ముడి అస్తంతా గంగపాలయింది తమ్ముడిలాగే మరదలు కూడా సుగుణవంతురాలు కాదు మామగారు తన తమ్ముడ్ని మంచిమార్గంలో పెట్టలేకపోయేడు. ఆఖరికి ఎవ్వరూ చక్రవర్తిని రక్షించలేకపోయేరు. ఆ దుఃఖం నుండి తేరుకునేసరికి రాజభూషణంకు చాలాకాలం పట్టింది.

తమ్ముడు చనిపోయేసరికి రాజభూషణంకు ముప్పైఆరు సంవత్సరాల వయస్సు. ఆసరికి అతడికి పదేళ్ళ కూతురు, ఎనిమిదేళ్ళ కొడుకు, రెండేళ్ళ కూతురు వున్నారు అతడి వ్యాపారం ముందంత చురుగ్గా సాగడంలేదు వ్యాపారంలో పోటీ ఎక్కువకాజొచ్చింది దాంతో లాభాలు తగ్గిపోయేయి.



జీవిత మాధుర్యం

రెండు సంవత్సరాల తరువాత అనుకోకుండా ఓ విపరీత సంఘటన జరిగింది విశాలాక్షి ప్రసవించే రోజు దగ్గరపడుతూంది ఒకనాడు మిల్లు కాపలాదారు రెండుగంటల రాత్రికి పరుగెత్తుకుంటూ రాజభూషణం ఇంటికి వచ్చేడు "బాబుగారూ! ఘోరం జరిగిపోయింది మన బియ్యం మిల్లుకు నిప్పంటుకుంది," అని గోలపెట్టేడు

దాంతో రాజభూషణం పరుగెత్తుకుంటూ మైలు దూరం పోయి ఆ మిల్లు దగ్గరకు చేరేడు మిల్లు చాలామటుకు దగ్ధమైపోయింది. అప్పుడే ఫైర్ ఇంజన్లు వచ్చేయి మిల్లులో ఆనాటికి వున్న ఏభైవేలరూపాయల ధాన్యం అగ్నిపాలైయేయి లక్షరూపాయలకు పైగా విలువచేసే మిల్లు బూడిదయ్యింది. మెషినరీ అంతా కాలి ఇనుపముక్కలే మిగిలేయి. ఎలక్ట్రిక్ వైర్లు షార్టు

అయి అగ్ని పుట్టిందని, ఎలక్ట్రిక్ వైర్లని బాగుచేయించి మంచి కండిషనులో పెట్టలేదని, సరైన ఫ్యూజస్, అగ్నిమాపక పరికరాన్ని ఒప్పందం ప్రకారం వుంచలేదని కాపలాదారు మేల్కొని మంటన్ని చూడగానే ఫైర్ స్టేషనుకు ఫోనుచేయక యజమానింటికి పరుగెత్తి కాలాన్ని వృధాచేసేడని ఏవేవో కారణాలు చెప్పి ఆఖరికి ఓ పదివేలు మాత్రం రాజభూషణంకు పరిహారం చెల్లించేరు, అదీను ఆర్నెల్ల తరువాత, హామీ ఇచ్చిన ఇన్సూరెన్సువారు

ఈ విపరీత సంఘటన జరిగిన తరువాత భూషణంకు మతి పూర్తిగా పోయినంతపనైంది ఈ దుర్వార్త విన్న మరునాడే విశాలాక్షి ప్రసవించి ఓ మొగపిల్లవాడిని కన్నది తరువాత ఆవిడకు చాలా జబ్బుచేసింది ఆమెను మామూలు మనిషిని చేయడానికి భూషణం ఆమెను తీసుకుని విశాఖపట్నం, మద్రాసు రాయవెల్లూరు హాస్పిటల్స్‌కి తిరిగి తిరిగి మంచినీళ్ళప్రాయంగా డబ్బును ఖర్చుచేసి రెండేళ్ళ తరువాత ఆమెకు స్వస్థత చేకూరిన అనంతరం ఊపిరి సరిగా తీసుకోగల్గేడు

అప్పుడే తెల్సుకున్నాడు — ఏ ఇద్దరు డాక్టర్లూ ఏకీభవించరనీ, పదిమంది డాక్టర్లకు చూపుతే రోగిలో పదిరకాలైన వ్యాధుల్ని కనిపెడ్తారని, మందు ఖర్చులకన్న ఏభైరెట్లు డాక్టర్ల సక్రమ, అక్రమ ఫీజుల క్రింద పోతుందని చాలామంది డాక్టర్లకు మానవత్వంకన్న ధనదాహం మితిమీరి వుందని తెల్సుకోగల్గేడు. ఆసుపత్రులలో రోగికి బెడ్ సంపాదించడానికి ఎన్ని అడ్డుత్రోవలు తొక్కాలో, ఎన్ని లంచాలివ్వాలో, నక్కల్లా పీక్కుతినే గవర్నమెంటు హాస్పిటల్లోని పరివారజనాన్ని సంతృప్తిపరచడం ఆ భగవంతుడికి కూడా సాధ్యంకాదని తెల్సుకున్నాడు

ఎలాగైతేనేం విశాలాక్షి రెండేళ్ళ తర్వాత ఆరోగ్యవంతురాలై ఇంటికి వచ్చింది ఆ మిల్లు పోవడం, భార్య అనారోగ్యం, ఇంటివద్ద పిల్లల్ని చూడడానికి ఏర్పాటుచేసిన మనుష్యుల ఖర్చు, ఇంటి ఖర్చులు అన్నీ కలసి తడిసి మోపెడై భూషణం నెత్తిన భారంగానే పడ్డాయి తను ఈ రెండేళ్ళలో స్వయంగా చూసుకోకపోవడంతో వ్యాపారం అంత బాగా సాగలేదు ఎవరికి చిక్కిన ముక్కను వారు కొరకనారంభించేరు

భూషణం మళ్ళీ గద్దెక్కి స్వయంగా వ్యాపారం చూసుకుని మళ్ళీ దాన్ని ఓ రీతిలో పెట్టనారంభించేడు ఇంటి ఖర్చులను తగ్గించేడు రాబడికి సరిపోయేటట్లు లంకలాంటి ఆ భవనం తోటను చూసుకునేందుకు ఆరుగురు సేవకులు వుండేవారు. ఇంటి పనులు చూడడానికి ఓ ఆడమనిషిని, బయట పనులు చెయ్యడానికి ఓ మగ నౌఖరును వుంచి మిగతావారిని తీసేసేడు

రోజులు మారిపోయేయి వ్యాపారం మునుపంత లాభకరంగాలేదు గవర్నమెంటు విధిస్తున్న నియమాలు, నిబంధనలు రోజు రోజుకి మారిపోతున్నాయి తరువాత మార్కెట్టులో పోటీ కూడా ఎక్కువైపోయింది లాభాలు తగ్గజొచ్చాయి అంతా స్వయంగా చూసుకుంటేగాని ఏ పని జరగడంలేదు

''అయ్యగారూ ! మార్కెట్టు మందకొడిగా వుంది పైగా రమణయ్యసెట్టి నాలుగు లక్షలు ఈ వ్యాపారంలో దించి సరకును కాస్త లాభానికే అమ్మేస్తున్నాడు, డబ్బు త్వరగా తిరగాలని. మనం, మనలాంటి ఇతర చిన్న టోకు వ్యాపారులు రమణయ్యసెట్టి ముందు, బనారసిలాల్ ముందు నిలవడం కష్టం మీరొకసారి ఛాంబర్ ఆఫ్ కామర్సులో ఈ పోటీ గురించి చెప్పాలి ఆ ప్రెసిడెంటు బంగారురాజుగారిచేత రమణయ్య గారికి, బనారసిలాల్‌కి చెప్పించాలి, ఇష్టమొచ్చిన ధరలకు అమ్మి చిన్న వర్తకులకు నష్టం కలిగించవద్దని,'' అని పెద్దగుమస్తా భూషణంకు విన్నవించుకున్నాడు

మరునాడు భూషణం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంటుకు ఫిర్యాదు చేసేడు అతడు సభ్యుల సమావేశం పెట్టి ఆ విషయం ప్రస్తావనకు తెచ్చేడు


''మేమేం చేస్తామండి గవర్నమెంటు ఆంక్షలు మీకు తెల్సుకదా ఏమాత్రం ధరలు ఎక్కువైనా కలెక్టరుగారు పెద్ద వర్తకులమీదే విరుచుకుపడుతున్నారు మాకుమాత్రం ఎక్కువ లాభాలు వస్తే చేదా, తక్కువ లాభాలతో సర్దుకోవడానికి ? ఆదేంకాదు ఈరోజుల్లో బియ్యం, పప్పులు, నూనె వ్యాపారమంత పాడువ్యాపారం మరొకటిలేదు నాణ్యమైన సరకును అమ్మాలి, కల్తీ వుండకూడదు, ధర చాలా తక్కువవుండాలి గవర్నమెంటు అధికారులంతా మనకి మొగుళ్ళేకదా ఆ మునిసిపాల్టీవారు, సివిల్ సప్లయిస్‌వారు, తూకాల ఇన్‌స్పెక్టర్లు, సేల్సుటాక్సువాళ్ళు, క్వాలిటీ కంట్రోల్ ఇన్‌స్పెక్టరు ఒకరేమిటి ఆఖరికి ఊనుపోకపోతే వీధిని పోయే ఏ పోలీసువాడైనా మామీద సవారేకదా ! ఇన్ని ఇబ్బందులు మాకుంటుంటే మధ్యన ఈ చిన్నవర్తకుల బెడదొకటి బంగార్రాజుగారూ ఏమిచెయ్యాలో మీరే సెలవియ్యండి,'' అని రమణయ్యసెట్టి చిరాకు పడ్డాడు

ఆఖరికి తర్జనభర్జనలయ్యేక వివిధమైన వస్తువులకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ధరల్ని నిర్ణయించింది - కాని ఆ ధరలు బనారసిలాల్, రమణయ్యసెట్టిలాంటి పెద్ద వర్తకులకు అనుకూలంగా వున్నట్లు, భూషణంలాంటి చిన్న టోకు వ్యాపారులు భావించేరు పైగా గవర్నమెంటు అధికారుల తనిఖీలు ఎక్కువకాజొచ్చాయి. ఎప్పుడు ఏ కారణంచేతనైన జైలుకు పోవాలేమోనన్న భయం భూషణంను పట్టుకుంది

''విశాలా ! లక్ష్మి నిలకడగ వుండదు రెండు తరాలు మా ఇంట్లో లక్ష్మీదేవి కళకళలాడుతూ వుండేది మా తండ్రిగారు పోగానే లక్ష్మీదేవికి ఈ ఇంటిమీద మోహంమొత్తి వెళ్ళిపోతూంది ఆవిడ పూర్తిగా వెళ్ళిపోకుండా చేసిన ప్రయత్నం అంతగా ఫలించడంలేదు ఆమధ్య శోభనాద్రిగారిని నూనె కల్తీగావుందని అరెస్టుచేసేరు శోభనాద్రి గారికి ఆ కల్తీ సంగతేమీ తెలియదు అతడు ఎక్కడనుంచో ఎంద డబ్బాలను తెప్పించేడు కల్తీ జరిగుంటే ఆ నూనె మిల్లులోనే జరిగుండాలి రోజులలాగున్నాయి ప్రభుత్వోద్యోగులకు లంచాలిచ్చుకుంటూ ఎన్నాళ్ళిల దిన దిన గండంగా బతుకగలం ? అందులో లాభాలు అంతగాలేని ఈ వ్యాపారం మానేసి ఏ ఇబ్బందీలేని బట్టల వ్యాపారం పెడ్దామనుకుంటున్నాను నీ సలహా ఏమిటో చెప్పు''

విశాలాక్షికి అంతా అయోమయంగా ఉంది ఆ మిల్లు తగలడిందగ్గర్నుండి వాళ్ళ దశ తిరిగిపోయిందని ఆమెకు తెల్సు

''మీ ఊహ బాగానే ఉందిగాని బట్టల వ్యాపారంలోని ఇబ్బందులేమిటో ఎవరితోనైనా మాట్లాడిచూడండి నేను విన్నదేమంటే ఆ వ్యాపారంలో మదుపు ఎక్కువగా వుండాలని — మరి మీ దగ్గరంత డబ్బు ఉందా అని !''



విజయవాడలో జనవరి 7, 8 తేదీలలో జరిగిన ''నవభారతి'' సాహిత్య వేదికపై రెండవరోజున అధ్యక్షత వహించిన శ్రీ జి భాను ప్రసంగిస్తున్న దృశ్యం. వేదికపై శ్రీయుతులు భండారు సదాశివరావు, కె వి. గోపాలస్వామి, డా పెళ్లకూరు జయప్రద.

జీవిత మాధుర్యం

"ఇప్పుడు నా వ్యాపారంలో సుమారు ఒక లక్ష రూపాయలు తిరుగుతూంది అదిపెట్టి బట్టల వ్యాపారంలోకి దిగుతాను అది చాలకపోతే అప్పుడు చూద్దాం."

ఓ మంచి రోజు చూసుకుని బట్టల వ్యాపారం ప్రారంభించేడు 'విశాలాక్షి టెక్స్టయిల్స్' అన్న సంస్థ పేరుతో మునుపున్న రాజా అండ్ కంపెనీ అపరాల వ్యాపారాన్ని మానుకున్నాడు ఇద్దరు గుమస్తాలను మాత్రం బట్టలకొట్టులో ఉంచేడు పెద్ద గుమస్తా, తను వెళ్ళి చాల రకాల మిల్లు బట్టలను కొనితెచ్చేవారు. చుట్టుపక్కల గ్రామాల చిన్న వర్తకులు వచ్చి బట్టల్ని కొనుక్కుని పోతుండేవారు ఈ బట్టల వ్యాపారంలో లాభాల మాట ఎలా ఉన్నా మునిసిపాలిటీవారి బాధగాని, ప్రభుత్వ అధికారుల తరచు తనిఖీలుగాని లేవు బ్రతుకు కొంత హాయిగానే ఉంది. బెంగుళూరు, కంచి, ధర్మవరం వెళ్ళి సిల్కు బట్టలు, పట్టు బట్టలు కొనితెచ్చేవాడు భూషణం. ఒక్కొక్కప్పుడు నమ్మకస్తుడైన పెద్ద గుమస్తాను పంపేవాడు కొత్తలో లాభాలు బాగానే వచ్చేయి, గాని బట్టల వ్యాపారంకు లక్ష రూపాయలు చాలటంలేదు కొట్టుకు వచ్చేవారు కోరినన్ని రకాల్ని ఇవ్వలేక పోతుండేవాడు భూషణం. అందువల్ల మరో లక్ష రూపాయల్ని ఓ మారువాడీనుండి అప్పుగా తెచ్చేడు

కొన్నాళ్ళకు ప్రజల్లో నూలు బట్టలమీద ఆసక్తి తగ్గిపోయి, టెర్లిన్ బట్టలమీద మోజు పెరిగింది దాంతో పాతికవేలవరకు నూలుబట్టలు చెల్లక కొట్టుమూలకుడమయిపోయేయి పూర్తిగా నష్టపోకుండా ఉండేందుకు వాటిని సగానికి సగం ధరకు అమ్మకోవలసివచ్చింది టెర్లిన్, సిల్కు బట్టల్లో ఓ ప్రమాదం ఉంది అతిత్వరగా చెల్లకపోతే చిన్న పురుగులు పోగుల్ని తినేసి చిన్న చిన్న కన్నాలు పెట్టిపోతాయి బట్టల్ని రక్షించ డానికని కొట్టును ఓ ఎనిమిది వేలు పెట్టి లేమినేటెడ్ పిట్లను అమర్చి, తడి తగలకుండ పొడిగా షాపు పరిసరాల్నుంచి బాధపడవలసివచ్చింది.

భూషణం పిల్లలు ఎదుగుతున్నారు. ఇంటి అవసరాలు ఎక్కువకాజొచ్చేయి. వేరేగా బ్యాంకులో డబ్బు లేదు ఉన్న డబ్బంతా వ్యాపారంలో ఉంచి ఎప్పటిదాంట్లో ఇంటి కోసం వాడుతుండేవాడు తరువాత మారువాడీ వడ్డీకూడా చాల ఎక్కువ లాభాలలో మూడోవాగం వడ్డీక్రింద పోయేది

ఇలా ఓ అయిదేళ్ళు గడిచేసరికి అప్పు ఇచ్చిన మారువాడి వర్తకుడు ఆరోగ్యం పూర్తిగా చెడి వ్యాపారాన్ని ఎత్తిపెట్టి రాజస్థాన్ పోదామని నిర్ణయించుకుని తనిచ్చిన లక్షరూపాయల్ని తిరిగి ఇచ్చేయమని వత్తిడిచేయడం మొదలెట్టేడు దాంతో వున్న సరుకుని అమ్మేసి, కొత్తసరుకుని మరి కొనక లక్షరూపాయల్ని మూడు నెలల్లో తిరిగి తీర్చేసేడు భూషణం మర్యాదగల కుటుంబం నుండి వచ్చినవాడు అతడి తండ్రి • రాజులా బ్రతికేడు అందుకే అప్పులవాడు తన డబ్బును తిరిగి ఇవ్వమని గట్టిగా అడగగానే మరి మాటపడడం ఇష్టంలేక సరకుని అమ్మేసి అప్పు తీర్చేసేడు. తరువాత మిగిలిన సరకును చూసుకుంటే నలభైవేలు విలువచేసే బట్టలే వున్నాయి ఇంటి ఖర్చు, టాక్సులు, వడ్డీలు, వ్యాపారపు ఖర్చులు, పాడైన బట్టల్ని తక్కువ ధరకు అమ్ముకోడంవల్ల వచ్చిన నష్టాలు అన్నీ కలసి వ్యాపారాన్ని ఆ స్థితికి తెచ్చేయి

ఆ నలభైవేలతో బట్టల వ్యాపారం చెయ్యడం దుర్లభమైపోయింది. బజారులో కాలు నిలదొక్కు కోవాలంటే ఆ డబ్బు చాలడంలేదు. అదేమి దుర్దినాలోగాని రాజభూషణంకు మార్కెట్టులో పరపతి తగ్గిపోయింది. డబ్బున్నవాడికే మార్కెట్టులో డబ్బు పుడుతుంది పైగా తను పనిలోంచి తీసివేసిన ఆ మిల్లుల యజమానులు, సినిమా మేనేజరు రామలింగయ్య కత్తికట్టి భూషణంపై దుష్ప్రచారం చేస్తుండేవారు. భూషణం అప్పుల్లో మునిగి తేలుతున్నాడని ప్రచారం చేసేవారు ఈ ప్రచారంతో వ్యాపారం దెబ్బతినడమే కాదు, పరపతి పోయింది. దాంతో ఆ బట్టల వ్యాపారం దెబ్బతిన్నది.

గుమస్తాల జీతం, దుకాణం ఖర్చులు భరించలేక ఆ వ్యాపారం ఎత్తిపెట్టేసి. ఓ డ్రయివరు సలహాపైన నలభైవేలకు ఓ లారీ అమ్మవస్తే కొన్నాడు. క్రమేపీ తెలియ వచ్చిందేమంటే—లాభాలుమాట దేముడెరుగు, వచ్చిన రాబడి లారీ మరమ్మత్తులకు, పెట్రోలు ఖర్చులకు సరిపోయేదికాదు. పైగా లారీడ్రయివరు ఒక్కొక్కప్పుడు తిరుగు ప్రయాణంలో సరకుని దొంగతనంగా ఎత్తుకుని ఆ కిరాయిని తినేసి యజమానికి ఖాళీ లారీ తిరిగొచ్చిందని చెప్పేవాడు లారీ రెండేళ్ళు తిరిగేసరికి దానికోసం చేసిన అప్పుల్ని తీర్చడానికి లారీని అమ్ముకున్నా అవి పూర్తిగా తీరలేదు.

తరువాత భూషణం మరీ ఇబ్బందుల్లో పడ్డాడు ఇంట్లో వున్న పని మనుష్యులిద్దర్నీ పని మానిపించేసేడు. గిన్నెలు కూడ భార్య విశాలాక్షి కడుక్కోవల్సివచ్చింది. ఇల్లు, తోట పాడయిపోతున్నాయి, సరైన కాలంలో మరమ్మత్తులులేక. తోటచుట్టూ వున్న గోడ చాలా మటుకు శిధిలమైపోయింది తరువాత వేయించిన కంచె వానలకు తడిసి, గాలికి పడిపోయి నాశనమైంది. పశువులు యధేచ్ఛగ తోటలో తిరిగి తోటను ధ్వంసంచేసేయి. మేడ వెనుకభాగం మెల్లమెల్లగా కూలగారంభించింది.

ఇంటి ఖర్చులను భరించలేక ఆడపిల్లల్ని ఇంటరయేక మానిపించేసేడు అమ్మాయి పెద్దదై ఎదిగిపోయేరు అమ్మాయి లావణ్య పెళ్ళీడుకి వచ్చింది భూషణంకు అదో చింత పట్టుకుంది. ఎక్కడెక్కడికో తిరిగి కొన్ని సంబంధాలు తెచ్చేడు పెండ్లివారు ఊళ్లో కాలు మోపగానే వాళ్ళకు భూషణం స్థితిగతులు సమగ్రంగా తెల్సిపోయేవి పైగా వాళ్ళడిగిన కట్నం కానుకలు ఇచ్చే స్థితిలో భూషణం లేడాయె అందుకే ఏ సంబంధం కలిసి రాలేదు

తరువాత భూషణం ఆ ఇంటిమీద, ఆ తోట మీద అప్పులు తేవడం మొదలెట్టేడు అలా వాటిమీద ఓ ముప్పైవేలు తెచ్చేడు. ఆ అప్పు కూడా పై ఊరికి వెళ్ళి ఇల్లు తనఖాపెట్టి రహస్యంగా తెచ్చేడు, కాస్త ఆదరువు నిలబెట్టు కునేందుకు ఆ డబ్బుతో ఓ ఫాన్సీ షాపు పెట్టు కున్నాడు సబ్బులు, పౌడరు టిన్నులు, వాసన నూనెలు ఇత్యాదివి అమ్ముతుండేవాడు ఒకప్పుడు లక్షాధికారైన రాజభూషణం ఈ ఫాన్సీ షాపులో లాభం శాతం బహుకొద్ది ఆ లాభాలు ఇంటి ఖర్చులకే సరిపోయేవికావు. తేలలేక, మునగలేక ఎలాగో జీవితాన్ని నెట్టుకొచ్చేవాడు ఇంట్లో బీదరికం తాండవిస్తూంది ఊళ్లో చిల్లరమల్లర అప్పులు క్రమేపి వృద్ధికాజొచ్చాయి

మూడేండ్లు ఎలాగో జీవితాన్ని గడిపేడు. ఈలోగా సంసారపు ఖర్చులే అతడి దుకాణాన్ని తినేసేయి అక్కడికది అత్తెసరైపోయింది. ఆఖరికి రెండు నెలల షాపు అద్దె బాకీపడి, అద్దె ఇవ్వలేక ఆ షాపులోని ఫర్నిచర్ని ఆ ఇంటి యజమానికి వదిలేసి ముఖం చెల్లక అటువైపుకు వెళ్ళడం మానుకున్నాడు భూషణం

భూషణంకు ఏమి చెయ్యడానికీ పాలుపోడం లేదు ఆఖరికి ఆ స్థితిలో సలహా ఇచ్చేవాళ్ళు కరువైపోయేరు మరే వ్యాపారం చెయ్యడానికి తోచలేదు ఏ వ్యాపారానికైన పుష్కలంగా డబ్బు ఉండాలి డబ్బు డబ్బును రాబట్టుతుంది ఆఖరికి తెచ్చిన డబ్బుకు వడ్డీలు కట్టుకునేసరికి తల ప్రాణం తోకకు వస్తూంది — మరి ఇల్లు గడవడం ఎలా ?

భూషణం మెల్లమెల్లగా విశాలాక్షి నగలను కరిగించడం మొదలెట్టేడు. విశాలాక్షి ప్రోద్బలం వల్ల తన ఆత్మగౌరవాన్ని చంపుకుని ఛాంబర్ ఆఫ్ కామర్సు ప్రెసిడెంటు బంగారు రాజుగార్ని కలసేడు

"అయ్యా! మా తండ్రిగారి ప్రఖ్యాతి మీకు తెలియనిదికాదు. ఒకప్పుడు ఈ పట్టణానికి మకుటంలేని రాజులా ఉండేవారు మా నాన్నగారు. ఆయన ఎన్నో దానధర్మాలు చేసేరు పైగా ఇబ్బందుల్లో ఉన్న ఎంతోమంది చిన్న చిన్న వ్యాపారుల్ని చేయూతనిచ్చి ఆదుకున్నారు. ఆయన పోయేక నేను ఆ అడుగుజాడల్లో నడవడానికి నా శాయశక్తులా ప్రయత్నించేను కాని కాలం, ఖర్మం కలిసిరాక నేను దిగజారిపోయేను ఇప్పుడు నా స్థితి ఏమీ బాగులేదు నాకిప్పుడు ఏ వ్యాపారం లేదు అప్పు అంతకన్నా లేనట్లే ఎందుకంటే ఆ ఇంటిమీద, తోటమీద అప్పులున్నాయి

[34 వ పేజీ చూడండి]

పెరుగుతున్న సంవత్సరాలు
కాల్షియం-శాండోజ్
సంవత్సరాలు








పాప పుట్టక ముందు నుంచే, పాప యొక్క పళ్ళూ ఎముకలూ రూపొందటం మొదలెడతాయి పసిదనం నుంచీ, పెరిగే వయస్సులో అంతా కూడా కాల్షియం ఎంతో కీలకమైనది

మీ పాపకి గనక, పెరుగుతూన్న ఏ దశలోనైనా సరే, అవసరమైనంత కాల్షియం లభించకపోతే, తరవాత ఎంత యిచ్చినా ప్రయోజనం ఉండదు అందుకే నేడే మీ పాపకు కాల్షియం-శాండోజ్ యివ్వడం మొదలెట్టండి రోజుకు నాలుగు కాల్షియం-శాండోజ్ బిళ్ళలు గనక యిస్తే, అవి పెరిగే దశలోని ఆ ఏళ్ళలో అత్యవసరమైన కాల్షియంను సమకూర్చి, గట్టిపళ్ళనూ, పటిష్టమైన ఎముకలనూ రూపొందిస్తాయి విటమిన్ సి, డి మరియు బి^{12}తో పటిష్టం చేయబడిన కాల్షియం-శాండోజ్ బిళ్ళల్లో, పిల్లలకి యిష్టమయ్యే రుచిగల వెనిలా సువాసన ఉంది

కాల్షియం-శాండోజ్ స్విట్జర్‌లాండ్‌లోని శాండోజ్ వారు రూపొందించినది, ప్రపంచంలోని అత్యుత్తమమైన కాల్షియం

ఇప్పుడు అమోఘమైన కొత్త ప్యాక్‌లో దొరుకుతోంది. ఎక్కువ ధర పెట్టకుండానే.



కాల్షియం-శాండోజ్®
గట్టిపళ్ళు, పటిష్టమైన ఎముకల కోసం

SANDOZ

daCunha/CS/26 TEL



'హేమా హేమీలు'లో నాగేశ్వరరావు, జరీనా

సినిమాషి

"కలియుగ మహాభారతం"లో పాత్రలు, పరిచయాలు

శ్రీ సత్యం ఎంటర్‌ప్రైజస్‌వారి సినిమా స్కోప్ వర్ణచిత్రం "కలియుగ మహాభారతం" లోని పాత్రలను గూర్చి క్లుప్తంగా తెల్సుకుందాం

చక్రవర్తి భారతంలో దుర్యోధనుడికి, "కలియుగ మహాభారతం" లో చక్రవర్తికి చాలా పోలికలున్నాయి. ఇద్దరూ అభిమానధనులే ఇద్దరూ ప్రతీకార వాంఛితులే చక్రవర్తిగా నూతన్‌ప్రసాద్ నటించారు

ధర్మారావు ధర్మరాజుకి, ధర్మారావుకి దగ్గర సంబంధం వుంది ఇద్దరూ శాంత మూర్తులే ఇద్దరూ సమతాభావకులే ధర్మారావుగా హరిబాబు నటించారు

అర్జునరావు : అర్జునుడికి, అర్జునరావుకు కొన్ని విషయాల్లో పొత్తు కుదిరింది అగ్రజుడి మాటకు కట్టుబడినవారు ఇద్దరూ అర్జునరావుగా నర్సింహరాజు నటించారు

భీమయ్య . భీముడికి, భీమయ్యకు కాస్ట్యూమ్స్‌లోనే డిఫరెన్స్. కారెక్టర్ ఒకటే. భీమయ్యగా యం రంగారావు నటించారు.

దాసు · శకుని, దాసు ఒకే జాతి అతి తెలివితేటలతో అవతలవాళ్లను బోల్తా కొట్టించడంలో వుద్దండులు ఇద్దరూ ఎత్తులు, జిత్తులు కుయుక్తులు వారి సుగుణాలు దాసుగా పి యల్ నారాయణ నటించారు

ఇంద్రయ్య ధృతరాష్ట్రుడి సాంఘిక స్వరూపమే ఇంద్రయ్య పైకి పాండవులకు మేలు చేయాలని వున్నా, లోలోపల తనయులమీదే ఆపేక్ష ధృతరాష్ట్రుడికి. ఇంద్రయ్య కూడా ఆ టైపే. ఇంద్రయ్యగా వంకాయల సత్యనారాయణ నటించారు

కేశవులు కర్ణుడు, కేశవులు వుప్పుతిన్న యజమానికి ముప్పుచేయని బుద్ధిమంతులు నేస్తంకోసం నిండు ప్రాణాన్ని కూడా ఇవ్వగల ధైర్యవంతులు కేశవులుగా సత్యేంద్రకుమార్ నటించారు

లక్ష్మి "పాంచాలి" మాత్రం కాదు అర్జునరావు సపత్ని ఒకవిధంగా చక్రవర్తితో ప్రతీకార వాంఛను రగిలించిన మగువ గుణవతి, అభిమానవతి లక్ష్మిగా మాధవి నటించింది

చిత్రంలో మరొక ముఖ్యపాత్రను కె. విజయ పోషించింది. ధర్మాన్ని, న్యాయాన్ని సమర్థించే పాత్ర అది

శ్రీ హనుమాన్ ప్రసాద్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తయారైన ఈ చిత్రానికి శ్రీ జి సత్యనారాయణ నిర్మాత. పరుచూరి (చలిచీమలు ఫేం) కథ, మాటలను, సత్యం సంగీతాన్ని, లక్ష్మణ్‌గోరే ఛాయాగ్రహణాన్ని, రామచంద్ర కళను, నాయని మహేశ్వరరావు కూర్పును, ఈశ్వరరెడ్డి సహకార దర్శకత్వమును సమకూర్చారు

శివాజీతో జయసుధ నటిస్తున్న తమిళ చిత్రం

తెలుగులో "నెంబర్ వన్" నాయికగా విజయ విహారం చేస్తున్న "నవరస నటి" కుమారి జయసుధ... కొత్త సంవత్సరంలో తమిళరంగంలో తమిళ "నటసామ్రాట్" శ్రీ శివాజీతో నటించే అవకాశాన్ని. మన రాజేంద్రప్రసాద్‌గారు కల్పించారు.

మూడు సంవత్సరాల తరువాత, జయసుధ తమిళరంగ ప్రవేశం, యిప్పటున్న (తమిళ చిత్ర నాయికలు) కొందరికి ఈర్ష్యను కలిగించక మానదు.

శ్రీ వి బి. రాజేంద్రప్రసాద్ తమిళంలో రూపొందిస్తున్న "పట్టా కత్తి భైరవన్" చిత్రంలో కృష్ణంరాజు ధరించిన రుద్రయ్య వేషాన్ని శ్రీ శివాజీ పోషించ, జయసుధ ఆయన ప్రేయసిగా, శ్రీదేవి ఆయన సహోదరిగా నటిస్తున్నారు



ఇది కథ కాదు'లో జయసుధ, కమల్‌హాసన్

శేషాలు

తెలుగు చిత్రం "ముద్దుల కొడుకు" పూర్తి కాగానే.. తమిళం ప్రారంభమవుతుంది అన్నారు, జగపతి అధినేత

జగపతివారి పంచ రతనాలు

జగపతి సంస్థ నిర్మిస్తున్న చిత్రానికి యీ పేరు పెట్టారేమోనని పాఠకులకు సంశయం ఏర్పడవచ్చు కాని, నేను వ్రాస్తున్నది "ముద్దుల కొడుకు" వర్ణ చిత్రంలో శ్రీ వేటూరి, మహదేవన్ సృష్టించిన పాటలను గూర్చి

జనవరి తొలిరోజున శ్రీ రాజేంద్రప్రసాద్ తమ చిత్రంలోని అయిదు పాటలను వినిపించారు "హాయిని గొలిపింది, బలేబాగుంది, శ్రోతలకు మళ్లీ మళ్లీ వినాలనిపిస్తుంది" అని, ఆయనతో అన్నాను.

"దసరా బుల్లోడు' చిత్రం తరువాత, జగపతి ఎన్నాళ్ల నుంచి వస్తున్న "పంచరతనాలు"గా, బాలు .. సుశీలగార్లు పాడిన పాటలను ప్రేక్షకులు అంగీకరిస్తారు

జనవరి ఏడువ ప్రారంభమైన "ముద్దుల కొడుకు" వర్ణ చిత్రంలో అక్కినేని, జయసుధ, శ్రీదేవి, మురళీమోహన్, రాజబాబు, గుమ్మడి, పల్లవి, కె వి చలం, జయమాలిని ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు అన్ని హంగులూ వున్న "ముద్దుల కొడుకు" చిత్రానికి సత్యానంద్... మహదేవన్.. వేటూరి...సెల్వరాజ్... కృష్ణారావు, సంజీవి...ధర్మరాజ్ ముఖ్య సాంకేతికసారధులు

ప్రేక్షకులకు రాజేంద్రప్రసాద్ కృతజ్ఞతి

తనపై అవ్యాజానురాగ బంధాన్ని పెంచుకుని. . జగపతి సంస్థనుంచి మాణిక్యాలను ఎదురు చూస్తున్న లక్షలాది ప్రేక్షకులకు . శ్రీ రాజేంద్ర ప్రసాద్ "ముద్దుల కొడుకు" చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

"రామకృష్ణులు" చిత్రంపై వచ్చిన విమర్శలను, జగపతి అధినేత అంగీకరించి. చిత్రానికి వసూళ్ళ విజయాన్ని యిచ్చిన ప్రేక్షక ప్రేమికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను పత్రికా ముఖంగా అందిస్తున్నారు

"దసరా బుల్లోడు, ఆస్తిపరులు, అంతస్తులు, అన్నపూర్ణ" లెవల్‌లో ముద్దుల కొడుకు చిత్రాన్ని రూపొందించనున్నట్లు, ప్రేక్షకులకు శ్రీ రాజేంద్రప్రసాద్ హామీ యిస్తున్నారు

"మనసు మంచిది... అందుకే ఆయనకు శుభమే జరుగుతూ వుంది." ఈ మాటలు నావి కావు ప్రేక్షకులు చెప్పినవి.

రెండవ కృష్ణుడికి రెండవ దశ

కృష్ణ పాత్రలో నెంబర్ వన్ స్థానం నటరత్నగారిది ఆ పాత్రను చాలామంది పోషించి, రాణించలేకపోయారు

రెండవ కృష్ణుడు అంటే, మనకు కనిపించేది ఒక్క రామకృష్ణ మాత్రమే

"నోము, అమ్మాయిల శపథం, అల్లుడొచ్చాడు" చిత్రాలప్పుడు రాజయోగాన్ని . శ్రీ రామకృష్ణ అనుభవించారు

ఇటీవల ఆయనపై పరిశ్రమ ఎందుకు సీతకన్ను వేసిందో, మరి.

రెండవ కృష్ణుడు శ్రీ రామకృష్ణకు రెండవ దశ ప్రారంభమైంది

శ్రీ రామానాయుడు తన ఆధ్వర్యంలో శ్రీ వాసు దర్శకత్వంలో ప్రారంభిస్తున్న "ఒక వల్లని రాత్రి" వర్ణ చిత్రంలో రామకృష్ణకు కథానాయకుడి వేషం రావడం, అదృష్టయోగాన్ని సూచిస్తున్నది.

మాడరన్ థియేటర్స్ రెండు భాషలలో నిర్మిస్తున్న చిత్రం, శ్రీ కె. కామేశ్వరరావు చిత్రీకరణలో ప్రారంభమైన "వినాయక విజయం" చిత్రం, మహీజా ప్రకాశరావుగారి కొత్త చిత్రం, జి. వి. ఆర్ పిక్చర్స్ నిర్మిస్తున్న 'రామదండు' చిత్రం... యిప్పుడు రామకృష్ణ చేస్తున్న చిత్రాలు.



'కెప్టెన్ కృష్ణ'లో శ్రీప్రియ

వెంకటకృష్ణా ఫిలిమ్స్ "ప్రొడక్షన్ నెం. 1"

జనవరి 1 న సాంగ్ రికార్డింగ్‌తో శ్రీకారం చుట్టుకుంది ఆరోజు రెండు పాటలను రికార్డ్ చేశారు వేటూరి వ్రాసిన ఆ రెండు పాటలను ఒకటి జానకి, మరొకటి విజయలక్ష్మీశర్మ, రమణ కలసి పాడారు శ్రీ హనుమాన్‌ప్రసాద్ దర్శకత్వంలో జనవరి 14 నుంచి ఖమ్మం, కిన్నెరసాని ప్రాంతాలలో షూటింగ్ జరుపుకునే ఈ చిత్రానికి శ్రీ యస్ ఆర్ వేజెళ్ల స్క్రీన్‌ప్లేను, శ్రీ పరుచూరి మాటలను, శ్రీ శ్రీధర్ కథను, శ్రీ సత్యం సంగీతాన్ని, శ్రీ లక్ష్మణ్‌గోరే ఛాయను, శ్రీ చంద్ర కళను శ్రీ ఈశ్వరరెడ్డి సహకార దర్శకత్వమును, శ్రీ సత్యనారాయణరాజు నిర్మాణతను సమకూరుస్తున్నారు

సినిమా

"ఈ మా తొలి చిత్రంలో ఒక కొత్త విలన్‌ను, ఒక కొత్త యువ నటిని, ఏ వి. నర్సింహారావు అనే కొత్త గాయకుడ్ని పరిచయం చేస్తున్నాము" అన్నారు చిత్ర నిర్మాతలు శ్రీ వి. వి అప్పారావు, శ్రీ సి హెచ్. కృష్ణమూర్తి, శ్రీ పాటిబండ్ల స్వరాజ్యలక్ష్మి.

బ్లాక్ అండ్ వైట్‌లో తయారయ్యే ఈ చిత్రంలో సత్యేంద్రకుమార్, నూతన్‌ప్రసాద్, పి యల్ నారాయణ, రూప, మంజుభార్గవి ఇంతవరకూ ఎన్నికైన తారాగణం.

"ఎవడబ్బ సొమ్ము" ప్రోగ్రెస్ రిపోర్ట్

హీరో కృష్ణ డైనమిక్ క్యారెక్టర్‌ను పోషిస్తున్న సురేంద్ర ఆర్ట్ పిక్చర్స్‌వారి "ఎవడబ్బ సొమ్ము" స్కోప్ వర్ణ చిత్రం చాలావరకు పూర్తయింది చిత్రంలోని ఆరు పాటల్లో నాల్గు చిత్రీకరించడం జరిగింది మిగిలిన రెండు పాటలను కృష్ణ, శ్రీప్రియ, ఈశ్వరరావు, కవితలతో ఊటీలో చిత్రీకరించడానికి ఆలోచిస్తున్నట్లు దర్శకుడు శ్రీ కె యస్ ఆర్ దాస్ తెలిపారు ఇటీవలె 60 వేలు ఖర్చుపెట్టి జయమాలిని డాన్స్ ఒకటి షూట్ చేశారు లక్ష రూపాయలు ఖర్చుపెట్టి క్లైమాక్స్ షూట్ చేయాలనుకుంటున్నారు "క్లైమాక్స్ విల్‌బి ఏ వెరైటీ ఇన్ అవర్ పిక్చర్" అన్నారు నిర్మాత ద్వయం శ్రీ సురేంద్రనాథ్‌రెడ్డి, శ్రీ నారాయణమూర్తి

మోహన్‌బాబు సంతోషం - బాధ

"ప్రముఖ దర్శకుడు శ్రీ బాపు లండన్ వెళ్లిరావడం, ఇటీవల వారికి సన్మానం జరగడంపట్ల అమితంగా సంతోషం కనపర్చినవాళ్ళల్లో నేను ఒకడ్ని. ఎందుకంటే నేను అభిమానించే దర్శకుల్లో వారూ ఒకరు కానీ ఒక విషయం తలచుకుంటే మాత్రం బాధ గల్గింది నాకు బాధ ఎందుకు అని అడగరేం, పాశ్చాత్యదేశ ప్రశంసలందుకున్న మా బాపుగారికి జరిగిన సన్మానంలో పాలుపంచుకుని, కళ్లారా దాన్ని చూడలేకపోయాననే అది బాధగా వుంది" అన్నారు టిపికల్ విలన్ మోహన్‌బాబు.

ఇది విన్నారా?

★ నేడు హిందీలో అధికంగా డబ్బు తీసుకునే విలన్ అంజాద్‌ఖాన్ రెండు షిఫ్టులు పైన పనిచేయడట అంజాద్. చాలా చిత్రాలను రిజెక్ట్ చేసాడట "బుక్‌డ్. బిజీ" అనే వాక్యాలతో నిర్మాతల్ని తృప్తిపరచే అంజాద్, గ్లూకోస్ బిస్కెట్‌వాళ్ళ ప్రచారంకోసం మాత్రం ఓ చిన్న చిత్రంలో నటించాడట. బిజీ అంజాద్, లక్షలు డిమాండ్‌చేసే అంజాద్, గ్లూకోస్‌వాళ్లకుమాత్రం కాల్‌షీట్ ఏ బేసిస్‌మీద ఇచ్చాడో! ఏమిటీ పక్షపాతం ?


★ వి నిర్మలకు పెళ్లంట. మిస్ వెన్నిరాడై నిర్మలకు త్వరలో పెళ్లంట. సింగపూర్‌లో వున్న పెద్ద హోటల్ యజమానికి, వెన్నిరాడై నిర్మలకు మధ్య ప్రేమపుట్టిందని, పెండ్లి జరుగబోతూందని పరిశ్రమలో గుసగుసలు బయల్దేరాయి

★ ప్రముఖ హాలీవుడ్ డైరెక్టర్, "షాలిమార్" చిత్ర దర్శకుడు శ్రీ కృష్ణషా తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం జి ఆర్ జీవిత చరిత్రను చిత్రంగా నిర్మించడానికి ఆలోచిస్తున్నట్లు రూఢిగా తెలుస్తోంది స్వదేశంలో ఎవ్వరికీ రాని ఈ అయిడియా ఒక హాలీవుడ్ డైరెక్టర్‌కు వచ్చిందంటే "వాద్దియార్" (యం. జి ఆర్.) జీవిత చరిత్ర ఎంత మధురమో వూహించుకోవచ్చు

★ హిందీ హీరో అమితాబచన్ మద్రాసు కెప్పుడొచ్చినా, లాల్చీ, పంచెతోనే వస్తాడట హోటల్ "చోళా"లో 801 నెం. రూమ్‌లోనే బస చేస్తాడట దీని మర్మమేమి చిత్రగుప్తా ?

★ ది డైనమిక్ హీరో అమితాబచన్ ఒక చిత్రంలో నటించడానికి కొన్ని లక్షలు (సుమారు 20) డిమాండ్ చేస్తున్నాడట హిందీ గాయని లతామంగేష్కర్ ఒక పాట పాడడానికి కొన్ని వేలు (సుమారు 25) అడుగుతున్నదట మన తెలుగులో అయితే 20 లక్షలకు 5 గురు పెద్ద హీరోలను సమకూర్చుకోవచ్చు అలాగే 25 వేలకు 25 పాటలు పాడించుకోవచ్చు. ఎంత తేడా!

- శ్రీనివాస్ ★


దివ్యమైన తెలుపుకు
ఒకే దారి
క్రొత్త ఫార్ములా
డెట్
డిటర్జెంట్ ఉతికే పౌడర్
det
Greater Power
Extra Lather
Fresher Perfume
det
పోటీలేని ఉతుకు శక్తి,
అదనపు నురుగు,
తాజా సువాసన మరియు
దివ్యమైన తెలుపు!
దివ్యమైన తెలుపు,
డెట్ యొక్క తెలుపు

జి. ఏ. జి. పేజీ



'పెద్దిల్లు—చిన్నిల్లు'లో ఒక దృశ్యం

పెద్దిల్లు - చిన్నిల్లుతో వెంకట్రామయ్య పాట్లు

వెంకట్రామయ్య బరువు పెరిగినందుకు చిన్న భార్య దీప కోపం తెచ్చుకుంది. "నాకు తెలుసు మీ వేషాలు. ఇదంతా ఎవరికోసం అనుకుంటున్నారు? నాకోసమా? మీకోసమే. మీ యిష్టం తినండి. ఏం కావాలన్నా తినండి. కాని, ఒకటిమాత్రం గుర్తుంచుకోండి. నాతో మాత్రం ఎప్పుడూ బయటికి రావద్దు."

"సర్లేవే. ఏదో ఒకరోజు తప్పయిపోయిందే. పెద్దింట్లో స్పీడికూడుకి అలవాటుపడి, అలవాటుపడి — కాస్త కక్కుర్తిపడ్డాను. ఇక నచ్చినా తినను ఈసారి తింటే నీమీద ఒట్టు."

పెద్ద భార్య (ప్రభ) వుండగా చిన్నిల్లు సెటప్‌చేసి పాట్లుపడుతున్న వెంకట్రామయ్యగా దాసరి నారాయణరావు ప్రధాన పాత్ర నిర్వహిస్తూ, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ ఇంటర్నేషనల్ వారి "పెద్దిల్లు — చిన్నిల్లు" వర్ణ చిత్రానికి సత్యం సంగీత దర్శకుడు, కె. ఎస్. మణి ఛాయాగ్రాహకుడు. అసోసియేట్ డైరెక్టర్: నందం హరిశ్చంద్రరావు. శిల్పం : భాస్కరరాజు కోడైరెక్టర్: ఎన్. ఆర్. రేలంగి కూర్పు: బాలు. నిర్మాత ఎం. కె. మావుళ్ళయ్య.

కథ మారింది

"బావా, నేనొక కథను మీకు పనికొచ్చేటట్లు బ్రహ్మాండంగా రాశాను. చెప్పమంటావా ?... అనగా అనగా ఒక అమ్మాయి. ఒకడ్ని ప్రేమించి, అదృష్టం కలిసిరాక వాడికి దూరమై, మరొకడికి భార్య అవుతుంది," అని వేణు (తాండవకృష్ణ) చెప్పేసరికి "ఒరేయ్, నీకు దణ్ణం పెడతాను. సెంటిమెంటల్ కథ మానేసి, ఇక్కడ్నించి వెళ్లిపోరా!" అన్నాడు బాధగా చంద్రం (ఈశ్వరరావు).

ఇంతలో అక్కడున్న లత (కె. విజయ) కళ్ళు చెమ్మగిల్లాయి. "ఈ అసహాయురాలిని క్షమించండి," అంది.

"ఛా! నేను అంతటివాడ్ని కాదు, లతా! కాని, చిన్నప్పట్నించి అసలే బాధలతో నలిగిపోయిన ఈ నిర్భాగ్యుడ్ని ఎందుకు వంచించావో చెప్పు, లతా! ఈ ప్రాణం హాయిగా పోవాలంటే ఈ ఒక్క సాయం చెయ్, లతా! నాకెందుకు ఇలా అన్యాయం చేశావ్?" అడిగాడు చంద్రం.

"అంత మాటనకండి...చెబుతానండి. మాది రామాపురం. తండ్రిలేని నన్ను మా అమ్మ చదివించి, నర్సు ట్రెయినింగ్‌కూడా ఇప్పించింది... ఆ తర్వాత ఇంటికి వచ్చాను...అక్కడ..."అంటూ ఎలా చెప్పాలో తోచక ఆగిపోయింది లత.

"ఆ తర్వాత కథను ఫ్లాష్‌బాక్‌లో చూపిస్తాం" అన్నారు రేణుకా స్క్రీన్‌డాల్స్ వారి "కథ మారింది" చిత్ర దర్శకుడు మధు.

ఈ చిత్రం ఎక్కువ భాగం కరీంనగర్ జిల్లాలో, కరీమ్‌ాబాద్ పరిసర ప్రాంతాలలో చిత్రీకరించినట్లు తెలియజేశారు ఈ చిత్రాన్ని సమర్పించే అనంతకిషన్. సాక్షి రంగారావుతోపాటు రంగస్థలానుభవంగల కొందరు నటీనటులు పాల్గొన్న ఈ చిత్రానికి ఎల్. రాజేందర్‌రెడ్డి, పి. హనుమంతరావు నిర్మాతలు. కథ, మాటలు : ఎన్. తారకరామారావు, సంగీతం : ఎస్. రాజేశ్వర రావు. గీతాలు : ఎన్. కె. రాము. ఛాయ : శామ్యూల్. ప్రొడక్షన్ : బి. నారాయణరావు. సహకార దర్శకుడు : కె. కృష్ణమూర్తి.

రిజిష్టర్ చేయబడిన కొత్త చిత్రాల పేర్లు

సుప్రభాత్ ఆర్ట్ కంబైన్స్ "బందీ", యువ చిత్ర "రావుడు", సుచిత్ర "దయ్యం దొరికింది", శ్రీ చిత్ర ఎంటర్‌ప్రైసెస్ "జరుగుతున్న చరిత్ర", ఓపెల్ ఫిలిమ్స్ "ఆడది ఎలా బ్రతకాలి?", సాధనా మూవీస్ "అవతార పురుషుడు", చిత్ర పరిషత్ వారి "ఆకాశ గంగ" టి. జి. కె. ఫిలిమ్స్ "భీమ ప్రతిజ్ఞ" న్యూ పర్‌స్పెక్టివ్స్ "హరిజన్".

తాతినేని రామారావు దర్శకత్వంలో ఎన్. టి ఆర్.

"యమగోల" తర్వాత తాతినేని రామారావు దర్శకత్వంలో ఎన్. టి. ఆర్. పాల్గొనే చిత్రాన్ని జి. రాజేంద్రప్రసాద్ నిర్మిస్తారు. శ్రీ వెంకటేశ్వర ప్రొడక్షన్స్ పతాకంలో తయారయ్యే ఈ చిత్రంలో సత్యనారాయణ, జగ్గయ్య, గుమ్మడి, అల్లురామలింగయ్య, రావుగోపాలరావు, రాజ్‌బాబు ప్రభృతులు పాల్గొంటారు.

గత స్మృతులు

ఎ. పుండరీకాక్షయ్య నిర్మించే "మావారి మంచితనం' వర్ణచిత్రానికి ఇటీవల కొంత డబ్బింగ్ వర్క్ వీనస్ (ఇదివరకటి శోభనాచలా) స్టూడియోలో జరిగింది. చాలాకాలం తర్వాత ఆ స్టూడియోలోకి ప్రవేశించిన ఎన్. టి. ఆర్., చుట్టూ పరికించి, డైరెక్టర్ బి. యె. సుబ్బారావుతో "మనదేశం — చిత్రానికి మొట్టమొదట నేను మేకప్ వేసుకుంది ఆ గదిలో... మీ 'పల్లెటూరి పిల్ల' చిత్రం కెమెరామన్ కోట్నీస్‌గారు క్రేన్‌మీదనుంచి పడిపోయింది ఇక్కడే కదూ ?" అంటూ గుర్తు తెచ్చుకొని, "ఈ స్టూడియోలో లోగడ ఎన్నో కళాఖండాలు తయారయ్యాయి. ఆ నాడు చిత్ర నిర్మాణాన్ని ఓ తపస్సులా సాగించేవారందరూ. ఆ కాన్సన్ట్రేషన్, ఆ పర్‌ఫెక్షన్, ఆ టీమ్‌వర్క్ ఇప్పుడు అరుదు కదా ?" అన్నారు.

డైరెక్టర్ బి. యె. సుబ్బారావు కూడా ఆ ఓల్డ్ మ్యాల్ ఆఫ్ పర్‌ఫెక్షన్‌కు చెందిన వారంటూ ఇటీవల ఓ నిర్మాత తన చిత్రానికి డైరెక్షన్ చేసిపెట్టమని అడగడం విన్నాను.

మరో దర్శకుడు నటిస్తూన్న చిత్రం


ఎస్. పి. ఫిలిమ్స్ పతాకంలో కె. పి. పి. చౌదరి నిర్మించే "స్నేహమేరా జీవితం" వర్ణ చిత్రంలో డైరెక్టర్ బి. వి. ప్రసాద్ ఒక విశిష్టమైన పాత్రను ధరిస్తున్నారు. ఒక పాటను కూడా సి. నారాయణరెడ్డి, దాశరథి, కొసరాజులతో కలసి రాశారు. చాంద్ బాణీలు కూర్చిన ఆ పాటల సన్నివేశాలను ఇటీవల మినీ ఆనంద్ థియేటర్‌లో ప్రేక్షకులకు చూపించారు. ప్రభ, రమాప్రభ, సుకుమారి, రంగనాథ్, గిరిబాబు, కె. వి. చలం, సిలోన్ మనోహర్, త్యాగరాజు, బాలయ్య, రాజ్‌బాబు, ఆనందమోహన్, మల్లాది పాత్రధారులు. గోపి సంభాషణలకర్త. పి. ఎస్. ప్రకాష్ ఛాయ, కుదరవల్లి నాగేశ్వరరావు శిల్పం నిర్వహించారు. ప్రొడక్షన్ డిజైనర్, అసోసియేట్ డైరెక్టర్ : సూర్యం.

ప్రెస్టేజ్ కోసం

"ఒక హిందీ చిత్రం సంభై లక్షల రూపాయల వ్యయంతో తయారైందంటే — అందులో కనీసం లక్ష రూపాయలైనా టీ, కాఫీ ఖర్చులకే అయివుంటుంది. ఎందుకండీ గొప్పలకుపోయి తిప్పలు తెచ్చుకోడం ?" అంటాడు హిందీ చిత్ర దర్శక నిర్మాత నసీర్‌హుసేన్ ... "వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిపరుడని అంచనా వేయబడ్డ బిర్లా 'అంబాసిడర్' కారులో, 700 కోట్లు దాటిన టాటా 'ఫియెట్' కారులో తిరుగుతూంటారట. కాని, కొందరు తారలు ఇంపోర్టెడ్ కారుల్లో తిరుగుతూంటారు ప్రెస్టేజ్‌కోసం. ఇటీవల ఒక తార ఇంపోర్టెడ్ కారు మరమ్మత్తుకు పదివేల రూపాయలు ఖర్చయిందట. అసలు 'టొయోటా, డాట్సన్, మెర్సిడెస్, మెజ్‌డాన్' కారులు మన రోడ్లకు పనికిరావు." అంటాడు మరో నిర్మాత.



'కలియుగ మహాభారతం'లో చలం





వివాహంలో బలాత్కారం

ఈ మధ్య దినపత్రికలలో ఒక భర్త తన భార్యని బలాత్కారం చేసిన నేరారోపణ వార్తలు పడ్డాయి.

అక్టోబరు 10 నాడు అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని సేలమ్ అనే ఊరిలో గ్రెటారయిడవుట్ అనే అమ్మాయి తనని తన భర్త జాన్ "రేప్" చేశాడని స్థానిక మహిళా సంఘం ఒకదానికి ఫిర్యాదు చేసింది. వారు ఆమెని పోలీసు కంప్లెయింటు ఇవ్వమన్నారు.

1977 లో వివాహంలో బలాత్కారానికి అవకాశం యిస్తూ సేలమ్ ఉన్న ఓరెగాన్ రాష్ట్రంవారు ఒక చట్టాన్ని అమలుపరిచారు. భర్త జాన్ తనని తమ రెండున్నర సంవత్సరాల బిడ్డ సమక్షంలో రేప్ చేసినట్లు గ్రెటారయిడవుట్ ఆరోపించింది. బలవినియోగం అన్నది తాను చెయ్యలేదనీ తన భార్యే తనని తన్నిందనీ డిఫెన్సు లాయరు వాదించాడు.

అంతేకాక, ఆ లాయరు గ్రెటారయిడవుట్ గుణం మంచిదికాదని ఆరోపణలు చేశాడు. ఏదిఏమయినప్పటికీ ఓరెగాన్, డెలాక్కర్, నెబ్రాస్కా రాష్ట్రాలలో సయితం భార్యని బలవంతంచేసే హక్కు భర్తకి లేదన్న చట్టాలు వచ్చాయి.

కాని — సేలమ్‌లో రయిడవుడ్ దంపతుల కేసుని విచారించిన కోర్టువారు జాన్ రయిడవుట్ నిర్దోషి అని తీర్పు యిచ్చారు.

"కేసు పోయినా ఫరవాలేదు. అసలు అటువంటి కేసు రావటమే ఒక విశేషం, ఇకపయిన వివాహిత వనితలు తమ భర్తల దురుసుతనానికి వ్యతిరేకంగా కోర్టుకి పోగలరు." అని అమెరికాలోని "జాతీయ వనితా సంఘం"నికి చెందిన నోరీన్ కాన్నెల్ అనే ఆవిడ అంది. [ఒ. వి.]



'ముత్తయిదువ'లో జయచిత్ర, రమాప్రభ

జి. ఏ. జి. పేజీ

కేరళలో చిత్ర నిర్మాతలకు సదుపాయాలు

కేరళ రాష్ట్రంలో తయారయ్యే ఏ భాషా చిత్రానికైనా యాభైవేల రూపాయల సబ్సిడీని కేరళ ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇస్తుంది. ప్రభుత్వానికి చెందిన భవనాలలో, ఇతర లొకేషన్‌లలో ఔట్‌డోర్ షూటింగ్‌కు సత్వర సమ్మతి పొందడానికి వీలుగా ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించింది. తిరువేంద్రం నగర పరిహద్దులలో అన్ని సదుపాయాలూ గల ఒక ఫిలిమ్ స్టూడియోను, ఔట్‌డోర్ షూటింగ్ యూనిట్‌ను, ఆక్టింగ్ స్కూల్‌ను, ఫిలిమ్ అర్కీవ్, ఫిలిమ్ లైబ్రరీని నెలకొల్పడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పుడు ఈ కార్పొరేషన్‌కు 3 ఔట్‌డోర్ షూటింగ్ యూనిట్లు వున్నాయి. సినిమా స్కోప్‌లో తయారయ్యే చిత్రాలకోసం ప్రత్యేకంగా ఒక యూనిట్‌ను ఏర్పాటు చేస్తారు. తిరువనంతపురం నగరంలో 500 మంది దర్శించే ఒక ప్రివ్యూ థియేటర్ ఇప్పుడు నిర్మాణంలో వుంది. రాష్ట్రంలోని 11 జిల్లాల ప్రతి హెడ్‌క్వార్టర్స్‌లో, ఆ తర్వాత తాలూకాలలో థియేటర్ల నిర్మాణానికి పథకాలు మంజూరు అయ్యాయి. అటుపైన చిన్న చిన్న గ్రామాలలో కూడా మినీ థియేటర్లను నిర్మిస్తారు.

"ప్రెసిడెంట్ పేరమ్మ"లో ఘరానా మనుషులు

"ఇదిగో–ఇది వరద బాధితులకు పంచమని ప్రభుత్వంవారు పంపిన డబ్బు... మొత్తం అంతా నువ్వే తీసుకుంటే ఎలా? కొంతైనా వాళ్ళ మొహాన కొట్టకపోతే - వాళ్ళ కళ్ళనీళ్ళు తుడువలేం. రివాజు ప్రకారం సగం నువ్వు తీసుకో. కాదనను," అంటూ ప్రేయసి (మంజుభార్గవి)ని ప్రాధేయపడ్డాడు ప్రెసిడెంట్ రాయుడు (గొకిన రామారావు).

"కిందటి సంవత్సరం నాకు ఒక్క రూపాయైనా ముట్టిందేమిటి?" బేబీ బుంగమూతిపెట్టుకొని అడిగింది

"ఏం చేయమంటావ్? నిరుడు వరదలు రాలేదు. గండి పడలేదు. పంటలు నాశనం కాలేదు. చేతికి డబ్బందించలేదు ప్రభుత్వం. నీ కోరిక తీరాలంటే – ప్రతి సంవత్సరం బ్రహ్మాండంగా వరదలు రావాలనీ, ఊళ్ళకు ఊళ్ళే మునిగిపోవాలనీ కోరుకో. నీ అదృష్టం బాగుంటే అలాగే కలిసొస్తుంది. నీ వాటా ఇంకొంత పెరుగుతుంది."

ఇంతలో పంచాయతీబోర్డు మెంబర్లు అయిదుగురూ అక్కడికొచ్చి వాలారు. "మీ పాదాల దగ్గర బతికేవోళ్ళమండీ... ఆ వరదల బాపతు భజగోవిందంలో మాక్కూడా కాస్తంత దయసేయిత్తే... మా పెళ్ళాలు కూడా సంతోసిస్తా రండీ..." తలో మాట పూర్తిచేశారు.

రాయుడు ఇరుకున పడ్డాడు. "దున్నబోతే దూడల్లోనూ, మెయ్యబోతే ఆవుల్లోనూ అన్నట్టు – మీకు తప్పుతుందా? గోకర్ణం, వాళ్ళ సంగతికూడా చూడు," అన్నాడు గుమాస్తాతో అయిష్టంగానే.

కవిత, నూతన్‌ప్రసాద్ నాయికా నాయకులుగా కె. విశ్వనాథ్ దర్శకత్వంలో డి. వి. ఎస్. రాజు నిర్మిస్తున్న వర్ణ చిత్రం "ప్రెసిడెంట్ పేరమ్మ" షూటింగ్ చివరి ఘట్టంలో పడింది.

పాకిస్థాన్‌లో చలనచిత్ర పరిశ్రమ

తారల పారితోషికం యాభైవేల రూపాయలకు మించకూడదని పాకిస్థాన్ నిర్మాతల మండలి ఆంక్షపెట్టినా సరియైన ఆదరణ లేక పాకిస్థాన్ చిత్రపరిశ్రమ ఎంతో దిగజారిపోయింది. ఎందరో నిర్మాతలు, దర్శకులు, తారలు ఇతర వృత్తులను ఎన్నుకోవలసి వచ్చింది. ఒక నిర్మాత పత్రిక పెట్టాడు. మరో నిర్మాత హోటల్ పెట్టాడు. పాకిస్థాన్‌లో మొత్తం 500 థియేటర్లే ఉన్నాయి. అక్కడ ఎంపిణీదారులు, సంగీత దర్శకులు ఎక్కువగా హిందువులే.

నటుడు, దర్శక నిర్మాత మనోజ్‌కుమార్ ఆ మధ్య పాకిస్థాన్ వెళ్ళాడు క్రికెట్ మేచ్ చూడ్డానికి. అప్పుడక్కడ కొందర్ని కలుసుకొని ఉభయ దేశాల తారలూ, ఉభయదేశాల చిత్రాల్లో పరస్పరం నటిస్తే బాగుంటుందని సలహా ఇచ్చాడు. ఆ సూచన మేరకు ఇద్దరు పాకిస్థాన్ ప్రముఖ తారలు మనదేశంలో తయారయ్యే చిత్రాల్లో నటిస్తారు. రాణి అనే తార రాజేష్‌ఖన్నా పక్కన నాయికగా ఒక చిత్రంలో ఎన్నికయింది. మహమ్మద్ ఆలీ అనే నటుడు మరో చిత్రంలో బుక్ అయ్యాడు.

కమలమ్మ కమతంలో రాముని ఆశ్రయం

ముందు మండువాలో కమలమ్మ (జయంతి) దీపం వెలుగులో నిలబడివుంది రాముడు (కృష్ణంరాజు) హడావిడిగా వచ్చా, "ఏంటమ్మగారూ, ఆడిని వదిలేయమన్నారట? ఆడిని వదిలేత్తే, ఆళ్ళను నామీదకు ఎవరు పంపారో ఎలా తెలుత్తది?" అన్నాడు

"వాడు చెప్పకపోయినా – ఎవరు పంపారో నాకు తెలుసు ఎందుకు పంపారో నాకు తెలుసు"

"అంటే, ఆ గ్గురి పనే అంటారా ఇది? అమ్మగారూ, నేనింక ఇంటి కెళ్ళనండి రాత్రిళ్ళు ఇక్కడే తొంగుంటాను ఆళ్ళ సంగతి మీకు తెలవదు నేనిక్కడే తొంగుంటానమ్మగారూ!" అన్నాడు రాముడు

ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్ "కమలమ్మ కమతం" వర్ణ చిత్రం అతిత్వరలో విడుదలవబోతోంది కె ప్రత్యగాత్మ దర్శకత్వంలో అనుమోలు వెంకటసుబ్బారావు నిర్మాత తాతినేని చలపతిరావు సంగీత దర్శకుడు వీరు ఎ. ఎస్ ఆర్‌తో నిర్మించే కొత్త చిత్రం ఫిబ్రవరిలో ప్రారంభమౌతుంది.★

నేనిప్పుడు పడిపోయిన వ్యక్తిని నాతోబాటు నా భార్య, నలుగురు పిల్లలు హీనస్థితికి వస్తున్నారు అందుచేత మీరు నలుగురూ సహకరించి నాకో వ్యాపారం చూసిపెట్టి నన్ను మళ్ళీ నా కాళ్ళమీద నిలబెట్టమని ప్రార్థిస్తున్నాను నేను మీకిలా అభ్యర్థనను చేస్తున్నానంటే నేను నా ఆత్మగౌరవాన్ని ఎంతగా చంపుకోవల్సివచ్చిందో మీరు గ్రహించాలి''

బంగారురాజుగార్కి జాలి కలిగింది నిడమర్తివారి వంశం ఎంత గొప్పదో అతనికి తెల్సు ఆ రామరాజుగారి కొడుకు యిలాంటి స్థితికి రాగలడని బంగారురాజుగారు ఊహించలేక పోయేరు తనే ఉపకారం చేద్దామంటే మళ్ళీ అంతలోనే స్వార్థం అడ్డొచ్చింది అందుకే వాణిజ్య సంస్థలోని సభ్యులకి ఈ విషయం ప్రస్తావించి చెప్తానని, వారంరోజులతరువాత కలవమనిచెప్పేడు

భూషణం వారంరోజుల తరువాత ఎంతో ఆశతో వాణిజ్య సంస్థ ఆఫీసుకు వెళ్ళి ప్రెసిడెంటుని కలిసేడు

''భూషణంగారూ నన్ను క్షమించాలి సభ్యులెవరూ ఈ మంచికార్యానికి ముందుకు రావడంలేదు ఎంతమంది ఇన్సాల్వెంటు పిటీషన దాఖలుచెయ్యడంలేదు, అలాగే చెయ్యమనండి — కాని మనమంతా కలసి ఓ ఏభైవేలు చేరవేసి మరో వ్యాపారంలో భూషణంగార్ని పెడ్తే, ఆ వ్యాపారం వృద్ధిచెందుతుందని గ్యారంటీ ఏమిటి? అంత ఆస్తి పోగొట్టుకున్నవాడు, ఈ ఏభైవేలు అతణ్ని ఉద్ధరిస్తాయా?'' అని అందరూ జారుకున్నారు నన్నేమిచెయ్యమన్నారు చెప్పండి,'' అని చల్లగా చెప్పేసేడు బంగారురాజు, వాణిజ్య సంస్థ ప్రెసిడెంటు

భూషణం కాళ్ళు ఈడ్చుకుంటూ ఇంటికి తిరిగివచ్చేడు

''విశాలా! ఆ వున్న ఒక్క ఆశ అడుగంటింది అందర్నీ ప్రాధేయపడి, వున్న పరువు బజారుపాలు

జీవిత మాధుర్యం

[24వ పేజీ తరువాయి]

చేసుకోడమే అయింది ఇప్పుడేం చెయ్యడం చెప్పు?''

విశాలాక్షి ఎటు చూసినా చీకటే గోచరిస్తోంది వెలుగురేఖ ఒక్కటికూడా గోచరించడంలేదు ఏమీ తోచక ఆమె మౌనంగా ఊరుకుంది

భూషణం యొక్క కుటుంబ కష్టాలు తీవ్రమవజొచ్చాయి పిల్లల చదువులు జీతాలు కట్టలేక మానిపించేసేరు ఇంట్లో వున్న నగలు బజారు చేరేయి మెల్లగా ఇంట్లో వున్న ఎలక్ట్రిక్ సామానులు, రేడియోలు, ఖరీదైన వస్తువుల్ని భూషణం వెండి బంగారాలైపోయేక వున్న సిగ్గును వదిలేసి బజారులో అమ్మివేసేడు ఇంటిని అమ్మివేసి అప్పులుతీర్చి మరో ఊరుకు పోదామంటే, ఆ సగం కూలిన ఇంటికి, ఆ పాడుపడిన తోటకు వేలంలో నలభైవేల రూపాయలకన్న ఎక్కువ రాదని తెల్సు ముఖ్యంగా చెడి అమ్ముకుంటే అంతకన్న ఎక్కువ ధర ఇవ్వరు, అది మానవ నైజమని భూషణంకు తెల్సు ఇప్పుడు దానిమీద ఉన్న అప్పులు వడ్డీలతోసహా అంతకుపైనే ఉంటాయిగాని తక్కువ కావు అందుకే అది అమ్ముకున్నా తన చేతికి డబ్బేమి రాదని, తల దాచుకుందుక్కూడా అవకాశం లేకుండాపోతుందని భూషణం గ్రహించి అట్లాంటి పని చెయ్యలేదు

మెల్లగా చిల్లరమల్లర అప్పులు బాగా పెరిగిపోయేయి. ఇల్లు గడవడంకూడా కష్టమైపోయింది అప్పుడప్పుడు పస్తులు ఉండవల్సి వస్తోంది చిల్లర అప్పులవాళ్ళ మాటలు, వత్తిడి ఎక్కువకాజొచ్చాయి ఆఖరికి కట్టుకుందుకు మారు బట్టయికూడ లేకపోయిన స్థితి వచ్చింది తిండానికి తిండీ కరువైంది భూషణం చాలా ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చేడు

''విశాలా! నావల్ల మీ అందరికి అన్యాయం జరిగిపోయింది నేనున్నా లేనట్లే అందుకే నేను ఆత్మహత్య చేసుకోదల్చేను,'' అని ఓనాడు విశాలాక్షికి చెప్పేసేడు

విశాలాక్షి భోరుమని ఏడ్చింది—''చూడండి— మిమ్మల్ని కట్టుకుని గొప్ప స్థితిని అనుభవించేను ఇప్పుడు బీదరికాన్ని అనుభవిస్తున్నాను ఏ అనుభవమైనా మీ తోటిది నాకు బాధాకరం కాదు మీరు లేందే నేనుమాత్రం ఎలా జీవించగలను చెప్పండి? అందుకే నన్నూ మీతో చావనివ్వండి — కాని మన పిల్లల భవిష్యత్తో? తల్లిదండ్రులు బ్రతికి ఉన్నప్పుడే వాళ్ళకు జీవితమార్గం ఏర్పడనప్పుడు, మనం పోతే వాళ్ళేమైపోతారో ఆలోచించారా — చావు తప్ప వేరే మార్గం లేదా?''

''లేదు విశాలా లేదు అన్ని ఆశలు అడియాసలవడంవల్లే నేనా నిర్ణయాన్ని తీసుకోవల్సివచ్చింది మనం పోయేక పిల్లలు పూర్తిగా ఆత్మగౌరవాన్ని చంపుకుని వీధుల్లో ముష్టెత్తుకోవల్సిందే''

''అంత బ్రతుకు బ్రతికి వాళ్ళు మాత్రం ఎలా ముష్టెత్తుకోగలరండీ అది అసంభవం పైగా మన చావువల్ల వాళ్ళు మరింత దుర్భర యాతన పడాల్సి ఉంటుంది''

''అయితే ఒక్కటే మార్గం అందరం కలసి చనిపోవల్సిందే ఎవ్వరు మిగిలినా ఈ లోకంలో నరకయాతన అనుభవించక తప్పదు ముఖ్యంగా ఆడపిల్లలు ఈ నిర్దాక్షిణ్యమైన లోకంపై వదలిపోవడం ప్రమాదకరమే అందుకే అందరం కలిసి చావడమే మంచిది ఎందుకైనా మంచిది, పిల్లల ఉద్దేశాలను కనుక్కుందాం''

పిల్లలకు ఆ ఇంటి పరిస్థితులు తెల్సినవే ఆ క్లిష్టపరిస్థితుల్ని తప్పించుకోలేక తల్లిదండ్రులు తీసుకున్న నిర్ణయాన్ని వారు సమర్థించేరు ఆ కాళరాత్రిని చనిపోవడానికి అందరూ నిశ్చయించుకున్నారు వారి ఉద్దేశాన్ని బలపరుస్తూ ఆనాటి రాత్రి వాతావరణమూ భీషణంగా మారింది

[ఇంకా వుంది]


వివా
రోజంతటికీ కావలసిన
చేవను సంపాదిస్తుంది.
రాత్రిపూట సుఖంగా
నిద్రపుచ్చి ప్రొద్దున్నే
చేవతో తాజాగా
వుండేలా తయారు
చేస్తుంది.
వివా, రోజంతటికీ కావలసిన చేవను
సంపాదిస్తుంది!
వివాలోని అధునికమైన యాంత్రీకరణ మూలంగా,
దీనిలో శక్తినిచ్చే మాల్ట్, ధాతువును (టిష్యూ)
సంపాదించే ప్రోటీన్లు వున్నాయి. ఇవి పనికీ,
ఆటకీ కావలసిన శక్తిని సంపాదిస్తాయి
వివా, ఖర్చయిన మీ శక్తిని భర్తీ
చేస్తుంది రాత్రిపూట!
పడుకోబోయేముందు, రుచికరమైన వేడి
వివా ఒకకప్పు తీసుకుంటే, అది మీకు
విశ్రాంతినిచ్చి మారు పొద్దున్నే తాజాగా
పుంజుకుని నిద్రలేచేదాకా పోషక శక్తిని
సమకూరుస్తూనే ఉంటుంది.
JiL
జగత్‌జీత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్.
పి. ఓ. జగత్‌జీత్ నగర్, కపుర్‌థలా జిల్లా (పంజాబ్).
ViVA
The Day and Night Health Drink
BUILDS UP STAMINA
మీకు తెలుసా?
కోల్పోయిన శక్తిని నిద్రించే
సమయంలో అది భర్తీ చేయుంటుందని డాక్టర్ల
అభిప్రాయం. పోషక శక్తిని సంపాదించే
ప్రక్రియనూ శరీరానికి అవసరమయ్యే
పరిచేయడాన్నీ నిద్ర సాధ్యం చేస్తుంది.
DEPTH OF SLEEP
Hours
0 1 2 3 4 5 6 7 8
నిద్రావస్థ, వంపులు వంపులైన తీరులో
ఉంటుందని ఎవరిస్తోంది విజ్ఞాన శాస్త్రం.
వివా మీకు విశ్రాంతిగా సరియైన
పద్ధతిలో నిద్రపట్టేలా చేస్తుంది. మీరు
ప్రొద్దున్న తాజాగా పుంజుకుని నిద్రలే
వటంకోసం, మీకావలసిన పోషక
శక్తిని సమకూరుస్తుంది.
పగలూ, రాత్రీ,
ఆరోగ్యాన్నిచ్చే పానీయం
రుచికరమైన
వివా
ASP/JIL/1A/78

ధర్మపథం

అష్టశివుల కుటుంబం

మహాకవి కాళిదాసు రచించిన శాకుంతల నాటకం చదవక పోయినా, ఆ పేరు వినని వారు ఉండరు అందులో మొట్ట మొదట — నాందీ ప్రార్థనలో శివుణ్ణి స్తుతిస్తూ — అతడు అష్ట శరీరుడని చెప్ప బడి ఉంది. అంటే — అతనికి ఎనిమిది శరీరాలున్న వన్నమాట! ఆ యెనిమిది శరీరాలూ — పంచభూతాలు, సూర్య చంద్రులు, యజమానుడు — అంటే యాగం చేసేవాడున్నూ ఒక్కొక్క శరీరానికీ వేరే వేరే పేర్లు కూడా ఉన్నాయి

ఈవిధంగా ఎనిమిది రుపాలతో ఎని మండుగురు మహేశ్వరులు ఏర్పడినారు వారికి ప్రత్యేకంగా భార్యా పుత్రులు కూడా ఉన్నారు

సూర్యశరీరం గల రుద్రమూర్తికి భార్య సువర్చల అనేయువతి ఆమెకు కలిగిన కుమారుడు శనైశ్చరుడు —

జలమయశరీరంగల భర్గుడు అనే పేరు గల శివునికి భార్య ఉమ — ఆమె కుమారుడు శుక్రుడు ఉమ — పార్వతీదేవి అని అనుకుం టున్నాము ఆమె పుత్రుడు కుమారస్వామి అని అనుకుంటున్నాం కొన్నిపురాణా లలో పై విధంగా ఉంటున్నది

పృథివీరూప శరీరంగల శర్వునికి భార్య వికేశి ఆమె కుమారుడు లోహితాంగుడు అంటే అంగారకుడు అతడు భూమికి పుత్రు డనడం చాలా ప్రసిద్ధంగానే ఉన్నది

అగ్ని రూప శరీరాన్ని ధరించిన ఈశా నుని భార్య స్వధాదేవి ఆమె కుమారుడు మనోజవుడు

వాయువు దేహంగా గల పశుపతి అనే శివునికి భార్య స్వాహాదేవి కుమారుడు స్కందుడు కుమారస్వామికి స్కందుడనే పేరు ఉన్నది ఈ స్కందుడే ఆ కుమార స్వామి అయి ఉండ వచ్చును

ఆకాశశరీరుడైన శివుని పేరు భీముడు అతనికి దిశలు భార్యలు, కుమారుడుసర్గుడు

సోమయాజి రూపంలో ఉన్న శివుడు ఉగ్రుడు అతని భార్య దీక్ష సోమయాజికి దీక్ష భార్య కావడం సహజమే! ఆమె కుమారుడు సంతోషుడు

చంద్రరూప శరీరాన్ని ధరించిన మహే శ్వరుని పేరు మహాదేవుడు భార్య రోహిణి రోహిణి చంద్రునికి మిక్కిలి ఇష్టురాలైన భార్య కుమారుడు బుధుడు

మార్కండేయ పురాణాన్ని బట్టి పయి విషయాలు తెలుస్తున్నవి

—బులుసు వేంకట రమణయ్య

కోటిగాడు

(18వ పేజీ తరువాయి)

"కోటీ! నువ్వు యుద్ధానికి వెళ్ళు" అనేసి నాలిక్కొరుచుకునేది మాలక్ష్మి "వద్దు వద్దు —" అనేది తక్షణం కోటిగాడు వెళ్ళిపోతే — వూరు చిన్న బోతుందని మాలక్ష్మి నమ్మకం

చుర్రున ఎండ కాస్తోంది కరణంగారు గొడుగు చేత పట్టుకుని చెకచెక నడిచి వస్తున్నారు. చెట్టువెనకాల కూర్చుని కబుర్లాడు కుంటున్న కోటిగాని, మహాలక్ష్మి గాని, మండే సూర్యుడిలాగే మండుతున్న కరణంగారిని చూడలేదు

"నువ్వే కోరుకు కోటీ! నాకు కోరక బద్దం లేదు" — మామిడికాయ అందిం చింది మాలక్ష్మి

"అమ్మాయిగారూ! తప్పండీ తప్పు మీరే యింటికి పట్టుకెళ్ళి అమ్మగార్ని కోపిమ్మనండి' ప్రాధేయపడ్డాడు కోటిగాడు

"నే చెప్పింది చేస్తావా లేదా?" మహా రాణిలాగా అడిగింది మాలక్ష్మి

ఇబ్బందిగా ముఖం పెట్టి, తల గోక్కుంటూ నిలబడ్డాడు కోటిగాడు

"పరవాలేదు కోటి! నా ఎంగిలి నువ్వు చిన్నిసార్లు తినలేదు! వూఁ కొరుక్కూ..!"

ఒకటికి పదిసార్లు చేతులు చిరిగిన సొంటుకి తుడుచుకున్నాడు కోటిగాడు మామిడికాయ అందుకుని దానికి తన చొక్కా కొస చుట్టాడు "కాకెంగిలి తప్పు కాదేమో" నని వాడికి కాస్త ధైర్యం

చొక్కా విప్పుతూ మామిడికాయ కింద పడకుండా జాగ్రత్త పడుతున్న కోటిగాడి చేతిమీద ఒక్కదెబ్బ పడేసింది కరణంగారి గొడుగు "అప్రాచ్యపువెధవా! ఎంగిలి పెడతావా?" ఉరిమారు

"నాన్నగారూ నాన్నగారూ" ఏడు పొచ్చేస్తుంది మాలక్ష్మికి

"పదమ్మ వాడిపని చెప్తా! నడురా యింటికి వాడు నీ పొగరు కాస్తా — ఒల్చి పారేస్తాను" పెద్ద పెద్ద అంగలు వేస్తూ కరణంగారు ముందు సాగుతుంటే, ఎందుకో తెలియకుండానే ఏడుస్తూ మహలక్ష్మి ఆయన వెనక పరుగు లంకించుకుంది బిటుకు బిటుకు మంటూ కోటిగాడు వారి వెంట నడవడం ప్రారంభించాడు

రుసరుసలాడుతూ వస్తూన్న భర్తని అల్లంత దూరంలోనే చూసి లోపలికి తప్పు కున్నారు సూరమ్మగారు లోనికి వస్తూనే చెప్పులైనా వదలకుండా గోడకేసి తగిలించి వున్న కొత్త పలుగుతాడు అందుకున్నారు

"నాన్నగారూ, నాన్నగారూ! నేనే కొరక మన్నానండీ! నేనే కోటిగాడ్ని కొరికి యిమ్మన్నాను" భోరున ఏడవడం ప్రారం భించింది మాలక్ష్మి

"సూరా! దీన్ని లోపలికి పిలు" అవడమూ "ఏరా! ఒళ్ళు కొవ్వెక్కిందా?" అని కోటిగాడి వీపుమీద మొదటి దెబ్బ పడడమూ — ఒకేసారి జరిగిపోయింది అబ్బా! అమ్మా! అంటూ దెబ్బలు తింటున్నాడే గానీ కోరెత్తలేదు కోటిగాడు లోపలినుంచి మాలక్ష్మి చెవులు గింగుర్లెత్తేలా ఏడుస్తోంది

ఈ గోలకి పెరట్లో గొడ్లచావిడిలో పిడకలు తట్టడానికి పేడలో వూక కలుపు తున్న నూకాలు యువతలికొచ్చింది ఆమె కళ్ళబడింది — కోటిగాడు బాధతో నేలమీద పడున్నాడు అయినా బాదుతున్నారు కరణం గారు

"బాబు, బాబుగారూ! రక్షించండయ్యా!" అంటూ అమాంతం కోటిగాడికి అడ్డం పడింది కరణంగారు చేతిలో పలుగుతాడు విసిరి పారేస్తూ "నీ కొడుక్కి బాగా బుద్ధి చెప్పవే! వెధవ చిన్నా పెద్దా లేదు చంపి పారేస్తాను జాగ్రత్త" హెచ్చరించి లోపలికి విసురుగా వెళ్ళిపోయారు. 'బాబూ! కోటీ!' అంటూ కొడుకుని గుండెలకి

హెచ్చుకుంది "పద యింటికి పో" అంటూ పంపించేసింది

సాయంత్రం పనిముగించి గొడ్లు కూడా విదకొరిగాక గాని మాకాలు ఇంటికి రాలేక పోయింది మొగుడొస్తాడేమో, కలసి ఇంటికి పోదామనుకుంది కానీ రాలేదు ఏడుస్తూ గుమ్మంలో ముడుచుకు కూర్చున్న కొడుకుని చూసి, గుండె తరుక్కు పోయింది మాకాలుకి బుడ్డి దీపంవెలిగించి, "కోటేసు రారా" అంటూ కొడుకుని లోపలికి పిలిచింది కానీ కోటి కూర్చున్నచోట నుంచి కదల్లేదు వాడికి ఒంటిమీద పడిన దెబ్బల

ధరల పెరుగుదల ఎలా ఉంది ?

వినియోగదార్ల ధరల సూచిక హెచ్చు తగ్గులు

నెల	1974	1975	1976	1977	1978
జనవరి	264 (240)	326 (308 67)	298 (318 58)	307 (297 47)	325 (322 50)
ఫిబ్రవరి	267 (245)	325 (313 50)	290 (315 67)	310 (298 83)	320 (323 42)
మార్చి	275 (249 92)	321 (317 33)	286 (312 75)	312 (301 00)	321 (324 17)
ఏప్రిల్	283 (255 08)	323 (320 67)	289 (309 92)	313 (303 00)	322 (324 92)
మే	294 (260 58)	327 (323 42)	290 (306 83)	318 (305 33)	323 (325 33)
జూన్	301 (266 25)	328 (325 67)	291 (303 75)	320 (307 75)	327 (325 92)
జూలై	311 (271 92)	324 (326 75)	297 (301 50)	325 (310 08)	330 (326 33)
ఆగస్టు	321 (278 08)	321 (326 75)	298 (299 58)	327 (312 50)	331 (326 67)
సెప్టెంబరు	334 (285 25)	319 (325 50)	302 (298 17)	331 (314 92)	336 (327 87)
అక్టోబరు	335 (292 00)	316 (323 92)	304 (297 17)	330 (317 08)	340 (327 98)
నవంబరు	331 (298 00)	315 (322 58)	306 (296 42)	330 (319 08)	అలభ్యం
డిసెంబరు	326 (303 50)	306 (320 92)	306 (296 42)	330 (321 08)	అలభ్యం

ఆధారం . 1960 – 100 (బ్రాకెట్లలోని అంకెలు 12 నెలల సగటు అంకెలు) ఐ పి. ఎ.

1974 జూన్‌లో 300 దాటిన సూచిక 1976 జనవరికిగాని 300కి తగ్గలేదు.

అత్యవసర పరిస్థితి కాలంలోనే, 1976 సెప్టెంబరులో సూచిక తిరిగి 300 దాటింది.



కోటిగాడు

కంటే, ఎక్కువగా మండుతూంది మనస్సు మాకాలు "రాబాబూ! పేదవాడి కోపం పెదవికి చేటు కోపం చేసుకుని ఏంచేస్తావు చెప్పు?" అంటూ కొడుకు భుజంపై చెయి వేసి లేవబోయింది "అబ్బా!" అన్నాడు బాధతో కోటి

"నా తండ్రీ! చావచితక పొడిచాడు గదరా ఆ చచ్చినోడు! వాడికే ఓ కొడుకుండి, వాడే యిలాంటి పని చేస్తే కప్పిపెట్టుకోడా? ఎదుటివాడి బిడ్డ గదా అనే కదా లోకువ రా నాన్నా! కాస్త మూనె రాస్తాను" - లోపలికి నడిపించుకుంటూ వెళ్ళి కూర్చోపెట్టుకుంది మాకాలు.

కొబ్బరినూనె సీసా చూరులోంచి తీసి, పక్కనెట్టుకుని, కోటిగాడి ఒంటిమీదనుంచి మెల్లిగా చొక్కా తీసింది ఆమె కళ్ళు ధారా పాతంగా వర్షించడం ప్రారంభించాయి- ఆ వంటిమీద చారికలు చూసి ఎలుగుతాడు కొత్తదేమో ఒళ్ళు చీల్చేసింది "వాడి చేతులు పడిపోనూ!" అంటూ కిరసనాయిలు దీపం కాస్త పెద్దదిచేసి నూనె రాయడం ప్రారంభించింది వాడి ఒంటిమీది దెబ్బలు చూస్తే నూకాలు గుండె తరుక్కుపోతోంది "వాడి చేతులు పడిపోనూ! పసివాడనేనా లేకుండా ఎలా బాదాడో గొడ్డుని బాదినట్టు! బాబూ కోటీ! ఎందుకురా ఆ పిల్లదానితో నీకు? చూశావా -నొక్క గదమాయింపేనా గదమాయించాడా! అది వాళ్ళ బిడ్డాయె! కోటీ. మనం, వాళ్ళ వెట్టోళ్ళంరా! వాళ్ళేమన్నా, మనం నోరెత్తితే తప్పు బాబూ! అందుకే గదరా, నాగుపాముని చూసినట్టు నేనలా తప్పించుకుని దూరం దూరంగా తిరుగుతాను. నాన్నా! నీకేంటిరా దాంతో! హాయిగా పది తిని తోటా దొడ్డా తిరుగు గొడ్డని కాచినట్టు అవుతుంది, యీ దెబ్బలు తప్పుతాయి. నా మాట వినుబాబు" బతిమాలుతున్నట్టుంది నూకాలు కంఠ స్వరం. చిరగా తోళ్ళు తేరిన చర్మంమీద మూనె రాస్తుంటే, సెగాగా వున్న కోటి గాడి ఒళ్ళు లోపల్లోపల మండిపోతుంది.

"ఇమకోకపోతే నాకేంవచ్చె! అమ్మాయి గారు చెప్పింటే, అదేంనిజం కాదా?" ఓపక్క ఏడుపు ఓపక్క ఉడుకుమోత్తనం ముప్పిరిగొని ఒసిరినట్టు వచ్చాయి కోటిగాడి నోట మాటలు

అంత దుఃఖంలోనూ నవ్వొచ్చింది వాడి మాటలకు "ఓరిపిచ్చి సన్నాసీ! అమ్మాయి గారు వారి బిడ్డరా! వారి బొబ్బేది తప్పు చెప్పినా, నిజం చెప్పినా, నమ్మేది, నమ్మక పోయేది వాళ్ళిష్టం అమ్మాయిగారి మీద కోపం కూడ నీమీదే చూపించి వచ్చాడు గదరా" విసివిసుగ్గాతో విసురుతూ పూరకుంది మూకాలు కోటిగాడికి దెబ్బల బాధకంటే, ఆ తండ్రి అమ్మాయిగారి మాట నమ్మ లేదన్న బాధ ఎక్కువగా వుంది నన్ను మా అమ్మ నమ్మినట్టు, ఆతను కూతురి మాట ఎందుకు నమ్మడు? మాలక్ష్మి అబద్ధం చెప్తుందా ఎప్పుడేనా! అనుకుంటూ సణుక్కున్నాడు

"బాధగా వుందా బాబూ! యింతేపి దెబ్బలు బాధ పెట్టక! మరచిపోయి నిదరపో... పొద్దుటికి కాస్త తగ్గిపోతా యిలే' తలి మాటలు సెవానగా వున్నాయి కోటిగాడి చెవులకు "మా అమ్మ ఎంత మంచిది!" అనుకుంటూ అలాగే నిద్రకి ఒరిగాడు

"బాబూ! పెద్దాళ జోలి నువకెందుకు? యింకెప్పుడూ నువ్వా పిల్లదానితో కబుర్లాడకు ఆ బాబా దగ్గరకు పోక' అంది బాబా జ్ఞాపకానికి రాగానే చల్లారిపోతన్న మంట ఎగసన దోసినట్టయింది మాకాలుకి. "వాడొకడు కబుర్లతో గాల్లో మేడలు కట్టించేస్తాడు కోటీ! వాడి మూలాన్నే కదరా నీకా అమ్మాయిగారితో నేస్తం! ఉండు వాడికి నేనె చెప్తాను ఓ పూట!" అంది కోటగాడి కివేం వినబడ్డం లేదు. వాడెప్పుడో నిద్రపోయాడు వాడి లేత మనస్సు రెక్కలు విప్పి ఎక్కడో విహరి స్తోంది.. కొడుకు నిద్ర పోయాడని గ్రహించి మాకాలు పల్చని పంచె ఒంటి నిండా కప్పింది తిరండి కేముందా అని తప్పేలాలు సర్దడానికి సిద్ధపడుతూ "విప్పటి చేపలపులుసు సెగచూపిస్తాలే' అనుకుంది

* * *

మాలక్ష్మి తల్లికి ఒకటికి పదిసార్లు చెప్పింది.

"వేనేవమ్మా కోటివి కొరికి యివ్వ మన్నాను నాన్నగారు చూడు" విప్పటి కప్పుడే మాట. అక్కడే విలబడి పోతుంది.

మాలక్ష్మి కంఠం దుఃఖంతో పూడుకు పోతుంది. “నే చెప్పింది నాన్నగారెందుకు నమ్మరు ? కోటిగాడే చేశాడని దేనికా నమ్మకం?” యివేవీ ఆ చిన్నారి మనసుకి అంతు పట్టడం లేదు.

“ఊరుకోవే లక్ష్మీ! వాడికా చావు దెబ్బలు రాసుండబట్టే అలా చేశాడేమో! లేకపోతే యిలా జరిగేదా? బంగారు తల్లివి కదూ! ఈ కాస్త తినెయ్ - నా తల్లి... నా బంగారు” అంటూ వెండిగిన్నె మళ్ళీ మళ్ళీ మాలక్ష్మి ముందుకు తోస్తున్నారు సూరమ్మగారు. “నా కొద్దమ్మా నాకు సయించడం లేదు. నేను తినను.” మళ్ళీ గిన్నె దూరంగా తోసేస్తోంది మహాలక్ష్మి. “తప్పమ్మా! అన్నం వద్దనకూడదు. వద్దంటే, లేకుండా పోతుంది... అయినా వాడి గురించి నువ్వు బాధ పడ్డమేమిటే విడ్డూరం! వాడట్టి వెట్టివాడు. నాన్నగారు చంపినా, నరికినా, వాడికేం ఫరవాలేదమ్మా! నాన్నగారు కొట్టారని వాడేమైనా బాధ పడతాడనుకుంటున్నావా ? ఉట్టిది. రేపు చూడు... వాడు మామూలుగా నవ్వుతూ వస్తాడు” అన్నారు.

తల్లి మాటలు నమ్మాలనీలేదు, నమ్మాలనీ వుంది మహాలక్ష్మికి. కోటిగాడు రాకపోతే విలా? తనకేం తోస్తుంది? తనెవర్ని అడగుతుంది? “అమ్మా! వాడొస్తాడా? నిజంగా?” అడిగింది.

“ఎందుకు రాడే! ఎక్కడికి పోతాడు వెధవ? తన్నినా ఆ కాళ్ళనే కదా పట్టు కోవాలి! లేకపోతే తిండిగింజ లెక్కణ్నుంచి వస్తాయి. లే- పోయి పడుకో... పోనీ...” కూతురు మూతి కడిగి తుడిచి మంచంకేసి నడిపించారు. మెత్తని పరుపుమీద సిల్కు జంబుఖానా దానిమీద తలవాల్చిన మహాలక్ష్మి మనస్సు మటుకు, ముళ్ళమీద వాలినట్టుంది.

“అమ్మా! కోటిగాడికి శాస్త్రుల్లుగారు మందిస్తారా?” అమాయకంగా అడిగింది.

సూరమ్మగారు కూతురి అమాయ కత్వానికి పక్కున నవ్వారు.

“పిచ్చిమొహమా! వాడికి మందూ మాకూ అక్కర్లేదు. రెండు రోజులు మాడితే అన్నిరోగాలూ కట్టేస్తాయి. అయినా నీకిదేం పిచ్చి? వాడెలాపోతే మనకెందుకే? వాడు మనకేమవుతాడని?” విసుక్కున్నారు.


“అమ్మా” ఏదో అడగబోయి ఆగి పోయింది మహాలక్ష్మి. ఈ అమ్మని అడిగి లాభంలేదు- అనుకుంది మనస్సులోనే. ఏవేవో అల్లిబిల్లి ఆలోచనలు కలవర పెడుతూన్నా కళ్ళు మూసుకుని పడుకుంది మహాలక్ష్మి. తల్లి మాటలు చెవుల్లో హోరు లాగా వినిపిస్తూనే ఉన్నాయి.

“నీచ జాతివాళ్ళతో మనం అసలు మాట్లాడనే కూడదమ్మా లక్ష్మీ. ఇకపుట్టు గతులుండవు వాడి దింగిరి ముట్టితే! నాన్న గారు చూశారు కనక సరిపోయింది. తరవాత చూసివుంటే... అబ్బో! తలుచు కుంటేనే భయంగా వుంది. ప్రాయశ్చిత్తం అనేవారు. తల్లీ... మహారాణిలా పుట్టావు. నీకేంలోటు: నీకు కథలూ, కబుర్లూ చెప్ప డానికి కృష్ణుడు మావయ్య లేడుటే.

వీటో ఆలోచనలలోంచి నిద్రలోకి జారుతున్న మహాలక్ష్మికి కిష్టుడు మావయ్య అన్న మాట లీలగా చెవిని పడింది. “ఆ! ఏందుకు చెప్పడూ! కానీ వినేదెవరులే” అనుకుంది మహాలక్ష్మి. మహాలక్ష్మికి కిష్టుడు మామయ్య ఏమిటడుగుతాడో బాగా తెలుసు.

“ఏమే లక్ష్మీ! మీ మాష్టారమ్మ విలాగుందే, విర్రగాబుర్రగా వీలాగా వుందా?” అంటాడు. “ఛ, నల్లగా చింత మొద్దులా వుందా! అయితే తగిలేద్దాం” అంటాడు. మామయ్య మూలాన్ని, ఉప్పుడక్కమ్మాల్లో వింతమంది టీచర్లు మారిపోయారో... నిజానికి ఆ ఊళ్ళో అందరికీ తెలుసు. కానీ వివరూ పైకి అనరు కరణంగారిబావమరిదిని ఏదైనా మాట అనడానికి కాస్త ధైర్యం కావాలి కదా!

కూతురు నిద్ర కొరగడం చూసి సూరమ్మగారు నిట్టూర్చుకుంటూ వంటిం ట్లోకి నడిచారు. ఆ నిట్టూర్పులో చాలా అర్థాలు నిగూఢమై ఉన్నాయి. పట్టుమని పద్నాలుగు దాటకుండా కాపరాని కొచ్చి అత్తగారి చేతుల్లో ఆవిడనడ్డ అరళ్ళు అన్నీ యిన్నీకావు. ఏదో దేవుడి దయవల్లో సూరమ్మగారి అదృష్టంవల్లో, ఆవిడగారు కాస్తా పుష్కరానికి వెళ్ళి గోదావరిలో కలిసి పోయారు. అప్పుడు చేపట్టింది— సంసార బాధ్యత! పగలల్లా వంటిల్లు, రాత్రి పడ గ్గది, మినహా ఆవిడకీ లోకంలో జరిగే విషయాలు తెలియవు భర్త ముక్కోపం తోడు, ఏవరూ లేకపోవడం ఆవిడగార్ని దరిదాపు మూగదాన్ని చేసేశాయి. ఏ పండక్కో, పబ్బానికో పుట్టింటి కెళ్ళినా, అక్కడా చాకిరి తప్పదావిడకి. ఉన్నది ఒక్క తమ్ముడు. వాడుకాస్తా చదువుకుంటూ పట్నంలో చాలా డబ్బు తగలేసి చివరికి— కాస్త పనేనా నేర్చుకుంటాడు. పట్నంలో మరీ జలాయి అయిపోతున్నాడు అంటూ ఇక్కడికి పంపించారు సూరమ్మ తండ్రిగారు. రాజమండ్రిలో వకీలుగా వుంటూ కావలసి నంత డబ్బూ, కీర్తీ సంపాదించే తండ్రి వున్నా, తల్లి లేకపోవడంతో పుట్టినింటా ఆదరణ లేకుండా పోయింది సూరమ్మగారికి. అందుకే మనస్సులో బాధగా ఉన్నప్పుడు




కోటిగాడు

ప్రాణం విసుగ్గా ఉన్నప్పుడు "నేనూ ఓ రకం వెట్టిదాన్నే. నాకూ నూకాలుకీ ఏం తేడా లేదు ఒక్క పుట్టుక తప్ప; అనుకునే వారు. భర్త ముక్కోపంతో చేసే దారుణాలు ఆవిడకి కాస్త బాధకలిగించినా, ఏం చేయలేక పోయేది. తెగించి ఏదైనా అన్నా చెంప పగ లేది. "ఆడముండవి నవ్వు నీబోడి సలహా" అంటూ అందుకే దుఃఖాన్నీ సంతోషాన్నీ కూడా దిగమింగుకుని బ్రతకడం అలవాటు చేసుకున్న సూరమ్మ గారికి కంటివెలుగు మహాలక్ష్మి! దానికైనా యీ లోకంలో కాస్త మెరుగైన జీవితం లభించాలని ఆవిడకోరిక. అందుకే తండ్రి చేత తిట్లు తినకుండా, తన్నులు తినకుండా ముద్దుగా మురిపెంగా పెరగాలనీ; కాస్త ఉత్తరం ముక్క చదివేపాటి చదువేనా రావాలనీ ఆవిడ తాపత్రయం.

ఊళ్ళో మంచి స్కూలేఉంది. ఆ చుట్టు పక్కల లంకల్లోవాళ్ళు కూడావస్తూంటారు అదొక్క స్కూలు కావడంతో ఓనూరు, నూటేభయి మంది వుండి, దానికో పాక, చింకి చాపలు తప్ప ఇంకేంలేవు. ఏటీచరు వచ్చినా, మూడునాళ్ళ ముచ్చటే! దానికి కారణం జీతాలివ్వక పోవడం కాదు. వచ్చిన టీచరు వుండక పోవడమే! అలా వుండక పోవడానికి పెద్దకారణం, కరణంగారి బావ మరిదే అతగాడికి నచ్చిన టీచరుండాలక్కడ! మొగాడిని వేస్తే 'ఛ' అని పోయేదాకా ఏడిపించేవాడు. ఆడదాన్ని వేస్తే కంటికి నదరైనదై వుండాలి తమ కెదురు చెప్పనిదై ఉండాలి లేకపోతే, మర్నాడే పారి పోయేలా చేస్తారతని గుంపు అందుకే ఆ స్కూలు పేరుకేవుంది గానీ, పాఠాలు చెప్పడానికి కాదని అందరికీ తెలుసు. వీలైనంతవరకూ పిల్లలకు ఇంటిదగ్గర చెప్పుకోవడం, కొత్తటీచరొచ్చి నప్పుడు ఆటీచర్ వెళ్ళిపోయేదాకా స్కూలికి పంపడం, అలవాటై పోయింది. చదువుకోవాలన్న సరదా వున్న మాలక్ష్మికి టీచరొస్తే, మహా సంతోషంగా ఉండేది. స్కూల్లో ఏం చెప్పినా సరే, ఏం జరిగినా సరే, చిలకలాగా తిరిగి అవన్నీ కోటిగాడికి చెప్పి వాడి ఆనందం చూసి మురిసిపోయేది...

(ఇంకా వుంది)



వెళ్ళిపో అక్కా

ప్రతాప రవిశంకర్

లాయుడు గారింట్లో గడియారం టంగ్ టంగ్ మని పదకొండు గంటలు కొట్టింది. మంచంమీద పడుకునే గంటలను లెక్కబెట్టింది భవాని. మరో మూడు గంటల్లో తను తన వారందరినీ ఈ ఇంటినీ వదిలి వెళుతుంది కాబోలు ననుకుంది ఆలా అనుకోగానే భవాని గుండె బరువెక్కింది.

అందరూ మంచి నిద్రలో వున్నారో లేదో చూడాలనుకుంది, మెల్లగా మంచం మీద లేచి కూర్చుని ఓసారి గదంతా చూసింది. మంచాల మీద అందరూ గాఢ నిద్రలో మునిగిపోయి వున్నారు.

దాహమవుతున్నట్టనిపించింది భవానికి. వంటగది వయిపు నడిచింది. దగ్గరకు వేసివున్న తలుపులను నెట్టుకొని లోపలకు వెళ్ళి లైటు వేసింది

వెలుతురు కళ్ళ మీద పడగానే చలెత్తి, కళ్ళు విప్పింది "ఎవరది ?" అన్నది భవాని తల్లి.

"నేనే అమ్మా"

"మవ్వేనే భవానీ" అని ఆమె గోడ వయిపు తిరిగి కళ్ళు మూసుకుంది.

మంచినీళ్ళు తాగివచ్చి ఓ అయిదు నిమిషాలసేపు మంచం మీద కూర్చుంది.

అంతా నిశ్శబ్దంగా వుంది— ప్రక్కయింట్లో ఫ్యాను తిరుగుతున్న శబ్దం చాలా స్పష్టంగా వినిపిస్తోంది. ఆ మధ్య గదిలో వెలుగుతున్న జీరోవోల్టు బల్బు కాంతి గది అంతా మసకగా ఆవరించుకుంది.

భవానికి నిద్ర రావటంలేదు. రోజూ అయితే పది గంటలు అయ్యేసరికి ముసుగు పెట్టి నిద్రపోయేది కాని ఈ రోజు అలా కాదు. ఓ ప్రత్యేకతవున్నరోజు. తన జీవితాన్ని మరో వైపుకు మళ్ళిస్తున్న రోజు. ఇరవై యేళ్ళపాటు తనని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను వదులుకుని ఏడాది క్రితం తన ఆలోచనల్లో చోటు చేసుకున్న ఓ మనిషి కోసం వెళ్ళిపోతున్న రోజు. అందుకే తనకు నిద్ర రావడం లేదు.

అమాయకంగా వొళ్ళు మరచి నిద్ర పోతున్న వారిని చూస్తుంటే తను వారందరినీ మోసంచేసి వెళ్ళిపోతున్నట్టనిపించింది భవానికి. తను వెళ్ళిపోగానే వాళ్ళు లేచి చూస్తారు. తను కనిపించక పోయేసరికి ఆదుర్దా పడతారు. చివరికి తను విశ్వనాథంతో వెళ్ళిపోయిందని తెలియగానే తాపీగా లేచి కూర్చుంటారు,

నిజమే. తను చెయ్యనున్న పని వాళ్ళకు ఎంత తలవంపులను తెస్తుందో తనకీ తెలుసు. తను చెయ్యబోతున్న పని తప్పనీ, న్యాయమయినది కాదనీ తెలుసు. అయినా తను విశ్వనాధంతో వెళ్ళకుండా వుండలేదు.

కాని — ఈరోజు తను ఇలా ఎవరికీ తెలియకుండా అర్ధరాత్రివేళ వెళ్ళిపోవడానికి కారణం ఏమిటి? తన తల్లి దండ్రులు కదూ? వాళ్ళే విశ్వనాధంతో తన పెళ్ళికి ఒప్పుకుని వుంటే తను ఇలా చెయ్యవలసిన పనివుండేదా?

పడుకొని ఆలోచిస్తోంది. ఆమెలో ఒక విధమయిన ఆవేశంకలుగుతోంది. ఆలోచనలు వెనక్కు పరుగు తీస్తున్నాయి.

భవాని ఆలోచనలకు భంగం కలిగింది. ఆమె తమ్ముడు లేచి లైటువేశాడు. నిద్ర పోతున్నట్టు కళ్ళు గట్టిగా మూసుకుంది భవాని. అతను లోపలకు వెళ్ళి మంచినీళ్ళు తాగుతున్నాడు.

'చివరికి ఈ విషయం కూడా తను విశ్వనాథంను చేసుకుంటావంటే ఒప్పుకోలేదు' అనుకుంది భవాని. అతనికి పద్నాలుగేళ్ళుంటాయి. టెంత్ క్లాసు చదువు తున్నాడు. "మనకులం కాని వాడిని ఎట్లా చేసు కుంటావ్ అక్కయ్యా?" అని అడిగాడు..

అమ్మా నాన్న వాడని పాటన వాడు కూడా పాడాడు. అయినా తను ఎవరి మాటలనూ పట్టించుకోదల్చుకోలేదు వాళ్ళతో యుద్ధం చెయ్యదల్చుకోలేదు.

అతను వచ్చి లైటు తీసి మళ్ళీ పడుకున్నాడు.

ఎవరు ఎంతగా ఎదురు పడినా తను తన పట్టును విడవదల్చుకోలేదు విశ్వనాథంతో జీవితాన్ని పంచుకోవాలనుకుంది. వెళ్ళిపోతుంది. ఎవరేమనుకుంటే తనకేం? తన మనసును గ్రహించనప్పుడు?

భవానికి అసహనంగా వుంది. ఎప్పుడెప్పుడు రెండు గంటలవుతుందా అని ఎదురు చూస్తోంది. అప్పటికి పన్నెండు గంటలు దాటింది.

ఇంటివెనుక వున్న రోడ్డుమీద ఏదో కారు వేగంగా వెళ్ళిన చప్పుడు వినిపించింది. రోడ్డు చివర్న అరుస్తున్న కుక్కల అరుపులు.

విసుక్కుంది భవాని వెధవ కుక్కలు, ఒకటే అరుపులు ఈ అరుపులకు ఇంట్లో ఎవరికయినా మెలకువ వస్తుందేమో. తీరా తను బయల్దేరే సమయానికి ఎవరయినా లేచి కూర్చున్నారంటే తన పని అయినట్లే!

ఇప్పుడు విశ్వనాథం కూడా తనలాగే నిద్రపోకుండా ఆలోచిస్తున్నాడు కాబోలు అనుకుంది భవాని. అవును. అతని పరిస్థితి కూడా తనలాంటిదే అతని వాళ్ళకూ తనని వాళ్ళ ఇంటిదీపం చేసుకోవడం ఇష్టంలేదు. ఏం మనుషులో వీళ్ళు? అనుకుంది.

వెళ్ళిపో అక్కా

ఎవరో మంచంమీద కదిలిన చప్పుడు వినిపించింది. తల తిప్పి చూసింది తండ్రి తల్లిని పిలిచాడు.

"ఏమేవ్? నిన్నే ఉక్కబోస్తోంది. ఆ ఫ్యాను వెయ్యి"

రెండు నిమిషాల తర్వాత బద్ధకంగా లేచింది భవాని తల్లి. ఫ్యాను స్విచ్ నొక్కింది. గాలి ఆ గదినంతా ఆక్రమించుకుంది

అరగంట గడిచింది.


గడియారం ఒంటిగంట కొట్టింది.

భవాని అం దు కో స మే ఎదురు చూస్తున్నట్టు లేచింది. చప్పుడు కాకుండా మెల్లగా పక్కనున్న గదిలోకి వెళ్ళింది.

దండెంమీద వ్రేలాడుతున్న తన చీరలను తీసి సూట్కేసులో పడేసింది. ఇంకా అలమార్లలో, బీరువాలో వున్న తన బట్టలను తీసి అందులో పడేసింది. తన పర్సులోవున్న డబ్బును లెక్క చూసుకొని సూట్కేసులో పెట్టేసింది. బట్టలు సర్దుకుంటున్నంతసేపూ భవాని గుండెలు దడదడమని కొట్టుకున్నాయి. ఎవరైనా లేస్తారేమో ..

తన అదృష్టం ఎవరూ లేవలేదు. సూట్కేసుతో మధ్యగదిలోకి వచ్చింది. అందరినీ మరోసారి చూసింది.

తనని కనిపెంచిన తల్లి.. తన గుండెల మీద కూర్చోబెట్టుకొని ఆటలాడి నవ్వించి పెంచి చదువు చెప్పించిన తండ్రి— తనతో



పాటు కలిసి పెరిగిన చెల్లెళ్ళు, తమ్ముడు. ఇన్నాళ్ళ బంధాలను తెంచుకొని ఒక్క మనిషి కోసం ఇంతమంది మనసులను బాధ పెట్టి క్రూరంగా వెళ్ళిపోవడం...

సూట్కేసు విసిరేసి మంచం మీద పడుకుని భోరున ఏడ్వాలనిపించింది భవానికి దుఃఖం వచ్చింది. వెళ్ళిపోవాలని ఎంత ధృఢంగా అనుకున్నా కన్నవాళ్ళను వదలి వెళ్ళడం అంత సులభం, కాదేమోననిపించింది

ఎందుకు కాదు?

ఆడదానిగా పుట్టిన తర్వాత ఎవరయినా కన్నవారిని వదిలి మరో మనిషితో వెళ్ళిపోవలసిందే. తనూ అంతే.. ఇందులో బాధపడవలసింది ఏమీలేదు...

తల్లి దగ్గరగావచ్చి నిలబడి చూసింది. నుదుట రూపాయి కాసంత బొట్టు పెట్టుకుని నిద్రపోతోంది.

తన పెళ్ళి చేయాలని ఎన్ని కలలు కన్నదో. తనే పెద్దకూతురు. ఆమె, కన్న కలలన్నింటినీ నాశనం చేసి వెళ్ళిపోతోంది తను.. తను ఇస్తున్న ఈ షాక్‌కి తల్లి తట్టుకోగలదా?

ఎక్కువ సేపు తల్లి దగ్గర నిలబడలేకపోయింది భవాని తల్లిని చూస్తూ ఆలోచిస్తుంటే తన నిర్ణయం పట్టుదల ఎక్కడ సడలిపోతాయోనని భయపడింది..

తండ్రినీ, చెల్లెళ్ళనూ తమ్ముడినీ చూసి బయట తలుపు దగ్గరకు వచ్చింది ..

చప్పుడు కాకుండా తలుపు తెరిచింది ఒక్కసారి వెనక్కు తిరిగి చూసి బయట అడుగు పెట్టి తలుపులను దగ్గరకు లాగి మూసింది

గబగబా ముందుకు నడిచింది. గేటు వరకూ దారికి రెండు ప్రక్కలావున్న పూల మొక్కలు గాలికి మెల్లగా తలలు వూపుతున్నాయి. వీధిదీపం కాంతి కొబ్బరి ఆకుల మధ్యలోనించి మొక్కల మీద పడుతోంది.

సూట్కేసుతో గేటు దగ్గరకు వచ్చింది భవాని. గేటు తియ్యబోయి ఆగిపోయింది. ఎవరో చెయ్యిపట్టి ఆపినట్టు...

తను వెయ్యబోతున్న అడుగు మంచిదేనా?
తను నడవబోతున్న దారి సరయినదేనా?

అక్కడే బొమ్మలా నిలబడిపోయింది.

ఇప్పుడు తను వెయ్యబోయే అడుగుమీదే తన భవిష్యత్తు ఆధారపడివుంది. ఒక్కసారి

అడుగు ముందుకు వేసిన తర్వాత వెనక్కి తీసుకోవడం కష్టం.

విశ్వనాధంతో తన జీవితం సుఖమయం అవుతుందా? తన వారందరి నించీ కోల్పోయిన ప్రేమాను రాగాలను విశ్వనాధం తనమీద కురిపించ గలడా?

మనసు త్వరగా అక్కడనించి కదల మంటున్నా కాళు కదలనట్లని పించింది భవానికి

నిజానికి విశ్వనాధంలో ఏంతక్కువ? చదువుకున్నవాడు, అందమయినవాడు, మంచి సంస్కారమున్న మనిషి జీవితంలో ప్రేమంటే ఏమిటో అది ఎంత గొప్పదో తనకు తెలియజేసిన మనిషి విశ్వనాధం. అలాంటి మనిషితో జీవితాన్ని పంచుకోవ టానికి వెళుతోంది. ఇందులో తను తప్పటడుగు వేస్తున్నది ఏమీలేదు.

ముందుకు కదిలింది భవాని.

"నాకు అన్యాయం చెయ్యకు అక్కా" ఎదురుగా నిలబడి తన చెల్లెలు శకుంతల దీనంగా అడిగినట్లని పించింది భవానికి.

నిజమే తను పరోక్షంగా శకుంతలకు అన్యాయం చేస్తోంది తన సుఖం తను చూసుకుంటోంది. తన స్వార్థం తనదిగా ఆలోచిస్తోంది.

తను ఇలా వెళ్ళిపోయిన తర్వాత తన చెల్లిలిని ఎవరు చేసు కుంటారు? కులం కాని వాడితో లేచిపోయిన దాని చెల్లిలిని చేసుకోటానికి ఎవరు మాత్రం ముందుకు వస్తారు? మరి శకుంతల పెళి?

సందిగ్ధంలో పడి పోయింది భవాని.

మనసులో ఆత్రుత పెరిగి పోతోంది. ఇప్పటికే విశ్వనాధం స్టేషన్‌కు వచ్చి వుంటాడు తన కోసం ఎదురు చూస్తూ వుంటాడు తను గబగబా వెళ్ళాలి..

అక్కడినించి కదల బోయింది భవాని కాని కదల్లేక పోయింది. కాళ్ళు ఎవరో మేకులు దిగగొట్టినట్లు నేలకు అంటుకు పోయాయి.

ఎవరైనా వస్తారేమోనని భయం..

ఏటూ తేల్చుకోలేని పరిస్థితి!

"అక్కా"

ఉలిక్కిపడి చూసింది భవాని.. తన దగ్గరగా నడిచి వచ్చిన శకుంతల.

"నువ్వా" భయంగా అన్నది.

"అవును. భయపడకు. నేనేం అరచి గొడవ చెయ్యటానికి రాలేదు.. ఇంకా ఇక్కడే వున్నావేం? ఎవ్వడో బయల్దేరి..."

ఆశ్చర్యపోయింది భవాని..

"వెళి పో అక్కా అవతల విశ్వనాధం నీకోసం ఎదురు చూస్తూ వుంటాడు"

"నీ కెలా తెలుసు?!" ఎట్లాగో గొంతు పెగల్చుకుని అడిగింది

"ఇందులో తెలియడానికి ఏముంది? ఇంత రాత్రివేళ నువ్వు సూట్కేసు తో బయల్దేరావంటే ఆ మాత్రం అర్థం చేసుకోలేనూ"

మాట్లాడలేదు భవాని.

"వెళ్ళిపో అక్కా. మళ్ళీ ఎవరయినా వస్తే గొడవవుతుంది" తొందర చేసింది శకుంతల

"నీ గురించే ఆలోచిస్తున్నాను చెల్లీ."

"నా గురించా!"

"అవును. నేను ఇలాంటి పని చేసిన తర్వాత నిన్నెవరు చేసుకుంటారు?"

శకుంతల నవ్వింది.

"నువ్వు ఇలాంటి అమాయకురాలివి అనుకోలేదు. ఆ విశ్వనాథం నిన్నెలా ప్రేమించాడో నాకు అర్థం కాకుండా వుంది. నా పెళ్ళికోసమని నువ్వు కోరుకున్న మనిషిని, కోరుకున్న జీవితాన్ని మూర్ఖంగా వదులుకుంటావా? నీ ఇష్టాలను కాదనుకుంటావా? నా కోసం నువ్వు యిలాంటి త్యాగాలు చెయ్యొద్దు అక్కా... నేను సహించలేను... నువ్వు చేసే ఈ పనివల్ల నా పెళ్ళికి ఏలాంటి ఇబ్బందీ వుండదు. ఒకవేళ ఇలాంటి పరిస్థితే వస్తే నేనుకూడా నీలాగే చేస్తాను... నీ దారినే నడుస్తాను... ముందు నువ్వు నడు..."

"చెల్లీ!"

"బయల్దేరు అక్కా... నువ్వింకేమీ మాట్లాడకు .. అక్కడ విశ్వనాథం నువ్వు రాలేదని కంగారు పడుతూ వుంటాడు"

"శకూ నీకెలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో తెలీడంలేదు. ఈ ఇంట్లో నన్ను అర్థం చేసుకున్నదానివి నువ్వే ..నువ్వేచెల్లీ" భవాని కళ్లలో నీళ్ళు సుడులు తిరిగాయి.

"కృతజ్ఞతలు చెప్పుకోవలసింది నేనక్కా... ఈ ఇంట్లో నేను తలచుకున్నప్పుడు నడవటానికి ఓ దారి ఏర్పరస్తున్నందుకు... ఇకనువ్వు ఇక్కడ్నించి కదులు. వెళ్లక్కా విశ్వనాథంకు కోపం తెప్పించకు. బావగార్ని అడిగినట్టు చెప్పు విష్ యు బెస్టాఫ్ లక్" అని భవాని బుగ్గమీద ముద్దు పెట్టుకుని వెనక్కు తిరిగి ఇంట్లోకి నడిచింది శకుంతల.

వెళ్ళిపో అక్కా

కన్నీళ్లను పమిట చెంగుతో వత్తుకుంటూ రోడ్డుమీదకు వచ్చింది భవాని. సందుమలుపు తిరిగి మెయిన్ రోడ్డుమీదకు రాగానే ఖాళీరిక్షా కనిపించింది. అందులో ఎక్కి కూర్చుని "స్టేషన్‌కు పోనీ" అన్నది భవాని.

రివ్వున దూసుకుపోయింది రిక్షా.

పదినిమిషాల తర్వాత స్టేషనుముందాగింది.

డబ్బులిచ్చి గబగబా ప్లాట్‌ఫారం మీదకు వచ్చింది భవాని

ట్రెయిను బయల్దేరటానికి సిద్ధంగా వుంది.

విశ్వనాథంకోసం ప్లాట్‌ఫారం మీద వెతుకుతోంది భవాని. అతను ఎక్కడా కనిపించలేదు.

ఏమయ్యాడు ఇతను? అసలు రాలేదా? వచ్చి ట్రెయిన్‌లో ఎక్కి కూర్చున్నాడా?

ప్రతి కంపార్టుమెంటునూ చూస్తూ వెళుతోంది భవాని.

విశ్వనాథం కనిపించలేదు...

భవాని గుండెలు టకటకా కొట్టుకుంటున్నాయి.

"భవానిగారూ" ఎవరో పిల్చారు.

ఆగిపోయి చూసింది. ప్రక్కనే విశ్వనాథం స్నేహితుడు సోమేశ్వరశర్మ ..

"మీ ఫ్రెండుతో వచ్చారా?" అడిగింది భవాని...

"కాదు... తను రాలేదు... నన్ను పంపించాడు. ఈ ఉత్తరం మీకు ఇవ్వమని చెప్పాడు" ప్యాంటు జేబులోనించి ఓ మడత పెట్టిన కాగితాన్ని తీసి భవాని చేతిలో వుంచాడు.

"ఉత్తరం పంపించాడా?!" ఆశ్చర్యంతో అనుమానంతో, భయంతో చదవటం మొదలు పెట్టింది.

చెయ్యి వణుకుతోంది.

సోమేశ్వరశర్మ అక్కడి నించి వెళ్ళిపోయాడు.


డియర్ భవానీ—

నువ్వు నన్ను స్వార్థపరుడిననుకున్నా నీచుడిననుకున్నా సరే ఇలా చెయ్యక తప్పడం లేదు మనం అనుకున్నట్టుగనే. ఒంటిగంటకు యింట్లోనించి బయటకు గేటు దగ్గరకు వచ్చాను ఎలా చూసిందో మా చెల్లెలు వచ్చి నన్ను అడ్డుకుంది. 'నాకు అన్యాయంచేసి - వెళ్ళిపోతావా అన్నయ్యా! నువ్వు ఇలాంటిపని చేస్తే నన్నెవరు చేసుకుంటారు? నువ్వు వెళ్ళిపోకు అన్నయ్యా నీ స్వార్థం నువ్వు చూసుకొని నాకు ద్రోహం చెయ్యకు' అంటూ ఏడ్చింది భవానీ దాని ఏడుపు చూసి కరిగిపోయాను. దాని మాటలు కూడా నిజమేకదా! మన స్వార్థం మనం చూసుకుంటే వాళ్ళ మాటేమిటీ? నీకూ ఇద్దరు చెల్లెళ్లు వున్నారు గదా! వాళ్లగురించి ఆలోచించు భవానీ ... నీ ఎదురుగా నిలబడి ఈ విషయాన్ని చెప్పుకునే ధైర్యంలేక ఇలా ఉత్తరం రాసి పంపుతున్నాను. ఈ ఉత్తరం నీకు తీరని వ్యధను, ఆశాభంగాన్ని కలుగజేస్తుందని నాకు తెలుసు. ఇందుకు నన్ను మన్నించు — విశ్వనాథం.

భవాని చేతిలోనించి నూట్‌కేసు క్రిందకి పడిపోయింది. ఎవరో బలవంతాన తన హృదయాన్ని కోస్తున్నట్టు విలవిల్లాడిపోయింది. దుఃఖం ఉప్పెనలా ముంచుకు వచ్చింది.

గార్డు విజిల్ వూదాడు రైలు కదిలింది పెద్దకూతతో. అప్పుడే పక్క పట్టాల మీదికి మరో రైలు దూసుకు వచ్చింది. భవాని చేతిలో కాయితం ఆ గాలి విసురుకు దూరంగా ఎగిరిపోయింది,

భవాని గుండెల్లో మతాబాలు కాలుస్తున్న చప్పుళ్లు చిటపటలు, కళ్ళవెంట నీళ్ళు ధారగా కారుతున్నాయి కన్నీటిపొరల మధ్య దూరంగా వెళుతున్న రైలు భవానికి మసకమసగ్గా కన్పిస్తోంది.



అఖిల భారత తెలుగు రచయితల సమ్మేళనం.

అఖిల భారత తెలుగు రచయితల సమ్మేళనం, జనవరి 20, 21, 22 తేదీలలో బరంపురం స్థానిక ప్రకాశం హాలులో, ఆంధ్ర భాషాభివర్ధని సమాజం వారి ఆధ్వర్యాన మూడు రోజులు పచ్చని తోరణముల మధ్య రంగు రంగుల విద్యుద్దీపాల అలంకారములతో వందలాది బ్రహ్మపుర పురజనుల కలయికతో గొప్ప గొప్ప కవులు, రచయిత(త్రు)ల ఆశీసులతో కనుల విందు కలిగించే మొదటిరోజు కార్యక్రమం తెలుగుతనము ఉట్టిపడుతూ ప్రవాసాంధ్రులమనే మాటనే మరచి అత్యంత ఆనంద డోలికలలో ఉఖూత ఊగుతూ జరిగింది

'దేశమును ప్రేమించుమన్నా' యన్న గురజాడగారి దేశభక్తి గేయంతో ఆనాటి సభ ప్రారంభమైంది ముఖ్య అతిథి డాక్టర్ సచ్చిదానంద రౌతరాయ్ (ఒరిస్సా సాహిత్య అకాడమీ) మరియు సభాధ్యక్షులు డాక్టర్ ఉప్పల లక్ష్మణరావు, ఆంధ్ర భాషాభివర్ధని సమాజం ఉపాధ్యక్షులు డాక్టర్ కోకా సత్యనారాయణ రావు, అధ్యక్షులు యిమిడిశెట్టి రామ్మూర్తి, కార్యదర్శి యిందుపూరి శ్రీరామమూర్తి అనుకోకుండా విచ్చేసిన శాసనసభ్యులు రాచకొండ జగన్నాధరావు, విశ్వనాధ్ సాహూలు వేదికను అలంకరించి, ఆయా ప్రముఖులు వారి వారి ఉపన్యాసాలు ద్వారా ఎన్నో సాహితీ సంబంధమయిన విజ్ఞాన విషయాలు ఇందులో వెల్లడింపచేశారు సభాధ్యక్షులయిన డాక్టర్ ఉప్పల లక్ష్మణరావు కొంత అనారోగ్య స్థితి కలిగియుండటం వలన ఆ సభయొక్క బాధ్యతను సమ్మేళన కర్తయగు శ్రీ స్వామిగారికి అప్పగించడం జరిగింది. బ్రహ్మపుర వాస్తవ్యులయిన లక్ష్మణరావుగారి పరిచయాన్ని వారి జీవిత విశేషాలను సుప్రసిద్ధ రచయిత్రి డాక్టర్ పి. చిరంజీవిని కుమారిగారు తెలిపిన తీరు ప్రశంసనీయమైనది. ఖల్లికోట కళాశాల మరియు ఈవెనింగ్ కాలేజీలో తెలుగు పండితునిగా పనిచేసి రిటైరైనటువంటి మహోత్కృష్ట మహనీయుడు శ్రీ వి వి యస్. శాస్త్రిగారి పరిచయాన్ని మరియు వారి జీవిత విశేషాలను డి. కృష్ణమూర్తి టీచర్ చాలా చక్కగా వివరించారు. అటు పిమ్మట ఆంధ్ర భాషాభివర్ధని పుట్టు పూర్వోత్తర విశేషాలను సమాజం కార్యదర్శి యగు ఇ. శ్రీరామమూర్తిగారు పురజనులకు అర్థమయ్యేరీతిలో తెలిపారు. తదుపిమ్మట సమ్మేళన కార్యదర్శిగారు ఒక నివేదిక చదివారు.

ఆ రోజు రాత్రి డాక్టర్ ఉప్పల లక్ష్మణరావుగారికి, మహాకవి శ్రీ శ్రీ గారికి, శ్రీ విశ్వనాథ వరాహ నరసింహశాస్త్రిగారికి వేదికపైకి ఆహ్వానించి బరంపురం పట్టుశాలువలు కప్పి అతి గొప్పగా ఈ సన్మానం జరిగింది అనంతరం సన్మానితులు వారివారి ఉపన్యాసాల ద్వారా ఈ సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు ఆనాటి సన్మానసభ అతి వైభవోపేతంగా జరిగింది తదనంతరము సంస్కృతి ప్రదర్శనా కార్యక్రమంలో ఒడిస్సీ నృత్యమును కుమారిదేవి అతిచక్కగా ప్రదర్శించారు ఆ రోజు కార్యక్రమం అతి చక్కగా ముగిసింది.

మరునాడు జనవరి 21 ఉదయం కార్యక్రమములో 'నేటి సాహిత్యంలో అవాస్తవిక ధోరణులు'' గురించి ఈ గోష్టికి సభాధ్యక్షులైన కాళీపట్నం రామారావు, ప్రారంభకులైన శ్రీ శ్రీ గారి సమక్షమున ప్రముఖ రచయిత[త్రు]ల జ్వాలాముఖి'చాగంటి తులసి శ్రీమతి డా. పి. చిరంజీవిని కుమారి డా. కె విష్ణుకుమారి' రామమోహన్‌రాయ్, నాకాటి పాండురంగారావు, కావిలిపాటి విజయలక్ష్మిగార్లు వారి వారి ధోరణులతో పై చర్చ గూర్చి చాలా చక్కగా ఎన్నో ఆసక్తికర విషయములు వెలడించిన ఆ సభ కరతాళధ్వనులలో కిటకిటలాడింది అనంతరం మధ్యాహ్నం జరిగిన సాహిత్య గోష్టిలో భారత, రామాయణాలు ప్రస్తుతాన్వయం గురించి కొందరు ప్రముఖ సాహిత్యవేత్తలు. అధ్యాత్మికమయిన మహాయులు వారి వారి ధోరణులు ఈ చర్చావేదికపై అతి చక్కగా సమీక్షలు తెలియ బరిచారు అనంతరం సాయంత్రపు సభాకార్యక్రమములో చర్చావేదికయనే అంశం క్రింద ప్రగతిశీల రచయితల దృక్పథం గురించి ప్రముఖులు టి యల్. కాంతారావు, వేగుంట మోహన్ ప్రసాద్, మహీధర రామమోహనరావు ఆదితరులు ఈ చర్చపై చాలా చక్కగా వారి అభిప్రాయాలు తెలియజేశారు ఒక్కొక్క అభిప్రాయాన్ని తెలియబరచుచున్న రచయితల సమక్షంలో ప్రేక్షకుల కరతాళధ్వనులతో ఆనాటి సభ మరపురాని మహోత్తరమయిన సాహితీ దీపిక తదుపిమ్మట చక్రవర్తి ఆర్ట్స్ బరంపురంవారు ''మరో మొహెంజదారో'' నాటికను, ఈ నాటకం రచయిత శ్రీ ఎన్ ఆర్ నందిగారి, సమక్షంలో నాటికగా తయారుచేసి ప్రదర్శించి ఆయన మెప్పు పొందడమే కాకుండా అశేష జనావాహికములో ప్రశంసలు పొంది మరపురాని మరచిపోలేని మధురమైన నాటికగా అందరి హృదయాలలో నిలిచిపోయిందంటే అతిశయోక్తి కాదు ఈ నాటికతో ఆనాటి కార్యక్రమము అతి చక్కగ ముగిసింది,

మూడవరోజు అదే చివరిరోజు ఉదయం మేటిరచయితల ముందర నేటి రచయితలు వారివారి కవితలు చదివారు. అనంతరం 'మేటి రచయితలతో నేటి రచయితలు' ఇష్టాగోష్టి కార్యక్రమము ప్రముఖసాహితీ–సంస్థలతో చాలా గొప్పగా చెప్పుకొనే రీతిగా జరిగింది. అనంతరం మధ్యాహ్నం 'ప్రశ్నోత్తర కార్యక్రమంలో పురజనులు పాఠకుల సందేహాలకు ప్రముఖ రచయితలు వారివారి సమాధానాలు సద్విమర్శలతో చాలా చక్కగా తెలియబరిచారు వారి సమాధానాలు విజ్ఞాన, వినోద, ప్రయోజనదాయకంగా వున్నాయి అని అనడంలో పురజనుల కరతాళధ్వనులే కారణం అని చెప్పొచ్చు

పై కార్యక్రమము అనంతరం మహాకవి శ్రీశ్రీగారు ఉద్రేకభరితమైన చాలా చక్కటిఉపన్యాసాన్నిచ్చారు శ్రీ శ్రీ వర్ధిల్లాలనే యువకుల కరధ్వనులతో ఆనాటి సభ మారుమ్రోగింది చివరిగా సభాధ్యక్షులు డా కోకా సత్యనారాయణ రావుగారు సమక్షంలో ఆరోజు సభాకార్యక్రమము ఉపసంహారం జరిగింది. ముచ్చటైన ఈ మూడురోజులు జరిగిన అఖిల భారత రచయితల కవి సమ్మేళనం అతి వైభవంగా జరిగినది ఈ సమ్మేళనంలో పాల్గొన్న ప్రతి రచయిత(త్రి)

(50వ పేజీ చూడండి)

కొందరు తమ వ్యక్తిత్వంతో పార్టీలకు వన్నె తెస్తారు. వారివల్ల పార్టీల గతే మారిపోతుంది. గాంధీజీ కాంగ్రెసులో చేరిన తర్వాత దానిగతి పూర్తిగా మారిపోవడం ప్రపంచవిదితం. అలాగే రాజాజీ ఆపార్టీలో వున్న ఆయన వ్యక్తిత్వం నిరంతర జాజ్వల్య మానంగా వుండేది. అలాటివారే ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి. ఈయన రాజాజీలాగే పెద్దపదవులు నిర్వహించినా, దేశావసరాల కోసం చిన్నపదవులను నిర్వహించడానికి జంకరు. గవర్నర్ జనరల్ పదవిని ఎంతో సమర్థతతో నిర్వహించిన రాజాజీ దేశం అవసరం కోసం మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని స్వీకరించడానికి జంకలేదు అది ఆనాటి అవసరం. అలాగే డాక్టర్ చెన్నారెడ్డి గవర్నర్ పదవి నుండి ముఖ్యమంత్రి పదవిని స్వీకరించారు. ఇది నేటి అవసరం. ఆయనకు పార్టీకంటే ప్రజలు ముఖ్యం ఆయనే అన్నట్లు ప్రజాసేవకు పార్టీ ఒక సాధనం మాత్రమే. కనుకనే డాక్టర్ చెన్నారెడ్డి షష్ఠ్యబ్ది పూర్త్యుత్సవాలు రాష్ట్రమంతటా కనువైభవంతో జరిగాయి జనవరి 11వ తేదీన తార్నాక్‌లోని ముఖ్యమంత్రి గృహంలో శాస్త్రోక్తంగా నవగ్రహహోమం, మృత్యుంజయ హోమం, ఆయుష్య హోమం మున్నగు పావన విధులతో షష్ట్యబ్దపూర్తి శాంతిజరిగింది పలువురు వేదవిద్వాంసులు చతుర్వేదాలను పారాయణం చేశారు. అసంఖ్యాక ప్రజలు విచ్చేశారు. గవర్నర్ శ్రీ ఎ సి. అబ్రహాం మున్నగు ప్రముఖులు డాక్టర్ రెడ్డిని, ఆయన సతీమణి శ్రీమతి సావిత్రీదేవిని అభినందించారు. శ్రీమతి ఎం. ఎస్ సుబ్బులక్ష్మి ప్రార్థనగీతం పాడారు రాష్ట్రంలోని దేవాలయాలు, మఠాల నుండి ప్రసాదాలు, మంత్రాక్షతలు వచ్చాయి. శృంగేరి, కామకోటి మఠాల ప్రతినిధులు, మంత్రాలయ రాఘవేంద్ర మఠాధిపతి ఉత్సవానికి హాజరయ్యారు. జంటనగరాలను వివిధ ద్వారతోరణాలతో అలంకరించారు.

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

జనవరి 13వ తేదీన తార్నాకా నుండి లాల్ బహదూర్ స్టేడియం వరకు గొప్ప ఊరేగింపు జరిగింది. లాల్‌బహదూర్ స్టేడియంలో గొప్పగా షష్టిపూర్తి అభినందన సభ జరిగింది శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. గవర్నర్ శ్రీ అబ్రహాం ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఎప్పుడూ ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి దీక్షతో కృషి చేస్తానని ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. 14వ తేదీన సంక్రాంతినాడు మంత్రివర్గం ముఖ్యమంత్రిని రవీంద్రభారతిలో సన్మానించారు. 60 వేల రూపాయల నిధిని సమర్పించారు. సన్మానపత్రాన్ని మంత్రి శ్రీ పరకాల శేషావతారం చదివి రజితపేటికలో పెట్టి ముఖ్యమంత్రికి అందజేశారు. సన్మానసభకు విధానసభసభాపతి శ్రీ దాని కోండయ్య చౌదరి అధ్యక్షత వహించారు. పిదప శ్రీ గౌస్ ఇంద్రజాలం, శ్రీమతి రాధ, రాజారెడ్డి నృత్యం, భువన విజయం జరిగాయి. భువనవిజయాన్ని ఆస్థానకవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యులు నిర్వహించారు. భువన విజయంలో శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ కృష్ణరాయలుగాను, డాక్టర్ దివాకర్ల వేంకటావధాని పెద్దనగాను, శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి భట్టుమూర్తిగాను వ్యవహరించారు. డాక్టర్ చెన్నారెడ్డి ధన్యవాదాలు చెబుతూ ఎన్నికల తర్వాత అందరూ పార్టీరహిత మనస్తత్వాన్ని అలవరచుకోవాలని సలహా యిచ్చారు. రైతు సంఘాలు, వైద్యసంఘాలు విడివిడిగా డాక్టర్ చెన్నారెడ్డి షష్టిపూర్తి ఉత్సవాలు జరిపాయి. గవర్నర్ అధ్యక్షతన గాంధీభవన్‌లో బలహీనవర్గాల వారు 16 వ తేదీన జరిపిన సన్మానసభలో డాక్టర్ చెన్నారెడ్డిని "బహుజన బాంధవ" బిరుదుతో సన్మానించారు.

డాక్టర్ వి. ఎస్ రావుకు సన్మానం :

భరత్ ఎలెక్ట్రానిక్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ ఎస్ రావు పదవీవిరమణ సందర్భంగా జనవరి 16వ తేదీన రవీంద్రభారతిలో సన్మానం జరిగింది. విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు డాక్టర్ నార్ల తాతారావు అధ్యక్షతను ఏర్పాటయిన సన్మానసంఘం డాక్టర్ రావు సేవను ప్రశంసించింది. మెమెంటో బహూకరించింది. కేంద్రప్రభుత్వం మాజీమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు, డాక్టర్ భగవంతం మున్నగువారు డాక్టర్ ఎ ఎస్ రావు ప్రశంసించారు. డాక్టర్ అయ్యగారి సాంబశివరావు 1953 లో అణుశక్తిశాఖలో చేరారు. భరతదేశం యంత్ర పరికరాల విషయంలో స్వావలంబనం పై ఆధారపడాలనే ఉద్దేశంతో యంత్ర పరికరాల విడిభాగాల నిర్మాణంలో కృషి చేశారు. ఆయన కృషి ఐ సి ఐ ఎల్. లో అందరికీ తెలుసు. ఎలెక్ట్రానిక్స్ పరిశ్రమ పురోగతిలో ఆయనపాత్ర ఎంతో

వుంది ఆయన అపార కృషికి ఫలితంగా పద్మశ్రీ, పద్మభూషణం, శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ బిరుదులతో సన్మానితులయ్యారు ఆయన సేవను రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా వినియోగించుకోవాలి

అన్యరాష్ట్రాంధ్రులకోసం

తెలుగు వాచకాలు :

అంతర్జాతీయ తెలుగుసంస్థ ఒక ఉత్తమ కార్యక్రమం చేపట్టింది అది అన్యరాష్ట్రాలలోని తెలుగువారి కోసం, అన్యదేశాలలోని తెలుగు వారి కోసమూ వ్యవహార భాషలో తెలుగు వాచకములు, పుస్తకాలు ప్రచురించడం మొత్తం ఐదు వాచకాలు ప్రచురిస్తారు తెలుగు విద్యార్థుల కోసం తెలుగు— ఇంగ్లీషు నిఘంటువును సిద్ధపరుస్తున్నది. ఇతర రాష్ట్రాలలో తెలుగును బోధించే ఆంధ్రేతరులకు ఈ సంస్థ శిక్షణ ఇస్తుంది మారిషస్‌లోని తెలుగు వారిపై ఒక పుస్తకం, మలేషియాలో తెలుగు వారిపై ఒక పుస్తకం, తెలుగు పండుగులపై ఒక పుస్తకం ప్రచురించింది. ఈ సంగతులను సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ ముదిగొండ వీరభద్ర శాస్త్రి తెలియజేశారు.

వంతులవారీగా శాఖాధిపతి పదవి :

అధికారం కావాలనడం మానవ మనస్తత్వ లక్షణం అందులోను విద్యాశాఖలో, విశ్వవిద్యాలయాలలో శాఖాధిపతిగా వున్న ప్రొఫెసర్ రిటైరైతేనో, మరొకటయితేనో తప్ప కిందివారికి అవకాశం వుండదు దీనితో కిందివారికి ఎక్కడలేని నిరాశాకలుగుతుంది ఈ దుస్థితిని పోగొట్టి, ఆచార్యులందరికీ అవకాశమిచ్చి నిరాశానిస్పృహలను తొలగించి బోధన చురుకుగా సాగడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం కొత్తపద్ధతి ప్రవేశపెట్టడానికి నిర్ణయించింది ప్రతి శాఖాధిపతి రెండేళ్ళు ఆ పదవిలో వుంటారు అర్హత గల క్రింది వారికి అవకాశం వుంటుంది. వంతులవారీగా. బాగుంది కదూ!

ఉపశ్రుతి :

"ఏందమ్మోయ్, నల్లలో నీళ్ళు రానేలేదు. పిల్లగాడిని దవాఖానకు తెస్తివి?" అన్నాడు కంపౌండర్ సాబ్. "నల్లల్ల నీళ్ళకు నావబ్బానికి ఏ సంబంధమయ్యా. పిల్లగాడు కాయిలాతో వున్నడు. తోలుకొచ్చిన." అన్నది రోగితల్లి. "సంబురంలే నల్లల్ల నీళ్ళురాకపోతే మందులు యాండవి?" అన్నాడు కాంపౌండర్ సాబ్. "మంచిగుందయ్యోయ్ కాంపౌండర్దొరా. లోడ్డాడలో వుండాయె లోకమంతెరుకాయె — సామెతట్లుండదది నీ ముచ్చట" అని మూతివిరిచింది రోగితల్లి.

రచయితలకు మనవి

స్థానికంగా వున్న రచయితలు, కార్టూనిస్టులు కూడా మా కార్యాలయానికి వచ్చి వారి రచన లందజేస్తున్నప్పుడు వాటితోపాటు స్వంత చిరునామా గల స్టాంపులంటించిన కవరు పెట్టడం అవసరం —సం.

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

వి. ఆర్ ఆర్ — కలకత్తా.

మనిషికి ఉడుకుమోత్తనం ఎందుకు కల్గుతుంది?

ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సుకి అదొక రూపం! తన తక్కువతనం బయటపడుతుందేమోనన్న భయం

సమస్యలు లేని మనుషులు వుంటారా?

ఉండరు ఉంటేవాళ్ళు జడ పదార్థాలనాలి.

మనిషి విలువ ఎప్పుడు తెలుస్తుంది?

సాధారణంగా చని పోయినప్పుడు!

వై. ఆర్ - కైకరం

పాఠకులను క్షమించండి అని అర్థించడం — మీకు ఆత్మగౌరవం లేదని సూచిస్తున్నది. మనిషిలోని యీ చెడ్డ గుణం క్షమించరానిది

క్షమించమని అడగడంలో మనిషి ఆత్మ ఔన్నత్యం చాటుతుందని పెద్దలంటారు. అది కించపడవలసిన అలవాటు కాదు. పొరపాటు క్షమించమనడం, తప్పు ఒప్పుకోవడం, మొదలైన మంచి గుణాల ప్రాతిపదిక మీదనే — మంచి కారక్టరు కాలూనకలదు మీరే స్కూల్లో చదివారో గాని— అక్కడి విద్యా బోధన— ఉట్టి పుస్తక పఠనంగానో పరీక్ష రాయడంగానో జరిగి వుంటుందనిపిస్తుంది సోదరీ, నిజం చెప్తున్నందుకు క్షమించు!

డి ఎస్ ఆర్ — మిట పల్లి

ధనమూలం యిదం జగత్ అన్నారు ఎందుకని?

ధనం లేక క్షణం గడవదు కనుక!

వి ఎస్. ఎస్. - సికింద్రాబాదు.

అతి శక్తివంతమైన ఆయుధం ఏమిటి?

సత్యం (బాపోయ్ మ్యూజిక్ డైరెక్టరు కాదు) దానంత శక్తివంతమైనదీ, దానంత వింతైనదీ యింకో ఆయుధం లేదు.

రిప్. ఎన్. ఆర్. — బెల్లపల్లి.

నేటికన్న రేపే తీయన అన్నారు. ఒక వేళ రేపే చేదైతే?

అది ఎప్పటికీ రేపే కద అంచేత రేపు చేదైతే అది నేడు అయిపోతోంది భవిష్యత్తు మీద ఆశ శాశ్వతంగా వుంచేదే— రేపు! (మహాప్రభో ఇది ఎత్రికా ప్రకటన కాదు)

పి పి - జిన్నూరు


'సత్యాన్ని తెలుపను సంకోచించను—' సంస్కారంలో శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నాను. అయితే నా ఆత్మాభిమానానికి అగౌరవం కల్గితే అగ్నిహోత్రం వలె చుట్టు ముట్టాలని పిస్తుంది ఇది తప్పా?

నాకు అర్థమయితే గద— తప్పో ఒప్పో అన డానికి! ఇదేదో తెలుగు సినిమా హీరోయిన్ డైలాగు లాగా వుంది! సత్యాన్ని తెలుప సంకోచింపను శుభం సంస్కారంతో శాంతి స్థాపనకి ప్రయత్నిస్తాను తథాస్తు వీటిలో నీ ఆత్మ గౌరవం దెబ్బతినే అవకాశాన్ని కాల్చి భస్మం చేస్తావు— సరే— ఇంక దీనికి తప్పేమిటి? ఒప్పేమిటి?!

ఎస్. కె. డి. గుండిమెడ

మనుష్యుల పేర్లకు వాళ్ల బుద్ధులకు సంబంధం వుండడం లేదు. అంచేత పిల్లలకు పెద్దయాక వాళ్ల బుద్ధులను పట్టి పేర్లు పెడితే బాగుంటుంది.

అంతదాకా నెంబర్లు పెట్టి పిలవమంటారా?!



కె వి ఎస్ — భువనగిరి

ప్రస్తుతం మన దేశాన్ని పీడిస్తున్న సమస్య ఏమిటి?

ఏమని చెప్పగలం? ఒకటా, రెండా? అసలు ఆదిలి పాల్లు పోగు చేసుకు కాలక్షేపం చేస్తున్నాం గాడావిడిగా

ప్రఖ్యాత రచయిత్రి మాదిరెడ్డి సులోచన మీద మీ అభిప్రాయం ఏమిటి?

జోకును జోకుగానే తీసుకుని హాయిగా నవ్వకో గల స్నేహశీలి సులోచన మనలో చాలామంది— ముఖ్యంగా ఆడవాళ్ళు— సరదాగా ఒకరిపై ఒకరు జోక్ చేసుకుని నవ్వుకోలేరు అలా భేషజం లేకుండా, ముఖం ముడుచుకోకుండా— మనతో కలిసి నవ్వకలది— సులోచనొక్కటే కనిపించింది నాకు.

డి. ఆర్. ఆర్ విశాఖపట్నం.

చేస్తాను చేస్తాను అవడమే గాని ఫలితం కనిపించడం లేదు ఏం చేయాలో అర్థం కాడం లేదు ...

ఏదైనా పని చేయదలచిన వాళ్ళు చేస్తారు— సమయం వచ్చినప్పుడు— యిలా చెప్పరు. అని గ్రహించి వుండాలీసరికి మీరు.

జి వి.ఎస్.ఎస్ — విశాఖపట్నం.

కులాల ప్రసక్తిని కూకటి వేళ్లతో పెకలించాలని ప్రతి ఒక్కరూ అంటున్నారే గాని ప్రభుత్వాలు మారినా, పార్టీలు మారినా కులం మాసి పోదు ఎందుకంటారు?

కులమేగా— అధికారానికి మూలం! అందుకని కులాలని, మురికి పేటలని రూపుమాపుతాంఅనాలే గాని రూపుమాపేస్తే రేపు వోట్లు ఎవరిస్తారండీ?

కె కె. — విజయవాడ.

స్త్రీ జాతికి వెన్న ముక్క లాంటి వారంటే చాలు వాలు కృష్ణవేణి వెన్నెముక యిలా వెన్న ముక్క అయిపోతే — లాభంలేదు — వెన్నెముక ప్రత్యేకత— ఒక్కటే— దానికిదన్ను అదే గాని పరాయి వాళ్ళు కాదు—

ఎస్ వీస్ అర్ ఎస్.వీస్.ఏబిఆర్ — ఖర్గపూరు

ఏమండీ రామలక్ష్మిగారూ, మీకు కోపంవస్తే నగవాళ్లకు జవాబు యిచ్చి చల్లార్చుకుంటారట. ఎంతవరకు నిజం.

వచ్చి అబద్ధం. నాకు కోపం రాదు. కోపం వస్తే— చేయవలె పని ముట్టుకోను. కావలిస్తే నా కోడలుపిల్ల మీ వూళ్లోనే వుంది— గియ్యాలి "మంగళ", మీరే అడిగి తెలుసుకోండి! (కొంప తీసి మంగళ కోసం వెతికారు—అది ఆమెగారు రాసిన నవల పేరు!)

సి. వి. ఎస్. పి. పెదపెంకి

సాటిఆడదానిపై తోటి మహిళ అసూయ చూపుతూ వుంటే సమాజంలో స్త్రీ జాతికి సమానత్వం ఎలా వస్తుంది?

అందుకే — సాటిస్త్రీతో కాదు సమానత్వం కోరేది — సాటిమనిషితో — అంటున్నాం!

రుబ్బురోలును పైకెత్తే మంత్రం

రోడ్డుమీద ఒకడు గారడి వేస్తున్నాడు. చుట్టూ పందమంది మూగిఉన్నారు. తన పదేళ్ల కొడుకుని నేలమీద పడుకో పెట్టి, దుప్పటి కప్పేడు.

"ఇప్పుడు ఈ మనిషిని ఆకాశంలో ఆరడుగుల ఎత్తున లేపుతాను" అని ప్రతిజ్ఞ చేసి, గుడ్లురిమి, చేతివేళ్లు కొంకర్లు పోయేలా బిగించి ఏవో మంత్రం నోట్లోనే గొణుక్కోసాగేడు. పడుకొన్న స్థితిలోనే ఆ పిల్లాడు దుప్పటితోసహా పైకి లేచాడు!

నా చిన్నతనంలో ఈ గారడీ చూసి, ముగ్ధుడనైపోయి, ఆ గారడీ వాళ్లల్లో కలిసిపోయి, ఈ విద్యలన్నీ నేర్చుకోవాలనే బలమైన కోరిక చాలాసార్లు కలిగింది నాకు.

ఆ గారడీ చేయడానికి ఏ మంత్రం చదవాలో ఇప్పటికీ నాకు తెలియదు. కాని, 150 పౌనుల బరువున్న రుబ్బురోలును పైకెత్తేసే మంత్రం ఒకటి నాకు తెలుసు. చెప్పమంటారా?

ఈ గారడీ చేయడానికి కేవలం మంత్రమే కాక, కొన్ని వస్తువులు కూడా ఉండాలి.

1 వేడినీళ్లు పోసుకునే రబ్బరుసంచీ ("హాట్ వాటర్ బ్యాగ్"), 2. ఆరడుగుల పొడవున్న రబ్బరు గొట్టం, 3. చిన్నగాజు గొట్టం, 4. రబ్బరుమూత, 5. బల్లచెక్క, 6. పాతరేకు డబ్బా, 7 నీళ్లు, 8 రుబ్బురోలు.

రబ్బరు సంచీ మూతికి రబ్బరు మూత, ఆ మూతకి మధ్యలో ఉన్న చిల్లులోంచి బిగువుగా సన్నని గాజు గొట్టం అమర్చాలి. ఆ గాజు గొట్టానికి పొడుగైన రబ్బరు గొట్టం, ఆ గొట్టం రెండోకొస ఒక పాత డాల్డా డబ్బా మట్టులో చిల్లుచేసి అందులోనుంచి దూర్చాలి బొమ్మలో చూపించినట్టు. అతుకలు పెట్టినచోట చిల్లులు లేకుండా కొవ్వొత్తి వెలిగించి కరిగినకొవ్వు వెయ్యాలి. డాల్డా డబ్బాను సుమారు 6 అడుగుల ఎత్తున ఏ స్తంభానికైనా కట్టాలి రబ్బరు సంచీని నేలమీద పెట్టి, దానిమీద ఒక బల్లచెక్క పరిచి, దానిమీద రుబ్బురోలు ఉంచాలి.

ఈ విధంగా అమర్చి, మీ స్నేహితులను పిలుచుకురా.

"పాస్కెల్! పాస్కెల్!
రబ్బురోలు మోస్కెళ్లు!"

అని మంత్రం చదువుతూ డబ్బాలో (నిండేదాకా) నీరుపోస్తూ ఉండు అందరూ విస్తుపోయేటట్టు రబ్బరు సంచీ నిండుకుని, రుబ్బురోలును రెండు మూడు అంగుళాల ఎత్తు పైకి ఎత్తుతుంది!

డబ్బాలో పోసిన కేవలం పదిగ్లాసుల నీరు ఇద్దరు మనుషులు సాయం పడితే కాని కదలని అంత బరువైన రుబ్బురోలును పైకి ఎల్లా ఎత్తగలిగింది?


"పాస్కెల్" అనే శాస్త్రవేత్త కనిపెట్టిన సూత్రంవల్ల ఇది సాధ్యం అయింది. ఆ సూత్రం ఏమిటో పరిశీలిద్దాం.

"ఏ ద్రవంలోనైనా ఒకచోట వత్తిడి కలిగిస్తే, ఆ వత్తిడి ఆ ద్రవం అంతటా సమానంగా సర్దుకుంటుంది" అనేది ఆయన గారి సూత్రం.

పై బొమ్మలో చూపించినట్టు ఒక సన్నని గొట్టాన్ని, మరో పెద్ద గొట్టాన్ని కలిపి, అందులో నీళ్లు పోసి ఆ గొట్టాలలో బిగువైన పిస్టనులు దూర్చాలి. చిన్న గొట్టం తాలూకు పిస్టను మీద ఏదైనా బరువు పెడితే, ఆ బరువువల్ల నీటిమీద ఏర్పడ్డ వత్తిడి నీటిలో ఎక్కడ చూసినా సమంగా ఉంటుందని ఈ సూత్రం చెబుతోంది. దీనినే మరో మాటలో చెప్పాలంటే—

$$\text{వత్తిడి} = \frac{\text{బరువు } 1}{\text{వైశాల్యం } 1} = \frac{\text{బరువు } 2}{\text{వైశాల్యం } 2}$$

1 చిన్నగొట్టపు అడ్డుకోత వైశాల్యం



సైన్సులో సరదాలు

(ఏరియా ఆఫ్ క్రాస్ సెక్షన్) ఒక చదరపు అంగుళం అనుకుందాం దానిమీద పెట్టి బరువు ఒక పౌను అనుకుందాం

పెద్దగొట్టపు అడ్డకోత వైశాల్యం వెయ్యి చదరపు అంగుళాలు అయితే పెద్ద గొట్టములో ఉన్న పిస్టను వెయ్యిపౌనుల బరువును పైకి ఎత్తుతుంది! ఈ విధంగా పెద్దగొట్టం వైశాల్యం చిన్నగొట్టం కన్న ఎన్నిరెట్లు ఎక్కువ అయితే అన్ని రెట్లు ఎక్కువ బరువును ఎత్తుతుంది

మన గారడీలో రబ్బరు సంచీ ఉపరితల వైశాల్యం 10' × 8'' = 80 చ. అం. అనుకుందాం రబ్బరు సంచీ మూతి దగ్గర నీటి వత్తిడి చ అం. కి 2 పౌనులు అయితే, రబ్బరు సంచీ పైకి ఎత్తగలిగిన బరువు 2 × 80 = 160 పౌనులు. అందుచేత రబ్బరోలును గాని, పెద్ద మనిషిని గాని సులభంగానే పైకి ఎత్తగలుగుతుంది.

సరిగ్గా ఇదే సూత్రాన్ని అనుసరించి చదరపు అంగుళానికి అనేక లక్షల పౌనుల వత్తిడిని సృష్టించగల 'హైడ్రాలిక్ ప్రెస్'' తయారు చేయడం సాధ్యం అయింది.

—డా॥ మహీధర నళినీమోహన్.

రచయితల సమ్మేళనం

(45వ పేజీ తరువాయి)

కూడా యువక రక్తాన్ని పుంజుకొని హుషారై పురజనులతో కలిసి మెలిసి తన్ను తానే మైమరచి సుందర సురలోకాలలో తేలియాడింప జేసిన ఈ మూడురోజుల కార్యక్రమములు తిలకించిన ప్రతి ఒక్కరి హృదయంలో సువర్ణాక్షరములతో లిఖింపబడినది చాల చక్కని కార్యక్రమం నిర్వహించి ఆనాటి సకల వర్ణ సహపంక్తి భోజన కార్యక్రమానికి ఈ అఖిల భారత రచయితల సమ్మేళనం సాటిరాని మేటి కార్యక్రమమని చెప్పవచ్చు మహత్తరమైన మరపురాని సమ్మేళనం ఇది

సమీక్ష రచనకర్తలు:

న్యాయపతి రమేష్‌బాబు,

గంటా ఉమాశంకర్‌రెడ్డి

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika Press MallikarjunaRao Street Gandhinagar, Vijayawada 3. Editor. S Radhakrishna


NO
VETAPALEM



మీ విమల్ రిటెయిల్ షాపులో వీటికోసం అడగండి : సారికా, రంగోలి, డిజైన్ జ్యూయల్, పాలియెస్టర్ టిస్యూ క్రేప్, నిట్ గజ్జీ, గజ్జీ సిల్క్ మరియు ఫ్రెంచ్ షిఫాన్ చీరల